Hans India




# Hyderabad to showcase AI in healthcare

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana State Council of Higher Education (TGCHE) held a press conference on Friday to announce and promote the upcoming Commonwealth AI Global Summit 2025, set to take place on November 22 and 23 at the Jubilee Hills Convention Centre, Hyderabad. This marks the first time India will host the prestigious summit, which is expected to draw over 2,500 delegates from more than 50 countries, including Commonwealth nations and global partners.

Themed "Encourage – Educate – Empower," the summit will focus on cutting-edge developments in Artificial Intelligence in Medicine, Healthcare Management, and Digital Health Transformation.

The event is being organised by the Commonwealth Medical Association (CMA) in collaboration with the Royal College of Physicians and Surgeons of Glasgow, UK, and the Indian Medical Association (IMA), Banjara Hills.

TGCHE Chairman Professor V Balakista Reddy emphasised the summit's significance, noting that it will address both the promise and the challenges of AI in healthcare. "This is a vital opportunity to explore ethical and regulatory frameworks while advancing AI technologies that can revolutionise medical practice," he said.

Dr Prabhu Kumar Challagali, Organising Chairman and Convener, expressed deep appreciation to the Government of Telangana for supporting the initiative. He announced the launch of a Fellowship Certificate Course on Commonwealth AI and Digital Health Card (FCAD), a first-of-its-kind programme in India, to be conducted by the Royal College of Physicians and Surgeons of Glasgow. "AI is shaping the future of healthcare. Every medical professionalfrom MBBS students to senior practitionersshould attend and benefit from this summit," he urged.

Dr P V Nanda Kumar Reddy, Vice-Chancellor of Kaloji Narayana Rao University of Health Sciences, shared that the university will actively participate in the summit and is adopting villages to train health centres in AI tools and technologies. Dr E Ravindra Reddy, Chairman of the National Action Committee, highlighted how AI is simplifying medical workflows and enhancing diagnostic accuracy.

Organising Secretary Dr J Gopala Krishna extended an open invitation to medical students, doctors, scientists, and healthcare professionals to attend the summit and engage in enriching sessions and workshops.

Distinguished guests expected to attend include Telangana Chief Minister A Revanth Reddy, Deputy Chief Minister Mallu Bhatti Vikramarka, Health Minister C Damodar Raja Narasimha, I T Minister D Sridhar Babu, T P C C President Bomma Mahesh Kumar Goud, and Special Advisor to the Chief Minister Vem Narender Reddy.

# హైదరాబాద్‌లో నాటింగ్‌హోమ్ వర్సిటీ ఆఫ్ క్యాంపస్!

## ఆసక్తి కనబరిచిన వర్సిటీ ప్రతినిధులు

హైదరాబాద్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన నాటింగ్‌హోమ్ విశ్వవిద్యాలయం భారత్‌లో తన ఆఫ్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు ఆసక్తి చూపించింది. అనేక అనుకూలతలున్న హైదరాబాదే వర్సిటీ ఆఫ్ క్యాంపస్ ఏర్పాటుకు అత్యుత్తమ ఎంపిక అవుతుందని వర్సిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రైవేటు వర్సిటీకి యూకేలోని ప్రధాన క్యాంపస్‌లో 35 వేల విద్యార్థులుండగా, చైనాలోని ఆఫ్ క్యాంపస్‌లో 10 వేలు, మలేషియాలో 5 వేల మంది విద్యార్థులున్నారు. త్వరలో భారత్‌లోనూ ఆఫ్ క్యాంపస్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని వర్సిటీ ప్రతినిధులు తెలిపారు. సోమవారం వారు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. ఉన్నత విద్యామండలితో కలిసి సంయుక్త కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని వర్సిటీ అంతర్జాతీయ వ్యవహారాలు ఇన్‌చార్జి ఆండియా ఎలాన్స్ తెలిపారు. ఉన్నత విద్యామండలిలో అనేక సంస్కరణలు చేపడుతున్నామని... రాష్ట్రంలో ఆఫ్ క్యాంపస్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని బాలకిష్టారెడ్డి చెప్పారు.

# University of Nottingham explores tie-up with Telangana universities

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) hosted a delegation from the University of Nottingham to explore academic and research collaborations with universities across the state. The delegation met Prof V Balakista Reddy, Chairman, TGCHE, on Monday and expressed keen interest in forging partnerships aimed at strengthening higher education and fostering international outreach.

Prof Reddy briefed the visitors on the series of innovative reforms introduced by TGCHE, including curriculum development, industry–academia interface, and student internship programmes, with a strong emphasis on the internationalisation of higher education. He recalled earlier interactions with universities from Germany, Australia and the USA, noting that Telangana is actively pursuing global collaborations to enhance academic excellence. Prof Sriram Venkatesh, Secretary, TGCHE, also participated in the deliberations.

The University of Nottingham delegation highlighted its interest in engaging with clusters of universities in Telangana for academic and research outreach, as well as community-based engagements. Prof. Reddy advised the team to establish a Centre of Excellence on Sustainable Development in alignment with the UN Sustainable Development Goals (SDGs). He also suggested setting up an Indian off-campus centre in Telangana to strengthen long-term collaboration.

The proposed areas of co-operation include capacity building programmes, faculty development initiatives, joint research projects, publications, patents, student and faculty exchanges, virtual immersion programmes and collaboration among university incubators. The University of Nottingham, a private institution, has around 35,000 students in the UK, 10,000 in China and 5,000 in Malaysia, with a strong focus on social sciences, engineering, medicine, and STEM education.



# ప్రకృతి వనరులను భవిష్యత్ తరాలకు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణం మరియు వ్యర్థాల నిర్వహణ, సమస్యలు, ప్రభావాలు, సవాళ్లు అవకాశాలు అనే అంశంపై జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సు శనివారంతో ఘనంగా ముగిసింది. కళాశాల డీన్ వీ. కృష్ణ అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ వీ. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. సుస్థిరాభివృద్ధి ప్రకృతి వనరుల వినియోగం కృషి చేస్తుందన్నారు. వ్యర్థాల నిర్వహణ సరైన పద్ధతిలో జరిగితే సగం సమస్యలు తీరిపోతాయన్నారు. భారత రాజ్యాంగం పౌరులకు హక్కులు, అవకాశాలను ఇవ్వడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా ఉందన్నారు.

ప్రతి ఒక్కరూ రాజ్యాంగం, న్యాయ చట్టాలను విస్మరించకుండా విధిగా పాటిస్తే పర్యావరణాన్ని పరిరక్షించడం సులభం అవుతుందన్నారు. విద్యార్థులు, యువత, పరిశోధకులు విద్యా రంగంలో రాణిస్తూనే పర్యావరణ ప్రేమికులుగా మారాలన్నారు. దేశాభివృద్ధి కోసం అలుపెరగకుండా కృషి చేయాలని, సమయాన్ని వృథా చేయకుండా ఫేస్‌బుక్ నుంచి టెక్స్‌బుక్ ప్రపంచంలోకి రావాలని సూచించారు. అప్పుడే వికసిత్ భారత్, రైజింగ్ తెలంగాణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎన్ఎస్. శ్రీనిధి, కళాశాల జాయింట్ డైరెక్టర్ బీ. ప్రవీణ, డిప్యూటీ డైరెక్టర్ ఎన్. కవిత, తెలంగాణ ప్రధాన అటవీ సంరక్షణాధికారి జీ. రామలింగం, అటవీ జీవవైవిధ్య సంస్థ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, ప్రముఖ పర్యావరణ వేత్త బీవీ. సుబ్బారావు, కళాశాల అధ్యాపకులు ప్రొఫెసర్ మమత, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రీజా, డాక్టర్ శాలిని, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రియా, డాక్టర్ జగదీష్, డాక్టర్ నికిత, డాక్టర్ అర్జున్, విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుప్రభ

# పర్యావరణాన్ని పరిరక్షించుకుంటేనే మానవాళికి మనుగడ

## తెలంగాణ అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారిణి డా. సువర్ణ



గజ్వేల్, నవంబర్ 21 (తెలుగుప్రభ): పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకు సాగితేనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారిణి డాక్టర్ సీ. సువర్ణ అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం కేంద్రంలోని అటవి కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్.సీ.ఆర్.ఐ)లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో పర్యావరణం వ్యర్థాల నిర్వహణ సమస్యలు, ప్రభావాలు, సవాళ్లు మరియు అవకాశాలు అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల పరిశోధకులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పర్యావరణ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ సదస్సుకు కళాశాల డీన్ వి. కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అత్యధిక విచ్చేసిన డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ.. పట్టణీకరణ, నగరీకరణ వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతున్నదని, వ్యర్థాలు పేరుకుపోయి విపరీత పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవాళికి మనుగడ, మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. అనంతరంఆచార్య కొండ లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్ – 2047 సిద్ధం చేస్తున ఇలాంటి తరుణంలో ఈ సదస్సు నిర్వహించడం పర్యావరణానికి గొప్ప మేలు చేస్తుందన్నారు. వ్యర్థాల నుండి సంపదను సృష్టించే పద్ధతులు కనిపెట్టి, కొత్త తరహా పరిశ్రమలు ఏర్పాటుచేసి, పర్యావరణాన్ని కాపాడే బాధ్యతను యువత, పరిశోధకులు, విద్యార్థులు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం తెలంగాణ అటవీ సంరక్షణ అధికారిణి డాక్టర్ ప్రియాంక వర్గీస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, వ్యర్థాల నిర్వహణ మన స్వంత ఇంటి నుంచే మొదలు పెట్టాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ రెడ్యూస్, రీ యూజ్, రీ సైకిల్ అనే నినాదాన్ని పాటిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సదస్సులో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎన్ఎస్. శ్రీనిధి, కళాశాల అధ్యాపకులు, పర్యావరణ ప్రేమికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగుప్రభ
మన భాష.. మన పత్రిక

# ప్రకృతి వనరులను భవిష్యత్ తరాలకు అందించాలి

## ప్రతి ఒక్కరూ ప్రకృతి ప్రేమికులుగా మారండి

### రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ వీ. బాలకిష్టారెడ్డి




గజ్వేల్, నవంబర్ 22 (తెలుగుప్రభ): ప్రకృతి వనరులు భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి బాలకిష్టారెడ్డి పిలుపునిచ్చారు. ములుగు మండలం కేంద్రంలోని అటవి కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్.సీ.ఆర్.ఐ)లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి,

మిగతా 2లో..

సాక్షి

# పర్యావరణ సంరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న బాలకృష్ణారెడ్డి

**ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి**

**ములుగు(గజ్వేల్):** పర్యావరణం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటుగా ములుగు అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్‌సీఆర్ఐ)లో పర్యావరణం, వ్యర్థాల నిర్వహణ అంశంపై కళాశాల డీన్ వి.కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి వనరులను భవిష్యత్ తరాలకు అందించేలా సుస్థిరాభివృద్ధి జరగాలన్నారు. విద్యార్థులు, యువత, పరిశోధకులు విద్యారంగంలో రాణిస్తూనే పర్యావరణ పరిరక్షణకోసం, దేశాభివృద్ధి కోసం అలుపెరగకుండా కృషి చేయాలని సూచించారు. వ్యర్థాల నిర్వహణ సరైన పద్ధతిలో జరిగితే సగం సమస్య తీరిపోతుందని చెప్పారు. కార్యక్రమంలో సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్.ఎన్.ఎస్.శ్రీనిధి, కళాశాల జాయింట్ డైరెక్టర్ ప్రవీణ, డిప్యూటీ డైరెక్టర్ కవిత, తెలంగాణ ప్రధాన అటవీ సంరక్షణ అధికారి రామలింగం, అటవీ జీవవైవిధ్య సంస్థ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, ప్రముఖ పర్యావరణ వేత్త సుబ్బారావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## • ములుగు అటవీ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు



విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, డీన్ కృష్ణ

ములుగు, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని కాపాడడం అందరి బాధ్యతని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ. వి. బాలకిష్టారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని అటవీ కళాశాల, పరిశోధన కేంద్రంలో జీహెచ్ఎంసీ, ఉన్నత విద్యామండలి, కాలుష్య నియంత్రణ మండలి కలిసి నిర్వహించిన 'పర్యావరణం- వ్యర్థాల నిర్వహణ' అనే అంశంపై రెండు రోజులపాటు జరిగిన జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సదస్సులో వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణపై వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నిపుణులు పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో అటవీ కళాశాల పరిశోధన కేంద్రం డీన్ వి. కృష్ణ, సమన్వయకర్త శ్రీనిధి, జాయింట్ డైరెక్టర్ ప్రవీణ, డిప్యూటీ డైరెక్టర్ కవిత, అటవీ సంరక్షణాధికారి రామలింగం, జీవవైవిధ్య సంస్థ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, పర్యావరణ నిపుణుడు సుబ్బారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 23/11/2025 EditionName : TELANGANA( SIDDIPET ) PageNo : 02

# దేశాభివృద్ధి కోసం అలుపెరగకుండా కృషి చేయాలి

• **ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి**

**ములుగు, నవంబర్ 23 (ఆంధ్రప్రభ) :** విద్యార్థులు, యువత, పరిశోధకులు విద్యారంగంలో రాణిస్తూనే పర్యావరణ పరిరక్షణ కోసం, దేశ అభివృద్ధి కోసం అలుపెరగకుండా కృషి చేయాలని, అప్పుడే పర్యావరణ పరిరక్షణ కాపాడిన వాళ్ళం అవుతామని ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన ములుగు గ్రామ సమీపంలో గల అటవీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ వ్యర్థాల నిర్వహణ అనే అంశంపై శుక్రవారం ఘనంగా ప్రారంభం కాగా శనివారం ముగింపు సమావేశం కళాశాల డీన్ కృష్ణ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రకృతి వనరులను భవిష్యత్తు తరాలకు అందించేలా సుస్థిరాభివృద్ధి జరగాలన్నారు.వ్యర్థాల నిర్వహణ సరైన పద్ధతిలో జరిగితే సగం సమస్య తీరిపోతుందని, భారత రాజ్యాంగం పౌరులకు హక్కులు అవకాశాలు ఇవ్వడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు పాటుపడే విధంగా ఉందని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం,న్యాయ చట్టాలు విస్మరించకుండా విధిగా పాటిస్తే పర్యావరణాన్ని పరిరక్షించడం సులభం అవుతుందన్నారు. సమయాన్ని వృధా చేయకుండా ఫేస్బుక్ నుండి టెక్స్ట్ బుక్ ప్రపంచంలోకి రావాలనీ, అప్పుడే వికసిత భారత్, రైజింగ్ తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనిధి, కళాశాల జాయింట్ డైరెక్టర్ ప్రవీణ, డిప్యూటీ డైరెక్టర్ కవిత, తెలంగాణ ప్రధాన అటవీ సంరక్షణ అధికారి రామలింగం, అటవీ జీవ వైవిధ్య సంస్థ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, పర్యావరణవేత్త సుబ్బారావు, అటవీ కళాశాల అధ్యాపకులు ప్రొఫెసర్ మమత, డాక్టర్ శ్రీధర్, శ్రీజ, శాలిని, చిరంజీవి, ప్రియ, జగదీష్, నిఖిత, తదితరులు పాల్గొన




మాట్లాడుతున్న ప్రొఫెసర్ బాలకృష్ణరెడ్డి

# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



సదస్సులో మాట్లాడుతున్న బాలకృష్ణారెడ్డి

ములుగు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ఆచరణలో పెట్టాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా మండల కేంద్రంలోని అటవీ కళాశాలలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో నిర్వహించిన పర్యావరణం, వ్యర్థాల నిర్వహణ సమస్యలు, ప్రభావ అంశంపై సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రకృతి వనరులను భవిష్యత్ తరాలకు అందించేలా సుస్థిరాభివృద్ధి జరగాలని, వ్యర్థాలు శాస్త్రీయంగా నిర్వహిస్తే పర్యావరణ సమస్యల్లో సగం పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి టెక్స్ట్ బుక్ ప్రపంచంలోకి అడుగుపెడితే వికసిత్ భారత్ - రైజింగ్ తెలంగాణ లక్ష్యం సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి డా.ఎస్ ఎస్ శ్రీనిధి, అటవీ కళాశాల అధికారులు, పర్యావరణ నిపుణులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగుప్రభ

# ఇంజినీరింగ్ కళాశాలలో ఎంపవరింగ్ యూత్ ప్రారంభం

బడంగ్ పేట్, నవంబర్ 20 (తెలుగు ప్రభ): నాదర్‌గుల్‌లోని ఎం.వి.ఎస్.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సీజీఐ – ఫ్యూల్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో "ఎంపవరింగ్ యూత్" కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీజీసిహెచ్ఇ చైర్మన్ ప్రొ. వి. బాలకిష్ట రెడ్డి , సీజీఐ జ్యోతి శైలేంద్ర, కాలేజీ చైర్మన్ కశ్యప్ ముఖ్య అతిథులుగా పాల్గొని, ఎంపవరింగ్ యూత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత కీలకమని సూచించారు. "స్కిల్స్ లేకుంటే విద్యార్థుల చేతిలో ఉన్న పట్టాలు పెద్దగా ప్రయోజనం ఇవ్వవని, ప్రపంచంతో పోటీ పడాలంటే నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో వేగంగా ముందుకు సాగుతున్నారని, అబ్బాయిలు కూడా చదువులో, నైపుణ్యాలలో మెరుగుపడాలని సూచించారు. ఉద్యోగాలు అడిగే స్థితిలో కాకుండా,




ఉద్యోగాలు సృష్టించే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం డా. ఎం. కామేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థుల శక్తికరణకు విద్యా సంస్థలు – పరిశ్రమల సహకారం ఎంత కీలకమో వివరించారు. ఫ్యూల్ వైస్ ప్రెసిడెంట్ – స్ట్రాటెజీ అండ్ మార్కెటింగ్ కె. సర్వేశ్ కార్యక్రమ లక్ష్యాలను సమగ్రంగా పరిచయం చేస్తూ, ఈ భాగస్వామ్యం విద్యార్థుల భవిష్యత్తు వృత్తి అవకాశాలను మరింత విస్తృతం చేస్తుందని పేర్కొన్నారు. ఎంఇఎస్ అధ్యక్షులు పి.వి.ఆర్. కాశ్యప్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న ఈ ప్రాజెక్టు కాలేజీకి గౌరవాన్ని తీసుకువస్తుందని అభినందించారు. సీజీఐ సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ద్వారా 2026 బ్యాచ్‌కు చెందిన 61 మంది మహిళా విద్యార్థినులకు ఉచిత శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజీఐ నుండి జ్యోతి శైలేంద్ర, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డా. నందితా రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో
# ఎంపవరింగ్ ద యూత్ ప్రారంభం



**బడంగ్‌పేట్, నవంబర్ 20 (వన్‌నేషన్):** రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాదర్‌గుల్ పరిధిలోని ఎం.వి.ఎస్.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో సీజీఐ-ఫ్యూల్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఎంపవరింగ్ యూత్ కార్యక్రమాన్ని నవంబర్ 20న ప్రారంభించారు. సీజీఐ సంస్థ సిఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ద్వారా 2026 బ్యాచ్‌కు చెందిన 61 మంది మహిళా విద్యార్థినులకు ఉచిత శిక్షణ, ఇంటర్న్ షిప్ లు, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ.వి.బాలకిష్ట రెడ్డి, సీజీఐ ఉపాధ్యక్షులు జ్యోతి శైలేంద్ర, కాలేజీ చైర్మన్ కశ్యప్ మరియు ఫ్యూల్ సంస్థల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత కీలకమని సూచించారు. స్కిల్స్ లేకుంటే విద్యార్థుల చేతిలో పట్టాలు ఉన్న పెద్దగా ప్రయోజనం ఉండదని, ప్రపంచంతో పోటీ పడాలంటే నిరంతరం నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో వేగంగా ముందుకు సాగుతున్నారని, అబ్బాయిలు కూడా చదువు మరియు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఉద్యోగాలు అడిగే స్థితిలో కాకుండా, ఉద్యోగాలు సృష్టించే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఎంపవరింగ్ యూత్ కార్యక్రమం ఘనంగా ప్రారంభం

## ఎఫ్ యూ ఈ ఎల్ సి జి ఐ సహకారంతో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కొత్త దిశ

మహేశ్వరం, అక్షిత ప్రతినిధి :





రంగారెడ్డి జిల్లా, నాదర్గుల్ లోని ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ స్వయంప్రతిపత్తి లో, ఎఫ్ యూ ఈ ఎల్ సంస్థ సి జి ఐ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో అమలు చేయబడుతున్న ఎంపవ రింగ్ యూత్ కార్యక్రమాన్ని గురువారం ఉదయం కేవీర్ కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారికంగా ప్రారంభించారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, వృత్తి సిద్ధత పరిశ్రమ అనుసంధానాన్ని బలోపేతం చేయడాన్ని ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందించబడింది. ఈ కార్యక్రమం ఎఫ్ యూ ఈ ఎల్ వీడియో ప్రదర్శనతో ప్రారంభ మైంది. అనంతరం అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.స్వాగత ప్రసంగంలో డా. ఎం. కామేశ్వరరావు విద్యార్థుల శక్తికరణకు విద్యా సంస్థలు పరిశ్రమల సహకారం ఎంత కీలకమో వివరించారు. ఎఫ్ యూ ఈ ఎల్ వైస్ ప్రెసిడెంట్ స్ట్రాటెజీ అండ్ మార్కెటింగ్ కె. సర్వేశ్ కార్యక్రమ లక్ష్యాలను సమగ్రంగా పరిచయం చేస్తూ, ఈ భాగస్వామ్యం విద్యార్థుల భవిష్యత్తు వృత్తి అవకాశాలను మరింత విస్తృతం చేస్తుందని పేర్కొన్నారు. ఏం ఈ ఎస్ అధ్యక్షులు పి.వి.ఆర్. కాశ్యప్ , విద్యార్థుల సమగ్రాభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న ఈ ప్రాజెక్టు కాలేజీకి గౌరవాన్ని తీసుకువస్తుందని అభినందించారు. సి జి ఐ నుండి జ్యోతి శైలేంద్ర, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డా. నందితా రాజ్, ప్రోగ్రామ్ అసోసియేట్ సి ఎస్ ఆర్, తమ సంస్థ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో విద్య శిక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథి ప్రొ. వి. బాలకిష్ట రెడ్డి , ఛైర్మన్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి, మాట్లాడుతూ మారుతున్న పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాల పెంపు విద్యార్థుల భవిష్యత్తుకై అత్యవసరమని చెప్పారు. తదనంతరం, వేదికపై ఉన్న అతిథులందరూ కలిసి ఎంపవరింగ్ యూత్ కార్యక్ర మాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అతిథు లకు సన్మానాలు నిర్వహించబడగా, లబ్ధిదారులైన విద్యార్థులతో ఫోటో సెషన్ జరిగింది. వి సీజీ సెల్ బృందం ధన్యవాదాలు తెలియజేసి, కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది. ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ సహకారం, సమగ్ర శిక్షణ అవకాశాలను మరింత విస్తరించే దిశగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగించనున్నట్లు ప్రకటించింది.

వార్త

21 Nov 2025 - Page 4

# పారిశ్రామీకరణకు అనుగుణంగా నైపుణ్యాల పెంపు అవసరం

**-రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి**



**ఎంపవరింగ్ యూత్ కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి: చిత్రంలో ఎంవిఎస్ఆర్ కాలేజీ చైర్మన్ పివిఆర్ కశ్యప్ తదితరులు**

**సరూర్‌నగర్, నవంబర్ 20 ప్రభాతవార్త:** పారిశ్రామీకరణకు అనుగుణంగా నైపుణ్యాల పెంపు అవసరమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి అన్నారు. బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో నున్న ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం ఎంపవరింగ్ యూత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంవిఎస్ఆర్ ఇంజీరింగ్ కాలేజీ (అటానమస్), ఎఫ్‌యుఇఎల్ సంస్థ, సిజిఐ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంపవరింగ్ యూత్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, వృద్ధి సిద్ధత, పరిశ్రమల అనుసంధానం బలోపేతం చేసే ప్రధాన లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ... మారుతున్న పరిశ్రమలకు అవసరాలకు అనుగుంగా నైపుణ్యాల పెంపు అవసరమని అన్నారు. ఇది సంబంధిత విద్యార్థుల భవిష్యత్తుకు అత్యవరమని ఆయన పేర్కొన్నారు. ఎంవిఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పివిఆర్ కశ్యప్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధి గురించి వివరించి ఈ ప్రాజెక్ట్ కాలేజీ గౌరవాన్ని పెంచుతుందని అన్నారు. అంతకు ముందు వీడియో ప్రదర్శన ద్వారా పలు అంశాలను నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌యుఇఎల్ ఉపాధ్యక్షుడు కె.సర్వేశ్, సిజిఐ ప్రతినిధి జ్యోతి శైలేంద్ర, సిఎస్ఆర్ ప్రోగ్రాం అసోసియేట్ డాక్టర్ నందితారాజ్, డాక్టర్ ఎం. కామేశ్వరరావులతో పాటు పి అండ్ సిజి సెల్ బృందం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Hans India

# Telangana's higher education model impresses Mizoram

HANS NEWS SERVICE
HYDERABAD

THE Director of Higher & Technical Education, Government of Mizoram, Siva Gopal Reddy, recently held a pivotal meeting with the Chairman of the Telangana Council of Higher Education (TGCHE), Prof V Balakista Reddy, on Monday. The discussion was centred on gaining a comprehensive understanding of Telangana's progressive higher education reforms, its innovative institutional initiatives, and its articulated long-term strategic vision for the sector.

The TGCHE Chairman provided a detailed briefing to the visiting official, outlining a series of transformative measures currently being implemented. These initiatives encompass significant curriculum modernisation in undergraduate programmes, the introduction of the innovative communication-enhancement model known as the "English Algorithm," strengthening research through MoUs and the launch of the Telangana Journal of Higher Education, and making mandatory student internships to bolster practical exposure.

Furthermore, there are substantial reforms in academic governance and accountability, alongside the expansion of industry-aligned skill programmes to enhance graduate employability. Prof Balakista Reddy firmly emphasised that all TGCHE initiatives are underpinned by the State's resolute commitment to fostering a future-ready, skill-driven, inclusive, and globally competitive higher education ecosystem, highlighting the Council's




dedication to data-driven policy design and quality assurance frameworks.

In response, Siva Gopal Reddy expressed profound appreciation for Telangana's structured and evidence-based approach to reform, stating a particular interest in the State's advancements in digital education, Centres of Excellence, and quality assurance systems. He suggested that Telangana's model could serve as an invaluable reference for reinforcing the delivery of higher education in Mizoram, and expressed interest in exploring avenues for future cooperation.

# గ్లోబల్ సమ్మిట్‌లో విద్యారంగం పెట్టుబడులు

## ఏఐ దూకుడుకు అనువైన విధానం

- పలు కోర్సుల నైపుణ్యం పెంచే ఆలోచన
- ప్రభుత్వానికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ నివేదిక



సాక్షి, హైదరాబాద్: ఆధునిక విద్యా విధానం వైపు అడుగులు వేస్తున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉందని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ దిశగా తాను అవసరమైన సూచనలతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వబోతున్నట్టు సోమవారం మీడియాకు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ సమ్మిట్‌లో విద్యారంగంలో పెట్టుబడులు అనే అంశాన్ని చేరిస్తే ఉపయోగంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో తమ బ్రాంచీలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా కేంద్రాల ఏర్పాటుకు పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చే వీలుందన్నారు. ఇదే క్రమంలో ఎమర్జింగ్ కోర్సులకు వీటిని అనుసంధానం చేసి, పారిశ్రామిక ఇన్నోవేషన్ వైపు తీసుకెళ్లడానికి రీసెర్చ్ పెరగాల్సి ఉందన్నారు. మారుతున్న సాంకేతిక విద్యా విధానంలో ప్రభుత్వపరంగా అన్నీ సమకూర్చడం కష్టమని, ప్రైవేటు భాగస్వామ్యం కూడా ఆహ్వానించదగ్గ పరిణామమని తెలిపారు. ఇంజనీరింగ్ సహా వివిధ కోర్సుల్లో నైపుణ్యం పెంచడానికి గ్లోబల్ సమ్మిట్‌ను ఉపయోగించుకునే పలు అంశాలతో బాలకిష్టారెడ్డి ఓ నివేదికను రూపొందిస్తున్నారు.

### సరికొత్త కోర్సులు

డిగ్రీ, ఇంజనీరింగ్‌లో వివిధ దేశాలు సరికొత్త విధానాలను అనుసరిస్తున్నాయి. వీటిల్లో కొన్ని ఆన్‌లైన్ విధానంలో అందుబాటులోకి వస్తున్నాయి. రాష్ట్రంలో డిగ్రీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు పొందేందుకు ప్రయత్నిస్తారు. ఉపాధి కల్పించే సంస్థలు కూడా ఇతర దేశాల కేంద్రంగానే పనిచేస్తున్నాయి. కాబట్టి అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానం మన విద్యార్థులకు అవసరం. ఇప్పటివరకూ ఇంజనీరింగ్, డిగ్రీలో కొంతమేర మాత్రమే మార్పు సాధ్యమైంది. వీటిని అంతర్జాతీయ ప్రమాణాల స్థాయికి తేవాలంటే విదేశీ, జాతీయ విశ్వవిద్యాలయాలు మన విద్యార్థులకు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఈ దిశగా ఉన్న అవకాశాలను గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడిదారుల దృష్టికి తేవాల్సిన అవసరం ఉందని బాలకిష్టారెడ్డి తన నివేదికలో వివరించనున్నారు.

### నాలెడ్జ్ మార్పిడి

విదేశీ విద్యార్థులు రాష్ట్రంలో ప్రవేశాలు పొందడం వల్ల నాలెడ్జ్ షేరింగ్‌కు అవకాశాలు పెరుగుతాయి. సంస్కృతి, పరిశోధన విధానాల్లో మార్పు వస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కోర్సుల్లో లాంగ్ లెర్నింగ్ మాడ్యూల్స్, డేటా సైన్స్‌లో బిగ్‌డేటా రూపకల్పన విధానాల్లో వినూత్న పోకడలకు అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ తరహా యూనివర్సిటీలను, విద్యా సంస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందనేది బాలకిష్టారెడ్డి అభిప్రాయం. నేరుగా సంస్థలు స్థాపించడం, ప్రత్యక్ష, ఆన్‌లైన్ విధానంలో ప్రవేశాలు కల్పించడం, రాష్ట్రంలో విద్యా సంస్థలతో భాగస్వామ్యం ఒప్పందం చేసుకోవడం వంటి సరికొత్త విధానాలు విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయని ఆయన తన నివేదికలో పొందుపర్చబోతున్నట్టు తెలిపారు.

# Mizoram officials study TG higher edu reforms

Hyderabad: Director of Higher & Technical Education, Mizoram, IAS Siva Gopal Reddy, met Chairman of the TGCHE Prof V Balakista Reddy on Monday to gain a comprehensive understanding of Telangana's ongoing higher education reforms, innovative institutional initiatives and long-term strategic vision. Prof Balakista briefed officials on transformative measures across the higher education sector in Telangana including curriculum modernisation in UG programmes undertaken by the TGCHE in line with national and global standards. He said that as directed by Chief Minister A Revanth Reddy, the TGCHE has introduced an innovative communication-enhancement model titled English Algorithm.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పేదల ఉన్నత విద్యకు భరోసా!

**ప్రభుత్వం ప్రకటించిన 'ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం' పేద విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్యకు తలుపులు తెరిచిన అద్భుత సంకల్పం. కానీ, ఆ సంకల్పం ఇప్పుడు స్తంభనలో పడిపోయి నాలుగేళ్ల కాలయాపనలో విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తోంది.**

విద్యారంగం కేవలం బడ్జెట్ అంశం కాదు అది సమాజ భవిష్యత్తును మలిచే బలం. ఇన్నేళ్ల యాజమాన్యాల విన్నపాలు, విద్యార్థుల నిరసనలు వృథా అయ్యాయి. ఫలితంగానే నేడు ఉన్నత విద్యా సంస్థల నిరవధిక బంద్ అనివార్యమైంది.

ప్రభుత్వం చెల్లిస్తుందని విశ్వసించి, వివిధ రకాల కామన్ ఎంట్రన్స్ పరీక్షలు, దోస్త్ ద్వారా కేటాయించిన విద్యార్థులకు ప్రవేశాలు ఇచ్చిన ఇంజినీరింగ్, ఫార్మసీ , న్యాయ, ఎంబిఏ, ఎంసీఏ, నర్సింగ్, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తివిద్యా కళాశాలలు వెరసీ 2500 పైగా విద్యాసంస్థలు విద్యా బంద్




దిశగా అడుగులు వేసి, కొనసాగిస్తున్నాయి, ఈ పరిణామాలతో పరీక్షలు వాయిదా పడుతున్నాయి. విద్యార్థుల అకడమిక్ క్యాలెండర్ గతి తప్పుతోంది. ఇది నేటి తెలంగాణ ఉన్నత విద్యావ్యవస్థ వాస్తవ చిత్రం. నాలుగు ఏళ్లుగా రీయింబర్స్‌మెంట్ ఆగిపోయింది. ఫీజుల వినియోగం వాస్తవానికి కళాశాలల నిర్వహణకు సంబంధించిన ఒక ప్రాథమిక నిధి. ఆలస్యమవుతున్న ఫీజుల చెల్లింపుల విషయం ఉండగా, కళాశాలలు వాటిని 'దుర్వినియోగం' చేస్తున్నాయని ఆరోపిస్తూ ప్రభుత్వం విజిలెన్స్, సీఐడీ, పోలీస్ తనిఖీలు చేయడం మరోవైపు చర్చనీయంగా మారింది.

**ప్రభుత్వ నియంత్రణలోనే అన్ని ప్రక్రియలు..**

రాష్ట్ర ఉన్నత విద్యామండలి, సంబంధిత విశ్వవిద్యాలయాలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, ప్రొఫెషనల్ కౌన్సిల్స్ ద్వారా అఫిలియేషన్లు, ప్రవేశాలు అన్నీ ప్రభుత్వ నియంత్రణలోనే ఆన్‌లైన్ విధానంలోనే 'కేటాయింపులు' జరుగుతాయి. అలాగే విద్యార్థులు కావాల్సిన అన్నివివరాలతో చేసుకున్న స్కాలర్‌షిప్ దరఖాస్తుల వెరిఫికేషన్ కూడా సంబంధిత ప్రభుత్వ సంక్షేమ శాఖల ద్వారానే జరుగుతుంది. వీటన్నింటికీ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిన అంశమే అయినా తమ పరిస్థితిని వివరిస్తూ ప్రభుత్వాన్ని ఫీజులు ఇవ్వమని మాత్రమే కళాశాలలు డిమాండ్ చేస్తున్నాయి.

**గత ప్రభుత్వ బకాయిలూ మరింత భారంగా మారాయి!**

నిబంధనల ప్రకారం ప్రతినెలా చెల్లించాల్సిన 'ఫీజు రీయింబర్స్‌మెంట్' బకాయిలు దాదాపు రూ. 8500 కోట్లకు పైగానే నాలుగు ఏళ్లుగా నిలిచిపోయాయి. నిధుల తక్షణ విడుదలతోనే ఈ సంక్షోభానికి సమాధానం లభిస్తుంది. గత ప్రభుత్వం పెట్టిపోయిన బకాయిలు ఇప్పటి ప్రభుత్వానికి మరింత భారంగా

# TELANGANA COLLEGES SHUT DOWN TO CONTINUE: FATHI

- Demanded the Immediate transfer of the Commissioner of Technical Education, Sri Devasena
- Urged to include experts from Banking and Finance in the State Government-appointed committee
- Demanded the immediate release of Rs 5,000 crore for the operation of the colleges

HANS NEWS SERVICE
HYDERABAD



THE Federation of Associations of Telangana Higher Education Institutes (FATHI) has intensified its agitation against the state government by announcing the indefinite closure of private higher educational institutions across Telangana. The bandh, which includes colleges receiving Reimbursement of Tuition Fees (RTE) such as pharmacy and engineering institutions, has seen widespread participation, with FATHI President Ramesh Babu declaring a 90 per cent success rate. Students, faculty and non-teaching staff are reportedly cooperating with management in solidarity.

Addressing the media on Wednesday, Ramesh Babu released the poster for the upcoming 'Telangana Teachers' Reconciliation Meet' (Telangana Adhyapaka Svaantana Sabha), scheduled for November 8 at LB Stadium. The event is expected to draw over one lakh teaching and non-teaching staff from all 33 districts of Telangana. He further announced the 'Maha Students Rally'on November 11, where 10 lakh students will march towards the State Secretariat in Hyderabad to demand urgent government intervention.

FATHI has also declared a boycott of the B Pharmacy Regular and Supplementary Examinations scheduled by Jawaharlal Nehru Technological University (JNTUH) on Thursday. "No pharmacy college will open in Telangana. We urge the Vice Chancellor and Registrar to postpone the exams indefinitely," Ramesh Babu stated.

Among the federation's key demands are the immediate release of Rs 5,000 crore, constituting 50 per cent of the total pending RTF dues. FATHI has also called for the restructuring of the Trust Bank committee formed by the government to resolve RTF issues, demanding the inclusion of banking and finance experts instead of bureaucrats. The federation has further demanded the transfer of Commissioner of Technical Education, Sri Devasena, accusing her of misguiding the Chief Minister and other ministers on academic matters.

FATHI leaders revealed that they have been seeking a meeting with Chief Minister A Revnath Reddy (as he also holds the education portfolio), has been trying for over six months without success. They reiterated their appeal for a personal audience to present their grievances directly. "We are ready to cooperate, but we need the government to listen. The future of lakhs of students and thousands of educators is at stake," Ramesh Babu emphasised. As the bandh continues, the pressure mounts on the state government to respond decisively. With major rallies and institutional closures planned, Telangana's higher education landscape stands at a critical juncture.



# Pvt colleges remain shut across T'gana

**Hyderabad:** Even as the state has formed a committee to look into the fee reimbursement issue to develop a self-sustainable model, the members of the Federation of Associations of Telangana Higher Education Institutes (FATHI) have decided to continue with their bandh. They are preparing for a massive public meeting with about 1 lakh faculty on Nov 8.

They said that the formation of the committee will not provide them with any immediate solution. "To get any feasible solution, the committee should have experts from various sectors, including banking. Only having bureaucrats or officials will not provide any solution," said K Ramadas from the committee.

As per sources, the govt is trying to address the issue by separating various associations. TNN

# దేవసేనను తొలగించాలి

## ఫతి డిమాండ్

సాక్షి, హైదరాబాద్: సాంకేతిక విద్య కమిషనర్ దేవసేనను తక్షణమే ఆ స్థానం నుంచి తొలగించాలని ఫతి నేతలు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో బుధవారం ఆ సంఘం అధ్యక్షుడు ఎన్ రమేశ్‌బాబు మీడియాతో మాట్లాడారు. ఆమె వైఖరి విద్యాశాఖకు నష్టం తెస్తోందని ఆరోపించారు. 'యూజ్‌లెస్ కాలేజెస్'అంటూ ఆమె వ్యాఖ్యానించిందని, ఇది తీవ్ర ఆక్షేపణీయమన్నారు. ఆమె బెదిరింపులకు పాల్పడుతున్నారని, దేవసేన ప్రవర్తన తీరు అభ్యంతరకరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె వైఖరి కారణంగానే పరిస్థితి మరింత వేడెక్కుతోందని తెలిపారు. ఎల్‌బీ స్టేడియంలో ఈ నెల 8వ తేదీన జరిగే తెలంగాణ అధ్యాపకుల సాంత్వన సభను విజయవంతం చేయాలని కాలేజీల సిబ్బందిని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలను ట్రస్ట్ ద్వారా నిర్వహించేందుకు తాము చేసిన సూచన మేరకు ప్రభుత్వం కమిటీ వేయడాన్ని స్వాగతించారు. అయితే, మూడు నెలల వ్యవధిని కాలయాపనగా పేర్కొన్నారు. ఇందులో అనవసర వ్యక్తులను సభ్యులుగా చేర్చారని, ఆర్థిక నిపుణులను చేర్చి, నెల రోజుల్లో కమిటీ నివేదిక వచ్చేలా చేయాలన్నారు. బకాయిలు ఇచ్చే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని ఫతి ఉపాధ్యక్షుడు అల్జాపూర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఫతి నేతలు రవికుమార్, డాక్టర్ రాందాస్, జీఎస్ సూర్యనారాయణరెడ్డి, కృష్ణారావు, లీలా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Hans India

# CONTEXT, CULTURE, AND COMMUNICATION IN ENGLISH ALGORITHM

**How Telangana's new textbook bridges the gap between grammar and real-world language use through local, interactive learning**

DR T SREENIVASA REDDY

The book "English Algorithm: Basic Skills for Personal and Social Communication" deserves admiration for its well-intentioned and culturally grounded approach to English education in Telangana's undergraduate colleges. It reflects a genuine commitment to contextual learning and communicative competence.

The book's effort to move beyond traditional grammar-centered English toward communicative practice marks a refreshing shift. Each unit has listening, speaking, reading, and writing with practical, real-life examples — such as students introducing themselves at a college orientation (pp. 3–7) or describing a local journey from Nizam College to Necklace Road (p. 57). Such exercises replace the rote language drills of earlier textbooks with meaningful contexts tied to Telangana's socio-cultural landscape.

The foreword (p. ii) explicitly states that language "is not a matter of rules alone, but of use." This philosophy, central to Communicative Language Teaching (CLT), anchors the text. The local dialogues — for instance, a conversation between a senior and a junior student in Hyderabad (p. 4) — showcase the book's sensitivity to the learner's background and the social purposes of language.

### Interactivity and Relevance at the Core

A particularly engaging strength of this book is its emphasis on interactive practice. For instance, immediately after an audio-based self-introduction on page 7, students are prompted to fill in a biodata table and then introduce themselves to new classmates—an exercise that moves seamlessly from listening comprehension to personal speaking practice [ pp. 7–8]. Scenario-based dialogues on pages 13 and 14 ("At a wedding reception: Chitra and Priya") further encourage students to step beyond rote learning and create their own conversations for various social contexts. The tasks prompt students to meet classmates, role-play introductions, and discuss habits — a clear embodiment of the "think–pair–share" principle popular in CLT(pp. 13–14). Moreover, essays and activities draw upon relatable Indian experiences rather than alien contexts whenever possible. The section on "Weaving Personal Narratives" (Unit 5) encourages autobiographical writing rooted in students' lived realities, bridging self-expression with language development.

### Focus on Functional Use

The book's instructional design prioritises practical English over theoretical rule learning. Writing sections ask students to "describe someone they admire using adjectives" or to write a brief report after interviewing a peer about "skill-oriented learning"—pushing learners to use language in authentic, goal-directed ways [ p. 14]. Literary pieces like "Night of the Scorpion" (p. 46) is not just for analysis, but serve as springboard for group discussion and speaking practice.

Another task proposes that students compare their habitual actions, first by preparing notes, then sharing and reflecting in pairs or small groups—mirroring Communicative Language Teaching's collaborative emphasis [p. 92]. A class debate on the pros and cons of mobile phone use, structured as a guided interaction (p. 121), encourages learners to articulate and defend their own ideas.

### Relevant and Localised Content

From the very beginning, the textbook situates English learning within the familiar social and cultural landscape of Telangana. For instance, students listen to an audio recording of a state-level project presentation and discuss relevant emerging topics like Artificial Intelligence (p 5). Descriptions of vibrant festivals like Ramzan, and passages about familiar Hyderabad locations, ground lessons in the students' world rather than in abstract or foreign contexts [ p. 6].

### The Need for "Indianized" English Learning

One commendable aspect of English Algorithm is its inclusion of classic English poems such as Wordsworth's "Daffodils" within the Reading for Pleasure section — but with a pedagogically sensitive twist. Recognising that the imagery of "golden daffodils fluttering beside a lake" may be difficult for Indian learners to visualise, the editors have added an Indianized reference to mustard flowers—a



familiar sight in the fields of Telangana or Punjab. This simple adaptation serves a deeper educational purpose: it bridges the cognitive gap between the foreign and the familiar, allowing students to experience the poetic beauty of natural imagery through a local lens.

The decision reflects an emerging awareness that English language teaching in India must move beyond European cultural frames to embrace contexts that Indian learners can intuitively relate to. In that sense, this re-imagined Daffodils reading not only preserves the charm of Wordsworth's verse but also reclaims it for an Indian classroom — as a scene of blooming mustard, not distant meadows.

The colonial residue of teaching English through European landscapes and lifestyles, while historically influential, now feels pedagogically misplaced. The strength of the English Algorithm lies in its local connection; to fulfil that promise, future editions could amplify "Indian English realities" — for example, through extracts that evoke India's multilingual classrooms, festival culture, or urban conversations rather than European meadows and lakes.

### Balanced Praise and Constructive Suggestions

The attempt, though not flawless, is immensely valuable. The grading of lessons sometimes shows inconsistency — simpler conversational exercises (p. 6) coexist with advanced literary passages like Francis Bacon's "Of Friendship" (p. 16), that may cause difficulty for first-year learners. The skills, while designed for integration, are still compartmentalised under separate headers (Listening, Speaking, Reading, Writing), reducing the holistic communicative experience that CLT aspires to deliver.Some attempts at integration exist—such as listening to a dialogue and then practicing related speaking (p. 5)—but broader, project-based assignments that would require gathering information, reporting, and presenting findings across all four skills remain rare. The course could include more problem-based and collaborative tasks—such as planning a campus event, documenting a local festival, or conducting interviews—that would allow students to apply listening, speaking, reading, and writing skills in tandem and gain real communicative confidence (pp. 80, 141). However, it is possible that the authors have deliberately reserved such in-depth project exercises for the later-semester volumes of the English Algorithm series, where learners are expected to demonstrate greater linguistic fluency and maturity. Nevertheless, "English Algorithm" paves the way for authentic, diversely imagined English learning. If refined further — by integrating all language skills within collaborative projects and embedding truly "Indian" cultural content — it can become a benchmark textbook for functional English education across India.

*(The author is Lecturer in English (Retd), Department of Technical Education, Andhra Pradesh)*



ఈనాడు
epaper.eenadu.net

# డిజిటల్ దిశగా డా.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీని స్థాపించడానికి కామన్‌వెల్త్ ఆఫ్ లెర్నింగ్‌తో డా. బీ. ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకోనుంది. నవంబర్ 18న ఉదయం 10.30కు వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.ఘంటా చక్రపాణి, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు, సీఈవో ప్రొ. పీటర్ స్కాట్ అధికారికంగా సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఒప్పందంపై సంతకం చేయనున్నారు. ప్రొ.పీటర్‌స్కాట్ మంగళవారం డా. బీ.ఆర్. అంబేడ్కర్ వర్సిటీని సందర్శిస్తారు. ఇక్కడ జరిగే సమావేశంలో కీలకోపన్యాసం చేస్తారు.

Date : 18/11/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# యువతలో నైపుణ్యం పైపైకి

- ఉద్యోగాలకు సగటున 56.35% మంది అర్హులు
- అగ్రస్థానంలో 72.76 శాతంతో ఎంబీఏ అభ్యర్థులు
- పని చేసేందుకు తొలి ప్రాధాన్య నగరం హైదరాబాదే
- అత్యధిక ఉద్యోగ నైపుణ్యాలున్న నగరాల్లో తొమ్మిదో స్థానం

భారత నైపుణ్యాల నివేదిక-2026 వెల్లడి



భారత యువతలో ఉద్యోగ నైపుణ్యాలు ఏటేటా పెరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా సగటున 56.35% మంది ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను సాధించారు. అంటే వారు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగాలు చేసేందుకు అర్హత కలిగి ఉన్నారు. గత ఏడాది అది 54.81 శాతం కావడం గమనార్హం. మొత్తంగా అమ్మాయిల్లో 54% మందికి ఉద్యోగ నైపుణ్యాలుండగా... అబ్బాయిల్లో అది 51.50 శాతమే. మరోవైపు అత్యధికంగా ఉద్యోగ నైపుణ్యాలున్నది ఎంబీఏ చదివిన వారిలోనే కావడం విశేషం. ఆ కోర్సు పూర్తి చేసిన వారిలో 72.76% మంది కొలువులకు అర్హులుగా ఉండగా... 70.15 శాతంతో బీటెక్ అభ్యర్థులు రెండో స్థానంలో నిలుస్తున్నారు. ఏఐసీటీఈ, సీఐఐ సహకారంతో వీబాక్స్ సంస్థ సర్వే నిర్వహించి భారత్ నైపుణ్యాల నివేదిక-2026ను తాజాగా విడుదల చేసింది. దేశవ్యాప్తంగా మొత్తం ఏడు లక్షల మందికి గ్లోబల్ ఎంప్లాయిబిలిటీ టెస్ట్(గెట్) పేరిట ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించి నివేదికను రూపొందించింది. ఈ పరీక్షల్లో 60 శాతానికిపైగా మార్కులు సాధించిన వారు 56.35% మంది ఉన్నట్లు తేలింది. వారు మాత్రమే నైపుణ్యాల విషయంలో ఉత్తీర్ణులైనట్లు నివేదిక చెబుతోంది.

## 'నైపుణ్యం'లో నగరాలు

నగరాల వారీగా చూస్తే లఖ్‌నవూ 79.45% మంది యువతలో ఉద్యోగాలు సాధించే నైపుణ్యంతో తొలిస్థానంలో నిలిచింది. రెండో స్థానంలో పుణె (78.92%), మూడులో బెంగళూరు(77.84%), నాలుగులో కొచ్చి(76.56%), ఐదో స్థానంలో ఛండీగఢ్(75.12) నిలిచాయి. హైదరాబాద్ 58.34 శాతంతో తొమ్మిదో స్థానం దక్కించుకుంది.

## సర్వేలో ముఖ్యాంశాలివీ...

- ఉద్యోగాలు చేసేందుకు ప్రాధాన్య రాష్ట్రాల్లో కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడు, కేరళ, దిల్లీ నిలిచాయి.
- పని చేసేందుకు యువత ప్రాధాన్యమిస్తున్న నగరాలుగా హైదరాబాద్, బెంగళూరు, పుణె, ముంబయి, చెన్నైలు తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి.
- ఉద్యోగాలను చేసేందుకు అబ్బాయిల తొలి 10 ప్రాధాన్య రాష్ట్రాల్లో యూపీ తొలి స్థానంలో ఉండగా... తెలంగాణ ఎనిమిదో స్థానంలో నిలిచింది. అమ్మాయిలు తొలి ప్రాధాన్యాన్ని రాజస్థాన్‌కు ఇస్తుండగా... మూడో స్థానంలో తెలంగాణ, నాలుగులో ఆంధ్రప్రదేశ్ నిలిచాయి.
- ప్రపంచవ్యాప్తంగా ఏఐ నిపుణుల్లో భారతీయలు 16% మంది ఉన్నారు. మన వాటా భారీగా పెరుగుతోంది. ఇప్పటికే 90% ఉద్యోగులు జనరేటివ్ ఏఐని వాడుతున్నారు.

**బీటెక్‌లో బ్రాంచీల వారీగా ఉద్యోగ నైపుణ్యాలున్న వారి శాతం**

| బ్రాంచీ | 2025 | 2026 నివేదిక |
|---|---|---|
| సీఎస్ఈ | 78 | 80 |
| ఐటీ | 75 | 78 |
| ఇన్‌స్ట్రుమెంటేషన్ | - | 77 |
| ఈసీఈ | 72 | 75 |
| మెకానికల్ | 60 | 63 |

- **కోర్సుల వారీగా:** ఎంబీఏ(72.76%), బీటెక్(70.15), ఎంసీఏ(68.25), బీకాం(62.25), బీఎస్‌సీ(61), బీఫార్మసీ(58), బీఏ(55.55), ఐటీఐ(45.95), పాలిటెక్నిక్‌లో 32.92% మంది ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు కలిగి ఉన్నారు.

**2022 నుంచి ఉద్యోగ నైపుణ్యాలున్న వారి శాతం**

| సంవత్సరం | శాతం |
|---|---|
| 2022 | 46.20 |
| 2023 | 50.30 |
| 2024 | 51.25 |
| 2025 | 54.81 |
| 2026 | 56.35 |

## ఇంటర్వ్యూలు చేసేది కృత్రిమ మేధే!




భారత్‌లో ఉద్యోగాల నియామకాలకు ప్రాథమిక ఇంటర్వ్యూలను ఏఐ ద్వారానే చేపడుతున్నారు. ఐటీ కంపెనీల్లో 70%, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగంలో 50% కంపెనీలు నియామకాల విధానంలో ఏఐని వినియోగిస్తున్న నైపుణ్యాల నివేదిక సర్వే వెల్లడించింది. గత సర్వే నాటితో పోల్చుకుంటే ఈసారి(2025లో) ఏఐ వినియోగం బాగా పెరిగింది. ఆయా కంపెనీలు అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన, ప్రాథమిక ఇంటర్వ్యూల నిర్వహణ, వారి నైపుణ్యాలను అంచనా తదితర అంశాల్లో ఏఐని వినియోగించుకున్నాయి.

- ఈనాడు, హైదరాబాద్

Date : 22/11/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

ఈనాడు
epaper.eenadu.net




జేఎన్‌టీయూ వజ్రోత్సవాల సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు, జేఎన్‌టీయూ వీసీ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతిరెడ్డి, జాతీయ భద్రతా సలహా మండలి సభ్యుడు సతీష్‌రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ జేఆర్కే రావు

# ప్రపంచ ఆర్థికాభివృద్ధికి చోదకశక్తిగా జేఎన్‌టీయూ

- **వర్సిటీ వజ్రోత్సవాల్లో ఉపముఖ్యమంత్రి భట్టి ఆకాంక్ష**

ఈనాడు, హైదరాబాద్: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయా(జేఎన్‌టీయూ)న్ని ప్రపంచ ఆర్థికాభివృద్ధికి చోదకశక్తిగా మార్చేందుకు అందరం కృషి చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూ వజ్రోత్సవాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. సిలికాన్ వ్యాలీలోని ప్రతిభావంతుల్లో ఐఐటీయన్లు, జేఎన్‌టీయూ విద్యార్థులదే అగ్రస్థానమని, ఇస్రో నుంచి గూగుల్ వరకు, డీప్‌టెక్ నుంచి టెస్లా వరకు ప్రముఖ సంస్థల్లోనూ ఇక్కడ చదువుకున్న వారు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ‘60 ఏళ్ల క్రితం నాగార్జునసాగర్ ఇంజినీరింగ్ కళాశాలగా ప్రారంభమైన జేఎన్‌టీయూ.. ఇప్పుడు దేశంలోనే తొలి సాంకేతిక విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందింది. విద్యార్థులు సెల్‌ఫోన్లను అదేపనిగా చూడకుండా.. పుస్తకాలు, ప్రయోగశాలలు, మెంటార్లతో ఎక్కువ సమయం గడపాలి. విద్య, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాల వంటి బలమైన పునాదుల ద్వారా తెలంగాణ 2047 వరకు గొప్ప ఆర్థిక వ్యవస్థగా మారనుంది. వచ్చే రెండేళ్లలో ప్రముఖ అంకుర సంస్థల హబ్‌గా మారనుంది. ఇందుకు జేఎన్‌టీయూ క్యాంపస్, అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు సిద్ధంగా ఉండాలి. దేశవిదేశాల్లో ఉంటున్న పూర్వవిద్యార్థులు జేఎన్‌టీయూ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి. వర్సిటీ లీజు, ఆస్తిపన్ను, రూ.800 కోట్ల అభివృద్ధి పనుల సమస్యలను పరిష్కరిస్తాం’ అని భట్టి పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ అంటే కేవలం ఉద్యోగం కోసమే కాకుండా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధనలకు, ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరించేలా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పలువురు జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ జీవీ నరసింహారెడ్డి, పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఐఏఎస్‌లు ఎం.గోపాల్‌రెడ్డి, ఎస్.విజయ్‌మోహన్, డాక్టర్ ఫణిరాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

Date : 22/11/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# విద్యాసాంకేతిక ఫ్రేమ్‌వర్క్ రూపొందించాలి

- ప్రభుత్వానికి కోర్ గ్రూపు సిఫారసు

ఈనాడు, హైదరాబాద్: విద్యాశాఖ నిపుణుల కమిటీతో విద్యా ప్రణాళికపై ఫ్రేమ్‌వర్క్ రూపొందిస్తున్నట్లు విద్యలో సాంకేతిక వినియోగంపై కూడా స్టేట్ ఎడ్యుటెక్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సంబంధిత కోర్ గ్రూపు ప్రభుత్వానికి సిఫారసు చేసింది. తెలంగాణ విద్యా విధానం(టెప్) రూపకల్పనలో భాగంగా 11 అంశాలపై కోర్ గ్రూపులను ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి ఛైర్మన్‌గా విద్యలో టెక్నాలజీ వినియోగంపై కోర్ గ్రూపును ఏర్పాటు చేశారు. ఆ కోర్ గ్రూపు రూపొందించిన సిఫారసుల నివేదికను మంగళవారం టెప్ ఛైర్మన్ కేశవరావుకు అందజేశారు. ఐటీ శాఖ పరిధిలోని టీశాట్‌తోపాటు ఎడ్యుటెక్ కంపెనీల సహకారం తీసుకొని విద్యార్థులను సాంకేతిక నిపుణులుగా మార్చాలని, ఫలితంగా 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మార్చడానికి వీలవుతుందని నివేదికలో అభిప్రాయపడినట్లు సమాచారం. మొత్తం 11 కోర్ గ్రూపుల నుంచి వచ్చిన నివేదికల్లోని సిఫారసుల ఆధారంగా తెలంగాణ విద్యా విధానాన్ని రూపొందిస్తారు. దాన్ని డిసెంబరు 8 లేదా 9 తేదీల్లో ప్రభుత్వం విడుదల చేయనుంది.

Date : 19/11/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

అంబేద్కర్ వర్సిటీలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ సంస్థ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి



# డిజిటల్ విశ్వవిద్యాలయంగా అంబేద్కర్ యూనివర్సిటీ

- ఈ వర్సిటీని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం: సీఎం రేవంత్ రెడ్డి
- ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు ఎంఓయూ
- కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్‌తో సీఎం సమక్షంలో ఒప్పందం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత మెరుగ్గా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. యూనివర్సిటీలను బలోపేతం చేయడంతోపాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్‌గా, డిజిటల్ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ(ఐడీఈఏ) ఏర్పాటుకు సంబంధించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (సీఓఎల్) సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. సీఓఎల్ అధ్యక్షుడు, సీఈఓ ప్రొఫెసర్ పీటర్ స్కాట్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పరస్పరం ఈ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో అంబేద్కర్ విశ్వవిద్యాలయం డిజిటల్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందనుంది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి ఐడీఈఏ అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు వీలు కలగనుంది. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# రాష్ట్రంలో మరో డీమ్డ్ వర్సిటీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో మరో డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏర్పాటైంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు డీమ్డ్ వర్సిటీలుండగా ఏడోది శంషాబాద్ సమీపం నందిగామ మండలంలోని కన్హా శాంతివనంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్‌నెస్ అకాడమీ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్(హరి) పేరిట పనిచేయనుంది. ప్రస్తుత విద్యా సంవత్సరం(2025-26)లో హరి నాలుగేళ్ల బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సులను ప్రారంభించింది. వచ్చే విద్యాసంవత్సరం ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్, ఫిలాసఫీ తదితర విభాగాలను ప్రారంభిస్తుంది.

Date : 19/11/2025 EditionName : GREATER HYDERABAD
PageNo :

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, ఆదివారం 30 నవంబర్ 2025

# తెలంగాణ యూనివర్సిటీలో దౌర్జన్యం

## దీక్షాదివస్ టెంట్ కూల్చి, ఫ్లెక్సీల చించివేత

## ఆందోళనకు దిగిన రాజారాంయాదవ్, నేతలు

కంఠేశ్వర్, నవంబర్ 29: నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలంలోని తెలంగాణ యూనివర్సిటీలో శనివారం తీవ్ర గందరగోళం నెలకొన్నది. దీక్షాదివస్‌లో భాగంగా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రాజారాం యాదవ్ తలపెట్టిన దీక్షా కార్యక్రమానికి అనుమతి ఇచ్చిన వర్సిటీ యాజమాన్యం.. ఆ తర్వాత పోలీసులతో కలిసి దౌర్జన్యంగా వ్యవహరించింది. యూనివర్సిటీ గేటు ఎదుట దీక్షాశిబిరం కోసం ఏర్పాటు చేసిన టెంట్ కూల్చివేసి, మైక్ తొలగించడమే కాకుండా ఫ్లెక్సీలు సైతం చించేశారు. దీంతో రాజారాం యాదవ్, విద్యార్థులు వర్సిటీ పరిపాలన భవనం ఎదుట బైఠాయించారు. దీక్షాదివస్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు యూనివర్సిటీ యాజమాన్యం మొదట అనుమతినిచ్చి, తర్వాత నిరాకరించడం వెనుక కాంగ్రెస్ పెద్దల హస్తం ఉందని మండిపడ్డారు. కేసీఆర్ 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటే, ఆనాటి ప్రభుత్వం ఖమ్మం జైలులో నిర్బంధించిందని, అయినప్పటికీ ఆయన ప్రాణాలకు తెగించి దీక్ష కొనసాగించడంతో డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని గుర్తుచేశారు. ఆనాటి ఉద్యమ చరిత్రను భవిష్యత్తు తరాలకు చెప్పడం కోసం ఏర్పాటు చేసుకున్న దీక్షా దివస్‌కు అనుమతినివ్వకపోవడం సిగ్గుచేటని ఎద్దేవాచేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఒత్తిడితో ఈ కార్యక్రమానికి అనుమతి ఇవ్వలేదని రాజారాంయాదవ్ ఆరోపించారు. ప్రభుత్వం ఎంతటి నిర్బంధాలు విధించినా విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వీసీ, రిజిస్ట్రార్ కార్యాలయంలో బైఠాయించారు.

## వీసీలను నియమించినా..

# ఈసీలను మరిచారు

- **విశ్వవిద్యాలయాల్లో కీలక నిర్ణయాలు పెండింగ్**
- **వర్సిటీల అభివృద్ధి, అకడమిక్ అంశాలపై ప్రభావం**

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ఉస్మానియా, పాలమూరు, మహాత్మాగాంధీ, జేఎన్‌టీయూ తదితర యూనివర్సిటీలకు నిరుడు వైస్‌చాన్సలర్లను నియమించిన ప్రభుత్వం.. పాలక మండళ్ల (ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్ల)ను మాత్రం ఇంకా నియమించలేదు. దీంతో దాదాపు 10 వర్సిటీలకు నిరుడు ఏప్రిల్ నుంచి పాలక మండళ్లు లేక పాలన కుంటుపడుతున్నది. వాటిలో పలు కీలక నిర్ణయాలు ఆగిపోతున్నాయి. నిధుల సమీకరణ జరుగక ఆయా వర్సిటీల అభివృద్ధికి విఘాతం కలగడంతోపాటు అడకమిక్ అంశాలపైనా తీవ్ర ప్రభావం పడుతున్నది. దీనిపై ప్రభుత్వ పెద్దలు, ఉన్నత విద్యాశాఖ అధికారులెవరూ నోరు మెదపడం లేదు. దీన్ని బట్టి కాంగ్రెస్ సర్కారుకు విశ్వవిద్యాలయాలు, వాటిలోని విద్యార్థుల బాగోగులు ఏమాత్రం పట్టడం లేదని స్పష్టమవుతున్నది.

**ఈసీల ప్రాముఖ్యత ఇదీ..**

వర్సిటీల అభివృద్ధికి సంబంధించిన కీలక నిర్ణయాలను తీసుకునేందుకు ప్రముఖ వ్యక్తులు, మేధావులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులను ఈసీ సభ్యులుగా నియమిస్తారు. వారి ఆధ్వర్యంలోనే కీలక నిర్ణయాలు, ఆమోదాలు జరుగుతాయి. వర్సిటీ బడ్జెట్, వార్షిక ఖాతాలను ఆమోదించేది, విచ్చలవిడి ఖర్చులను నియంత్రించేది ఈసీయే. ముఖ్య కార్యనిర్వహణ అధికారిలా పనిచేసే ఈసీ.. వర్సిటీల్లో కీలక నిర్ణయాల అమలుకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తుంది. విధానపరమైన అంశాలపై లోతుగా చర్చిస్తుంది. నియామకాల్లో కీలక పాత్ర పోషిస్తుంది. నాణ్యమైన విద్యా ప్రమాణాలు పాటించేలా చూస్తుంది. ఏమైనా పొరపాట్లు జరిగితే హెచ్చరిస్తుంది. తప్పు చేసిన వారిని శిక్షించే అధికారం కూడా ఈసీకి ఉంటుంది. ఈసీ ఆమోదం లేకుండా జరిగే నిర్ణయాలు చెల్లవు. ఒక వేళ్ల ముందుస్తుగా ఏ నిర్ణయాలు తీసుకున్నా వాటికి చట్టబద్ధత ఉండదు. ఆ నిర్ణయాలను తర్వాత ఏర్పాటైన ఈసీ సమావేశంలో ఆమోదింపజేసుకోవాలి.

వార్త, హైదరాబాద్, ఆదివారం 30, నవంబరు 2025

# కొత్త విద్యావిధానం రెడీ

## తెలంగాణ అస్తిత్వమే ప్రధానంగా ఎడ్యుకేషన్ పాలసీ!

## ఎన్ఇపి-2020లోని ప్రధానాంశాలు కొనసాగింపు

## 5+3+3+4 ఫార్ములాను కొనసాగించే అవకాశం

## ఒకటి కానున్న ఎస్ఎస్సి, ఇంటర్ బోర్డులు

## రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించనున్న కేశవరావు కమిటీ

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత రాష్ట్రానికి ప్రత్యేకంగా విద్యా విధానం ఉండాలని రేవంత్ రెడ్డి సర్కార్ భావించింది. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేకంగా విద్యా విధానం ఉండాలని భావించి తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ(టిఈపి)ని రూపొందించడానికి కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా కొనసాగుతున్న మాజీ ఎంపీ కే కేశవరావు ఛైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా విద్యా విధానం అంటూ ఉంటే అది భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని భావించిన రాష్ట్ర సర్కార్ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఏర్పడిన తరువాత పలువురు విద్యా వేత్తలతో సమావేశమైంది. కమిటీ సమావేశంలో మరో 10 సబ్‌కమిటీలను ఏర్పాటు చేసుకుంది. ఈ 10 సబ్‌కమిటీలు కూడా ఇప్పటికే పలుమార్లు సమావేశాలను నిర్వహించుకున్నాయి. వాటి మూలంగా రాష్ట్రంలో విద్యను పూర్తిచేసిన వారు ఎక్కువ శాతం ఉపాధి పొందేలా విద్యా విధానం ఉండేలా రూపొందించనున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా తెలంగాణ అస్థిత్వానికి ప్రాధాన్యత ఇచ్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండనున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతోపాటు తెలంగాణలోని కవులు, కళాకారులు, ఉద్యమకారుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే తెలంగాణ జిల్లాల్లో ఉన్న చరిత్రను ప్రతిబింభించేలాగా చరిత్ర పాఠాలు రూపొందించాలని భావిస్తున్నారు. వాటితోపాటు చారిత్రక నేపథ్యం ఉన్న వాటి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగా చార్మినార్ చరిత్ర, గోల్కొండకోట చరిత్ర, రాచకొండ గుట్టల చరిత్ర, వేయి స్థంబాల రామప్ప దేవాలయం చరిత్ర, కాకతీయుల గొలుసుకట్టు చెరువుల చరిత్ర తదితర వాటిని చేర్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

తెలగాణ రాష్ట్ర అస్తిత్వం ప్రతిబింభించేలాగా టిఈపిని రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ విద్యా విధానంతో ప్రపంచస్థాయిలో తెలంగాణ విద్యార్థులు పోటీపడేలాగా విధానం రూపకల్పన చేస్తున్నారు. డిగ్రీ కోర్సు పూర్తయిన తరువాత వారు ఉపాధి పొందేలాగా విద్యా విధానాన్ని రూపొందిస్తున్నారు. జాతీయ విద్యా విధానం-2020లో తెలగాణ రాష్ట్రానికి ఉపయోగపడే లాగా ఉన్న అంశాలను కొనసాగించనున్నారు. విద్యారంగం అటు కేంద్రంతోపాటు.. ఇటు రాష్ట్రాల్లోనూ ఉమ్మడిగా విద్యారంగం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం రూపొందించే విద్యా విధానంతోపాటు రాష్ట్రాలు కూడా తమకు అవసరమైన పాఠ్యాంశాలను కొనసాగించుకునే వెసులుబాటు ఉన్న నేపథ్యంలో తెలంగాణ అస్థిత్వాన్ని ప్రతిబింభించేలాగా టిఈపిని రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రపంచస్థాయి యూనివర్సిటీల్లోనూ తెలంగాణ విద్యార్థులు తమ ప్రతిభను చాటేలా ఎడ్యుకేషన్ పాలసీని రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ విద్యా విధానంలో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలో కొనసాగుతున్న ఇంటర్ బోర్డు, ఎస్ఎస్సి బోర్డులను కలిపి ఒకటే బోర్డుగా ఏర్పాటు చేస్తే కలిగే లాభాలను .. రెండు బోర్డులు ఏకమైతే ఉద్యోగులు, సిబ్బంది ఇబ్బందులను కమిటీ తన నివేదికలో పొందుపర్చనున్నట్టు తెలుస్తోంది. దేశంలో కేవలం 4, 5 రాష్ట్రాల్లో కేవలం ఒకటే బోర్డు కొనసాగుతుండటంతో పాటు ఒకటే బోర్డు ఉంటే కేంద్రం నుంచి సెంట్రల్ స్పాన్సర్ ప్రోగ్రామ్‌ల ద్వారా ఆర్థికసాయం అందే అవకాశం ఉంటుందని కమిటీ తన నివేదికలో పేర్కొనే అవకాశం ఉన్నట్టు తెలిసింది.

జాతీయ విద్యా విధానం(ఎన్ఈపి)- 2020 దేశంలో విద్యకు సంబంధించిన కొత్త విధానం. దానిని జూలై 29, 2020లో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ విధానం భారతదేశంలో ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అనేక మార్పులను తీసుకువస్తుంది, కొత్త విద్యా వ్యవస్థ నిర్మాణానికి 5+3+3+4 ఫార్ములాను అనుసరిస్తుంది. కొత్త విధానం మూలంగా విద్యార్థులను 5+3+3+4 అనే నాలుగు దశలలో విభజించనున్నారు. 5 సంవత్సరాలపాటు ఫౌండేషన్ దశగా, 3 సంవత్సరాలు ప్రిపరేటరీ దశగానూ, ఆ తరువాత 3 సంవత్సరాలు మిడిల్ దశగా తరువాతి 4 సంవత్సరాలను సెకండరీ దశగా విభజిస్తూ ఎన్ఈపిలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ(హెచ్ఆర్‌డి)గా ఉన్న శాఖ పేరును సైతం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖగా మార్చారు. కొత్త విద్యా విధానంలో సాంకేతికతను సమగ్రపరచనున్నారు. బోధన, అభ్యాసం, మూల్యాంకనంలో సాంకేతికతను ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తుంది. ఎన్ఈపీలో బహుళ భాషా విధానం అమలు కానుంది. విద్యార్థులపై ఏ ఒక్క భాషను రుద్దకుండా, బహుళ భాషా విధానాన్ని అనుసరించాలని ఈ విధానం సూచిస్తుంది. జాతీయ విద్యా విధానం ప్రధాన లక్ష్యాలుగా.. విద్యలో యాక్సెస్, ఈక్విటీ, నాణ్యత, స్థోమత, జవాబుదారీతనం వంటి అంశాలపై దృష్టి సారించనుంది. ఈ విధానంతో 2030 నాటికి భారతదేశ విద్యా వ్యవస్థను మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు కొనసాగిన "10 + 2" విద్యా నిర్మాణం స్థానంలో "5+3+3+4" విద్యా విధానాన్ని తీసుకొచ్చింది. పునాది దశను రెండు భాగాలుగా విభజించారు. 3 సంవత్సరాలపాటు ప్రీస్కూల్, అంగన్‌వాడీగా ఒక దశ కాగా.. తరువాత దశలో ప్రాథమిక పాఠశాలలో 1, 2 తరగతులు కొనసాగుతాయి. అంటే ప్రీప్రైమవరీ, ఎల్‌కేజీ, యూకేజీ ఒక దశ.. 1వ తరగతి 2వ తరగతి ఒక దశ. దీంతో 5 సంవత్సరాలు ముగిస్తుంది. ప్రీప్రైమరీ 3 సంవత్సరాల నుంచి ప్రారంభమయి 8 సంవత్సరాల వయస్సు పిల్లలకు వర్తిస్తుంది. తరువాతి 3 సంవత్సరాలు ప్రిపరేటరీ దశ.. ఇది 3 నుండి 5 తరగతుల వరకు. ఇది 8 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వయస్సు వరకు ఉంటుంది. ఇది క్రమంగా మాట్లాడటం, చదవడం, రాయడం, శారీరక విద్య, భాషలు, కళ, సైన్స్, గణితం వంటి విషయాలను పరిచయం చేస్తుంది. మూడవది కూడా 3 సంవత్సరాలు. దీనిని మధ్య దశ అంటారు. ఇది 6 నుండి 8 తరగతుల వరకు కొనసాగుతూ.. 11 నుండి 13 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు వర్తిస్తుంది. ఇది గణితం, శాస్త్రాలు, సాంఘిక శాస్త్రాలు, కళలు, మానవీయ శాస్త్రాలలో మరింత వియుక్త భావనలను విద్యార్థులకు పరిచయం చేస్తుంది.

చివరిది సెకండరీ దశ. ఇది 4 సంవత్సరాలు కొనసాగుతుంది. 9వ తరగతి నుండి 12వ తరగటి వరకు. అంటే 14 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వయస్సు వరకు. ఇది మళ్లీ రెండు భాగాలుగా విభజించబడింది. అందులో 9, 10 తరగతులు మొదటి దశగా ఉండగా, 11, 12 తరగతులు రెండవ దశగా కొనసాగించారు. ఈ 4 సంవత్సరాల అధ్యయనం క్రిటికల్ థింకింగ్‌తో పాటు మల్టీడిసిప్లినరీ స్టడీని పెంపొందించడానికి ఉద్దేశించబడింది. ఇక్కడే సబ్జెక్టుల బహుళ ఎంపికలు అందించబడతాయి. ఆ తరువాత ఉన్నత విద్యకు వెళతారు అంటే యూనివర్సిటీ స్థాయి విద్య అన్నమాట.

ఇది బహుళ నిష్క్రమణ ఎంపికలతో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లో 4సంవత్సరాల మల్టీడిసిప్లినరీ బ్యాచిలర్ డిగ్రీని ప్రతిపాదించింది. ఇవి వృత్తిపరమైన రంగాలను కలిగి ఉంటాయి. 1 సంవత్సరం అధ్యయనం పూర్తి చేసిన తర్వాత ఒక సర్టిఫికేట్, 2 సంవత్సరాల చదువు పూర్తయిన తర్వాత డిప్లొమా సర్టిఫికెట్, 3 సంవత్సరాల ప్రోగ్రామ్ పూర్తయిన తర్వాత బ్యాచిలర్ డిగ్రీ సర్టిఫికెట్, 4 సంవత్సరాల మల్టీడిసిప్లినరీ బ్యాచిలర్ డిగ్రీ (ప్రాధాన్య ఎంపిక) సర్టిఫికెట్ లను అందిస్తాయి. ఎంఫిల్ (మాస్టర్స్ ఆఫ్ ఫిలాసఫీ) కోర్సులు డిగ్రీ విద్యను పాశ్చాత్య నమూనాలలో ఎలా ఉందో దానితో సమలేఖనం చేయడానికి నిలిపివేయాలని నూతన జాతీయ విద్యా విధానం-2020లో ప్రతిపాదించారు.

వార్త, హైదరాబాద్, శనివారం 29, నవంబరు 2025

# ప్రైవేటు వర్సిటీలపై రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ ఉండాలి

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** దేశంలో ఏర్పాటైన ప్రైవేటు యూనివర్సిటీలపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ ఉండాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అన్నారు. ప్రైవేటు వయూనివర్సిటీలపై మూడు రోజుల క్రితం సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తున్నట్టు తెలిపారు. ప్రైవేటు, డీమ్డ్ టుబీ యూనివర్సిటీల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి అవసరం ఉంటుందని.. ఆ తరువాత నుంచి ఆయా యూనివర్సిటీలపై రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ లేకుండా పోతుందని.. కాబట్టి ఇకపై ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకి అనుమతి ఇవ్వడంతోపాటు.. ఏర్పాటు తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ అనేది ప్రైవేటు యూనివర్సిటీలపై ఉండాలన్నారు. ప్రైవేట్ యూనివర్శిటీల ఏర్పాటు, పరిపాలన, నిధులు, వాటిపై యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) పర్యవేక్షణపై దర్యాప్తు చేపట్టాలని సుప్రీంకోర్టు గురువారం ఆదేశించిన సంగతి తెలిసిందే. అన్ని ప్రైవేట్, ప్రభుత్వేతర, డీమ్డ్ టు బీ యూనివర్శిటీల స్థాపనకు దారితీసిన చట్టాలు, నిబంధనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివరాలను అందించాల్సిందిగా జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం కోరింది. ప్రైవేట్ యూనివర్శిటీలు లాభనష్టాలతో సంబంధం లేదు అనే ప్రాతిపదికన పనిచేస్తామనే హామీని నెరవేర్చడానికి తీసుకున్న చర్యలను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు.. ఇటు కేంద్రంతోపాటు రాష్ట్రాలు, యుజిసిని ఆదేశించిని విష[illegible]సిందే.

ఈనాడు

శనివారం నవంబరు 29, 2025

## ఉన్నత విద్యపై డ్యాష్‌బోర్డు

రాష్ట్రంలోని ఉన్నత విద్యకు సంబంధించి సమగ్ర వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా డ్యాష్‌బోర్డు రూపొందించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఈ మేరకు కసరత్తు ప్రారంభించింది. రాష్ట్రంలో పలు విశ్వవిద్యాలయాలు, వివిధ రకాల కోర్సులు, సీట్ల సంఖ్య, ప్రవేశాల సంఖ్య, విశ్వవిద్యాలయాలు, జిల్లాల వారీగా వివరాలను రియల్ టైమ్‌లో తెలుసుకునేలా...ఎప్పటికప్పుడు స్వయంగా అప్‌డేట్ అయ్యేలా డ్యాష్‌బోర్డును రూపొందిస్తున్నట్లు ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి తెలిపారు.

క్లుప్తంగా...

## ప్రైవేటు వర్సిటీలపై మాకే నియంత్రణ!

### యూజీసీని కోరనున్న రాష్ట్రం

సాక్షి, హైదరాబాద్: ప్రైవేటు, డీమ్డ్ యూనివర్సిటీలపై రాష్ట్రాలకు నియంత్రణాధికారం ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్‌కు లేఖ రాయబోతోంది. వర్సిటీల నియంత్రణ, నిర్వహణ, బోధన పద్ధతులపై సుప్రీం కోర్టు యూజీసీని వివరాలు కోరింది. ఈ నేపథ్యంలో యూజీసీ అన్ని రాష్ట్రాలకు అభిప్రాయాలు తెలపాలని కోరింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం తమకే నియంత్రణాధికారం ఉండాలని గతంలోనే కేంద్రానికి లేఖ రాసింది. యూజీసీ దృష్టికీ ఈ విషయాన్ని తీసుకెళ్లింది. రాష్ట్రంలో నడుపుతున్న కాలేజీలకు అవసరమైన రక్షణ, సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వాలకు తనిఖీ అధికారం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. తనిఖీలకు ప్రత్యేక యంత్రాంగాన్ని అనుమతించేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరింది. ఇదే విషయాన్ని మరోసారి యూజీసీ దృష్టికి తీసుకెళ్లబోతోంది.

# హైటెక్ హంగులు.. అంతర్జాతీయ ప్రమాణాలు



## సమూల మార్పుతోనే నంబర్ వన్ స్థానానికి రాష్ట్ర విద్యావ్యవస్థ

'తెలంగాణ ఉన్నత విద్య విజన్-2047'లో ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

నేడు సీఎం వద్ద పవర్ పాయింట్ ప్రజెంటేషన్

విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేందుకు ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఆహ్వానించాలి

అంతర్జాతీయ సాంకేతికతకు అనుగుణంగా కోర్సులు రీ డిజైన్ చేయాలి

ఉన్నత విద్యా మండలి చైర్మన్ సూచన

- సాక్షి, హైదరాబాద్

రాష్ట్ర విద్యా రంగాన్ని దేశంలో నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్ళేందుకు విద్యా వ్యవస్థను సమూలంగా మార్చాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి ప్రభుత్వానికి సూచించారు. హైటెక్ హంగులతో, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సంస్కరణలు ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. డిసెంబర్‌లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్‌ను దృష్టిలో ఉంచుకుని 'తెలంగాణ ఉన్నత విద్య విజన్-2047' డాక్యుమెంట్‌ను ఆయన రూపొందించారు. దీనిపై ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) క్రోడీకరణతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను శనివారం ముఖ్యమంత్రి వద్ద ఉంచనున్నారు. 'సాక్షి'కి ప్రత్యేకంగా అందుబాటులోకి వచ్చిన ఈ డాక్యుమెంట్‌లోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

### రూ.లక్ష కోట్ల పెట్టుబడి అవసరం

- విద్యా రంగం ప్రమాణాలు మెరుగుపర్చడానికి 2047 నాటికి రూ.లక్ష కోట్లు అవసరం. ప్రస్తుతం ప్రభుత్వం సుమారు రూ.21 వేల కోట్లు ఇస్తోంది. వచ్చే 20 ఏళ్ళూ ప్రతీ ఏటా రూ.5 వేల కోట్ల చొప్పున రూ.లక్ష కోట్ల నిధులు సమకూర్చాలి. అయితే ఈ మొత్తం ప్రభుత్వమే సమకూర్చడం సాధ్యం కాదు కాబట్టి ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఆహ్వానించాలి.
- నిధులను ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఎడ్యుకేషన్, అధ్యాపక శిక్షణ, పరిశోధన-ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ విద్య భాగస్వామ్యాలను విస్తరించేందుకు వినియోగించాలి. దీనివల్ల ఉన్నత విద్యలో సగటు ప్రవేశాల శాతం 38 నుంచి 20 ఏళ్ళల్లో 70 శాతానికి చేరే అవకాశం ఉంది.
- ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సిటీకి 300 నుంచి 500 ఎకరాలు మొదటి దశలోనే కేటాయించాలి. పీపీపీ మోడల్‌లో బహుళ విశ్వవిద్యాలయ నగరం ఏర్పాటు, భవిష్యత్ అవసరాల కోసం దీనిని వెయ్యి ఎకరాల వరకూ విస్తరించాలి.
- అంతర్జాతీయ పరిశోధన కేంద్రాలు, ఆవిష్కరణల హబ్‌లు, ఎడ్యూటెక్ కంపెనీలు, స్టార్టప్ యాక్సిలరేటర్లు అన్నీ ఒకే క్యాంపస్‌లో ఉండేలా చూడాలి.

### నైపుణ్య శిక్షణ పెంచాలి

- బీటెక్, డిగ్రీ, ఎంబీఏ ఇతర మేనేజ్‌మెంట్, సాంకేతిక కోర్సులను రీ డిజైన్ చేయాలి. అంతర్జాతీయ సాంకేతికతకు అనుగుణంగా వీటిని మార్చుకోవాలి. బీటెక్ చేసినా 80 శాతం మంది నైపుణ్యం సమస్యను ఎదుర్కొంటున్నారు. మౌలిక వసతులు, చదుకునే సమయంలో మంచి నైపుణ్య శిక్షణ పెంచే పారిశ్రామిక భాగస్వామ్యంతో ఈ సమస్యకు చెక్ పెట్టాలి.
- ఉద్యోగాలు సృష్టించే యువతను తయారు చేయాలంటే ముందుగా వారికి మౌలిక సదుపాయాలు, ఆధునిక టెక్నాలజీని సులభంగా అందుబాటులోకి తేవాలి. ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటులో ఈ తరహా ప్రయత్నాలు సాగాలి.
- బోధన సిబ్బందికి మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. ఐటీ రంగంలో ఉన్నతులైన వారిని శిక్షణకు, బోధనకు ఉపయోగించుకునే సరికొత్త వ్యవస్థను సృష్టించాల్సిన అవసరం ఉంది.

### ప్రభుత్వం విజయవంతం అయ్యేలా డాక్యుమెంట్



రాష్ట్రంలో వనరులున్నాయి. యువతలో చైతన్యం ఉంది. మారుతున్న సాంకేతికత అందుకుని, నైపుణ్యం పెంచుకోవడంలో మరింత కృషి జరగాలి. ప్రభుత్వమే వేల కోట్ల రూపాయలు వెచ్చించడం సాధ్యం కాదు. అందువల్ల పెట్టుబడులను ఆహ్వానించి, ప్రమాణాలు పెంచడం ద్వారా ప్రభుత్వం విజయవంతమయ్యే దిశగా విజన్-2047 డాక్యుమెంట్ తయారు చేశాం.

- ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, చైర్మన్, ఉన్నత విద్యా మండలి

Follow:
v6velugu
ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
28.11.2025
www.v6velugu.com



# ..స్టైల్‌లో మన చదువులు.. డిగ్రీతో పాటే నౌకరీ!

- లర్నింగ్ బై డూయింగ్.. వారంలో 2 రోజులు క్లాసులు.. 4 రోజులు ఇంటర్న్‌షిప్
- విజన్ 2047 డాక్యుమెంట్‌లో సర్కారు ప్రణాళిక

..ంగు: 'చదువు అంటే పుస్తకాలు
..చదువుతో పాటు పని కూడా నేర్చు
..చేతికి రాగానే జాబ్ చేసేందుకు
..దీ తెలంగాణ సర్కారు ఎడ్యుకేషన్
..అనుగుణంగానే తెలంగాణ విజన్
..ంట్‌లో ప్రణాళిక రెడీ చేసింది.
..మనీ మోడల్ చదువులు అమలు
..ంచింది. పారిశ్రామిక, సేవా
..వసరమో అదే నేర్పించేలా కొత్త వి
..భుత్వం శ్రీకారం చుట్టబోతోంది.
..మ్‌లో పాఠాలు ఎంత ముఖ్యమో..
..ముఖ్యం. అక్కడి డ్యూయల్ సిస్టమ్

ఆఫ్ అప్రెంటిస్‌షిప్ విధానాన్ని అడాప్ట్ చేసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇదే మోడల్‌ను అమలు చేయాలని డిసైడ్ అయింది. దీని ప్రకారం స్టూడెంట్లు వారంలో 3 నుంచి 4 రోజులు ఇండస్ట్రీలో పని (అప్రెంటిస్‌షిప్) చేసి మిగతా 2, 3 రోజులు మాత్రమే కాలేజీలో క్లాసులు వినాలి. తద్వారా చదువు అయిపోయేసరికి విద్యార్థులకు పనిలో అనుభవం కూడా రావలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఉదాహరణకు సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థి వారంలో నాలుగు రోజులు రోడ్లు, బిల్డింగులు, ప్రాజెక్టుల నిర్మాణ స్థలంలో పనిచేసి అనుభవం సాధిస్తాడు. సర్టిఫికెట్ చేతికి వచ్చేసరికే నౌకరీ కావాల్సిన స్కిల్స్ నేర్చుకుంటారని, ఇలాంటి వారికి స్థానికంగానే కాక విదేశాల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయని సర్కారు భావిస్తోంది. తొలుత 10 ఆక్యుపేషన్స్ (5 మ్యానుఫాక్చరింగ్ + 5 సర్వీసెస్) కంపెనీలను ఎంచుకొని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని యోచిస్తోంది. ఫిన్ లాండ్ మోడల్ లో భాగంగా జీవితంలో ఎప్పుడైనా పని నేర్చుకునే



విధానం అమలుపైనా నిర్ణయం తీసుకోనుంది.

**ఆధార్ లెక్కనే 'స్కిల్ ఐడీ'**

ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డులాగా ఒక 'స్కిల్ ఐడీ' ఇవ్వనున్నారు. దీన్ని ఆధార్ నంబర్‌తో లింక్ చేస్తారు. ఒక స్టూడెంట్ టెన్త్ పాసైనా, ఐటీఐ చేసినా, ఏదైనా చిన్న కోర్సు నేర్చుకున్నా.. ఆ వివరాలన్నీ ఈ ఐడీలో నిక్షిప్తం చేయనున్నారు. దీన్ని 'అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్' కు అనుసంధానం చేస్తారు. తద్వారా ఒక విద్యార్థి ఎక్కడ ఏ స్కిల్ నేర్చుకున్నా అది తన ఖాతాలో పాయింట్ల లెక్క యాడ్ అవుతుది.

**మాస్ యాక్సెస్ నుంచి మాస్ ఎక్సలెన్స్‌కు**

ఇప్పటిదాకా అందరికీ చదువు (మాస్ యాక్సెస్) అనే కాన్సెప్ట్ ఉంది. ఇక నుంచి అందరికీ క్వాలిటీ చదువు (మాస్ ఎక్సలెన్స్) అనే టార్గెట్‌తో విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నారు. రీయింబ..
మెంట్ స్థానంలో.. ఇన్‌కం కంటింజెంట్ ఫైనా..
సిస్టమ్ తెచ్చే ఆలోచనలో ఉన్నారు. అంటే ఉద్యో..
వచ్చి, సంపాదన మొదలుపెట్టాకే చదువు అప్పు ..
వెసులుబాటు కల్పించబోతున్నారు. ఈ విధానం ..
లియా, బ్రిటన్‌లో అమల్లో ఉంది. దీన్ని తెలంగాణ..
నూ అమలు చేయాలని భావిస్తున్నారు.

## హైదరాబాద్‌లో 'ఎడ్యు-సిటీ'

హైదరాబాద్‌ను చదువుల ఖిల్లాగా మార్చేందుకు సర్కారు కసరత్తు చేస్తోంది. ప్రత్యేకంగా సిటీని ఎడ్యు సిటీగా మార్చనున్నారు. దీన్ని రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కు అడ్డాగా తయారు చేయాలని సర్కారు ప్రణాళికలు రెడీ చేసింది. పెద్ద వర్సిటీలు, ఇండస్ట్రీలు, స్టార్టప్‌లు అన్నీ ఒకే దగ్గరకు తీసుకురానుంది. ప్రధానంగా డీప్-టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇక్కడ రీసెర్చ్ జరగనున్నది. ప్రపంచంలోనే టాప్ కంపెనీలు ఇక్కడికి వచ్చి మనోళ్లకు ట్రైనింగ్ ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నారు.

THURSDAY 27 NOVEMBER 2025 | THE HANS INDIA | HYDERABAD




# TGCHE observes Constitution Day for the first time

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) today marked a historic moment by observing Constitution Day for the first time on Wednesday. The event commemorated the adoption of the Constitution of India on 26 November 1949 and served as a reaffirmation of the nation's commitment to the democratic ideals enshrined in its Preamble.

Addressing the gathering, Prof. V. Balakista Reddy, Chairman of TGCHE, emphasised that Constitution Day is not merely a ceremonial occasion but a profound reminder of India's foundational valuesjustice, liberty, equality, and fraternity. Quoting Dr B. R. Ambedkar, he said, "The Constitution is not a mere lawyer's document; it is a vehicle of life, and its spirit is always the spirit of the age." He urged higher education institutions to play a proactive role in nurturing democratic values and responsible citizenship.

Prof. E. Purushotham, Vice-Chairman, and Prof. Sriram Venkatesh, Secretary of TGCHE, also addressed the gathering, highlighting the Constitution's role as the bedrock of India's legal and institutional framework. They called upon students, educators, and citizens to celebrate the day with pride and deepen their understanding of constitutional principles.

Staff and officials of the TGCHE took the collective pledge to uphold the spirit of the Preamble. The solemn reading of "We, the people of India, having solemnly resolved to constitute India into a Sovereign Socialist Secular Democratic Republic..." reaffirmed the Council's commitment to national values and constitutional integrity.

గురువారం | హైదరాబాద్
27.11.2025
www.v6velugu.com
వెలుగు

# వర్సిటీలు వ్యాల్యూస్ సెంటర్లుగా మారాలి

○ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్,వెలుగు:** రాజ్యాంగం మన జీవన విధానమని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి అన్నారు. బుధవారం మాసబ్ ట్యాంక్‌లోని కౌన్సిల్ ఆఫీసులో 'రాజ్యాంగ దినోత్సవం' వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం రాజ్యాంగ పీఠికలో ఉన్న గొప్ప విలువలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ లో నాన్ క్రెడిట్ కోర్సుగా 'రాజ్యాంగం' ఉందని.. దీన్ని క్రెడిట్ కోర్సుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

THE HINDU
Hyderabad
Tuesday, November 25, 2025
HYDERABAD

# University of Nottingham seeks tie-up with TG varsities

The University of Nottingham has expressed interest in collaborating with universities in Telangana for academic and research purposes as well as community-based initiatives, the Telangana Council of Higher Education said on Monday after hosting a delegation from the institution. Proposed areas of collaboration include capacity-building programmes, faculty development, joint research projects, student and faculty exchanges, and support for university incubators.

# University of Nottingham explores tie-up with Telangana universities

- HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) hosted a delegation from the University of Nottingham to explore academic and research collaborations with universities across the state. The delegation met Prof V Balakista Reddy, Chairman, TGCHE, on Monday and expressed keen interest in forging partnerships aimed at strengthening higher education and fostering international outreach.

Prof Reddy briefed the visitors on the series of innovative reforms introduced by TGCHE, including curriculum development, industry–academia interface, and student internship programmes, with a strong emphasis on the internationalisation of higher education. He recalled earlier interactions with universities from Germany, Australia and the USA, noting that Telangana is actively pursuing global collaborations to enhance academic excellence. Prof Sriram Venkatesh, Secretary, TGCHE, also participated in the deliberations.

The University of Nottingham delegation highlighted its interest in engaging with clusters of universities in Telangana for academic and research outreach, as well as community-based engagements. Prof. Reddy advised the team to establish a Centre of Excellence on Sustainable Development in alignment with the UN Sustainable Development Goals (SDGs). He also suggested setting up an Indian off-campus centre in Telangana to strengthen long-term collaboration.

The proposed areas of cooperation include capacity building programmes, faculty development initiatives, joint research projects, publications, patents, student and faculty exchanges, virtual immersion programmes and collaboration among university incubators. The University of Nottingham, a private institution, has around 35,000 students in the UK, 10,000 in China and 5,000 in Malaysia, with a strong focus on social sciences, engineering, medicine, and STEM education.



నవతెలంగాణ

మంగళవారం 25 నవంబర్ 2025

# ఉన్నత విద్యామండలిని సందర్శించిన

- నొట్టింగామ్ యూనివర్సిటీ ప్రతినిధులు



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

యుకెకు చెందిన నొట్టింగామ్ యూనివర్సిటీ ప్రతినిధులు సోమవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయాన్ని సందర్శించి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డితో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలతో కలిసి పని చేయాలనే ఆసక్తిని వారు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో తీసుకొస్తున్న సంస్కరణలను బాలకిష్టారెడ్డి వారికి వివరించారు. కరిక్యులంతో పాటు పరిశ్రమలు కోరుకుంటున్న నైపుణ్యం అందించేలా పలు మార్పులు చేసినట్టు ఆయన తెలిపారు. ఇంతకుముందే జర్మనీ, ఆస్ట్రేలియా, యుఎస్ఏ యూనివర్సిటీలతో కలిసి పని చేసేందుకు చర్చలు జరిపినట్టు చెప్పారు. సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టులు, పబ్లికేషన్స్, పేటెంట్స్, స్టూడెంట్స్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ తదితర విషయాలపై కలిసి పని చేసే అవకాశాలపై వారు చర్చించారు. తెలంగాణలో ఇండియన్ ఆఫ్ క్యాంపస్‌ను నెలకొల్పాలని ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి వారికి సూచించారు. ఉన్నత విద్యా మండలిని సందర్శించిన వారిలో ఆ యూనివర్సిటీ రీజినల్ పార్ట్నర్‌షిప్స్ మేనేజర్ ఆండ్రియా ఎల్లాన్స్, ఇంటర్నేషనల్ రిక్రూట్ మెంట్ మేనేజర్ ఇండియా విజయవాణి యల్లా ఉన్నారు. సమావేశంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ పాల్గొన్నారు.

మంగళవారం నవంబరు 25, 2025 ఈనాడు

## రాష్ట్ర వర్సిటీలతో ఒప్పందానికి నాటింగ్‌హామ్ వర్సిటీ ఆసక్తి

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో విద్య, పరిశోధనలపై ఒప్పందం కుదుర్చుకొని కలిసి పనిచేసేందుకు యూకేలోని నాటింగ్‌హామ్ వర్సిటీ ఆసక్తి చూపుతోంది. ఆ వర్సిటీ బృందం సోమవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయాన్ని సందర్శించి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డితో చర్చించింది. ఆచార్యులకు శిక్షణ, సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టులు చేపట్టడం, విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర మార్పిడి, ఇంక్యుబేటర్లను నెలకొల్పేందుకు సహకరించడం తదితర అంశాలపై చర్చించారు.

మంగళవారం | హైదరాబాద్
25.11.2025
www.v6velugu.com

వెలుగు

# తెలంగాణ వర్సిటీలతో కలిసి పనిచేస్తం

- టీజీసీహెచ్ఈ వినతిపై నాటింగ్‌హామ్ వర్సిటీ ఆసక్తి

**హైదరాబాద్, నవంబర్ 24:** రాష్ట్రంలోని వర్సిటీలతో యూకేలోని ప్రఖ్యాత నాటింగ్‌హామ్ యూనివర్సిటీ చేతులు కలపడానికి ఆసక్తి చూపుతోంది. సోమవారం ఆ యూనివర్సిటీ ప్రత్యేక ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్( టీజీసీహెచ్ఈ) చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్‌లను కలిసింది. వారికి రాష్ట్రంలో అమలవుతున్న కొత్త కరిక్యులమ్, ఇండస్ట్రీ ఇంటర్న్‌షిప్‌లు, విద్యా సంస్కరణల గురించి చైర్మన్ వివరించారు. యూకే, చైనా, మలేషియాల్లో ఇప్పటికే 50 వేల మంది విద్యార్థులు చదువుతున్న నాటింగ్‌హామ్ యూనివర్సిటీ.. ఇండియాలోనూ క్యాంపస్ పెట్టాలని, తెలంగాణ వర్సిటీలతో కలిసి రీసెర్చ్, అకడమిక్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆసక్తిగా ఉన్నట్లు యూకే బృందం సభ్యులు తెలిపారు. దాంతో చైర్మన్ బాలకిష్టారెడ్డి వారిని తెలంగాణలో క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరారు.

వార్త, హైదరాబాద్, మంగళవారం 25, నవంబరు 2025

# తెలంగాణ వర్సిటీలతో నాటింగ్‌హామ్ వర్సిటీ ఎంఓయు

## విద్యా, పరిశోధన కార్యకలాపాల కోసం ఒప్పందం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో లండన్‌కి చెందిన నాటింగ్‌హామ్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. విద్యా, పరిశోధన కార్యకలాపాల కోసం ఎంవోయూ చేసుకుంది. తెలంగాణ వర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకోవడానికి నాటింగ్‌హామ్ విశ్వవిద్యాలయం ప్రతినిధిబృందం సోమవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలికి వచ్చారు. నాటింగ్‌హామ్ యూనివర్సిటీ ప్రతినిధి బృందం ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టా రెడ్డిని కలిసి తెలంగాణ విశ్వవిద్యాలయాలతో సహకారంపై ఆసక్తిని వ్యక్తం చేశారు. పాఠ్యాంశాల అభివృద్ధి, పరిశ్రమ విద్యా ఇంటర్‌ఫేస్, విద్యార్థుల ఇంటర్న్‌షిప్ వంటి రంగాలలో ఉన్నతవిద్యా మండలి ప్రవేశపెట్టిన వినూత్న సంస్కరణల శ్రేణి గురించి బాలకిష్టా రెడ్డి ప్రతినిధి బృందానికి వివరించారు. ఉన్నత విద్యకి సంబంధించి అంతర్జాతీయీకరణకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వబడింది. తెలంగాణ విశ్వవిద్యాలయాలతో ఇలాంటి సహకారాలను అన్వేషించడంపై జర్మనీ, ఆస్ట్రేలియా, అమెరికా విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో గతంలో జరిగిన సంభాషణల గురించి ప్రస్తావించారు. ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ కూడా ఎంవోయు చర్చల్లో పాల్గొన్నారు. నాటింగ్‌హామ్ విశ్వవిద్యాలయం సమాజ ఆధారిత నిశ్చితార్థాలతో పాటు విద్యా, పరిశోధన కార్యకలాపాల కోసం తెలంగాణలోని యూనివర్సిటీలతో ఎంవోయూ చేసుకోవడానికి ఆసక్తిగా ఉంది. మారుతున్న సాంకేతికతతోపాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా భవిష్యత్ విద్య ఆవశ్యకతను బాలకిష్టారెడ్డి వివరించారు. ఎంవోయూలో భాగంగా సహకార ప్రణాళికలో సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు, అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం, ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు, ప్రచురణలు, పేటెంట్లు, విద్యార్థి, అధ్యాపక మార్పిడి, వర్చువల్ ఇమ్మర్షన్ కార్యక్రమాలు, విశ్వవిద్యాలయ ఇంక్యుబేటర్ల మధ్య సహకారం ఉన్నాయి. తెలంగాణలో తమ ఇండియన్ ఆఫ్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని బాలకిష్టారెడ్డి నాటింగ్‌హామ్ యూనివర్సిటీ ప్రతినిధులకు సూచించారు. నాటింగ్‌హామ్ విశ్వవిద్యాలయం యునైటెడ్ కింగ్‌డమ్‌లోని వారి క్యాంపస్‌లో దాదాపు 35,000 మంది విద్యార్థులు, చైనాలో 10,000 మంది విద్యార్థులు, మలేషియాలోని వారి క్యాంపస్‌లో 5000 మంది విద్యార్థులతో కొనసాగుతున్న ఒక ప్రైవేట్ విశ్వవిద్యాలయం. నాటింగ్‌హామ్ విశ్వవిద్యాలయ ప్రతినిధి బృందంలో గ్లోబల్ పార్టనర్‌షిప్స్ టీమ్ రీజినల్ పార్టనర్‌షిప్స్ మేనేజర్ ఆండ్రియా ఎల్లన్స్, ఇంటర్నేషనల్ పార్టనర్‌షిప్స్ కోసం అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగమణి బోరా, డాక్టర్ శ్రేయాంక్ నారాయణ గౌడ, ఇంటర్నేషనల్ రిక్రూట్‌మెంట్ మేనేజర్ ఇండియా, దక్షిణాసియా విజయవాణి యల్లా ఉన్నారు.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
మంగళవారం 25 నవంబర్ 2025
www.ntnews.com

# హైదరాబాద్‌లో ఆఫ్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయండి

- **నాటింగ్‌హామ్ వర్సిటీ బృందాన్ని కోరిన ఉన్నత విద్యామండలి**

హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో నాటింగ్‌హామ్ వర్సిటీ ఆఫ్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి వర్సిటీ ప్రతినిధి బృందానికి సూచించారు. ప్రత్యేకించి హైదరాబాద్‌లో ఆఫ్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పర్యటనలో ఉన్న వర్సిటీ ప్రతినిధి బృందం సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాయంలో భేటీ అయ్యింది. యూకే, చైనా, మలేషియాల్లో తమకు విద్యాసంస్థలు ఉన్నాయని వర్సిటీ ప్రతినిధులు చెప్పగా, హైదరాబాద్‌లోనూ ఆఫ్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

సోమవారం । 24 । నవంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# డిగ్రీ కోర్సులు మార్చాల్సిందే

**రీడిజైన్ దిశగా అడుగులు.. అకడమిక్ ఆడిట్ మొదలు**

- పనికొచ్చే కోర్సులేవి... తీసివేయాల్సినవేవి?
- వర్సిటీలకు లేఖలు రాయనున్న ఉన్నత విద్యామండలి
- ఇతర దేశాల నాణ్యతను పాటిద్దాం.. వచ్చే ఏడాది నుంచి భారీ మార్పులు



సాక్షి, హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల రీడిజైన్ మొదలైంది. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి ఈ దిశగా స్పీడ్ పెంచారు. అకడమిక్ ఆడిట్ చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అన్ని విశ్వవిద్యాలయాలకు డిగ్రీ కోర్సులపై సమగ్ర వివరాలు పంపాలని లేఖలు రాయబోతున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే కొత్త కోర్సులతోపాటు కొన్ని కోర్సులకు ఉద్వాసన పలికే అవకాశముందని మండలి వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయంగా డిగ్రీ కోర్సుల ద్వారా ఉపాధి లభించే విధంగా కొత్తదనాన్ని మేళవించే ప్రక్రియకు కసరత్తు జరుగుతోంది. సంప్రదాయ డిగ్రీ కోర్సులను రీడిజైన్ చేసి..ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్ సహా కొత్త అప్లికేషన్స్ పరిచయం చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికే ప్రతీ సబ్జెక్టులోనూ 20% మేర ఆధునిక సాంకేతిక చాప్టర్లకు రంగం సిద్ధం చేశారు. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికల ఆధారంగా సిలబస్ రూపకల్పనలో ఉన్నారు. త్వరలో కోర్సులపై సీఎం రేవంత్‌రెడ్డికి బాలకిష్టారెడ్డి నివేదిక ఇవ్వబోతున్నారు.

### సగం సీట్లు కూడా భర్తీ కావట్లేదు

డిగ్రీ కోర్సులకు అరకొర స్పందనే వస్తోంది. రాష్ట్రంలో 957 డిగ్రీ కాలేజీల్లో 4,36,947 సీట్లు అందుబాటులో ఉంటే, మూడు విడతల దోస్త్ కౌన్సెలింగ్ తర్వాత కూడా చేరిన విద్యార్థుల సంఖ్య 2.15 లక్షలే. ప్రతీ సంవత్సరం

మిగతా 2వ పేజీలో ▶

# డిగ్రీ కోర్సులు మార్చాల్సిందే

▶ మొదటి పేజీ తరువాయి

ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అన్ని దశల కౌన్సెలింగ్ పూర్తయ్యే నాటికి కొన్నేళ్లుగా గరిష్టంగా 2.20 లక్షల మంది మాత్రమే చేరుతున్నారు. ప్రైవేట్ కాలేజీల్లో చేరేవారి సంఖ్య 37 శాతం మించడం లేదు. గ్రామీణ ప్రాంత కాలేజీల్లో అతి తక్కువమంది చేరుతున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మెదక్ జిల్లాల్లో ఉన్న కాలేజీల్లో కొంతమేర సీట్లు భర్తీ అవుతున్నాయి. డిగ్రీ చదివే విద్యార్థులు పార్ట్ టైం పనిచేసుకునేందుకు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో అవకాశాలుంటున్నాయి. దీంతోపాటు డిగ్రీ తర్వాత ఉపాధి పొందే స్కిల్ కోర్సులు నేర్చుకునేందుకు రాజధాని వేదికగా మారింది. దీంతో గ్రామీణ ప్రాంత కాలేజీల్లో విద్యార్థుల చేరికలు పెద్దగా ఉండటం లేదు. ఒకవేళ డిగ్రీలో చేరాల్సి వస్తే ప్రభుత్వ కాలేజీలకే ప్రాధాన్యమిస్తున్నారు.

- ఇప్పటి వరకూ దోస్త్ ద్వారా ఎక్కువ మంది బీకాం కోర్సులోనే చేరారు. 1,41,590 మంది వివిధ కోర్సుల్లో చేరితే, ఇందులో అత్యధికంగా బీకాంలో 54,771 మంది చేరారు.
- ఆ తర్వాత బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో 27,059 మంది చేరారు. బీఏ కోర్సులో 60,414 సీట్లు ఉంటే, చేరిన విద్యార్థులు మాత్రం 19,104 మాత్రమే.
- ఇటీవల కాలంలో బీబీఏ కోర్సుకు కొంత ఆదరణ పెరిగింది. ఈ కోర్సులో 11,462 మంది చేరారు. సంప్రదాయ డిగ్రీ కోర్సులతోపాటు కంప్యూటర్ కాంబినేషన్ ఉన్న కోర్సులను మాత్రం విద్యార్థులు ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు.

### కొత్త కోర్సులుంటేనే అనుమతి

ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లోనూ కూడా సీట్ల కుదింపు చేపట్టాలనే ఆలోచన చేస్తున్నారు. మార్కెట్ అవసరాలు తీర్చే కొత్త కోర్సులు అందుబాటులోకి తెస్తేనే అనుమతులు ఇవ్వాలనే యోచనలో ఉన్నారు. అకడమిక్ ఆడిట్‌ను ఈ దిశగానే రూపొందిస్తున్నారు. కనీసం ఐదేళ్లుగా ఏఏ కోర్సుల్లో, ఏఏ కాలేజీల్లో ఎంతమంది చేరుతున్నారనే డేటా తీస్తున్నారు. విద్యార్థులు ఇష్టపడని కాలేజీలు, కోర్సులను ఎత్తివేయాలనే ఆలోచనలో ఉన్నారు. వీటిస్థానంలో టెక్నాలజీతో మిళితమైన కోర్సులను అందుబాటులోకి తేవాలని ప్రతిపాదిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఇప్పటికే డిగ్రీ కోర్సుల స్వభావం మారింది. డేటాసైన్స్ సహా పాలనాపరమైన మెళకువలు ఉండే కొత్త కోర్సుల కాంబినేషన్ తీసుకొచ్చారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కూడా ఈ దిశగా మార్పులు సూచించింది. ఫ్యాకల్టీ సమస్య ఉన్న కాలేజీలు ఆన్‌లైన్‌లో ఇతర విశ్వవిద్యాలయాల నుంచి అధ్యాపకుల సేవలు తీసుకోవాలని సూచించింది. రాష్ట్రంలోనూ ఈ దిశగా జరుగుతున్న కసరత్తుపై వచ్చే వారం స్పష్టత వస్తుంది.

### అకడమిక్ ఆడిట్ చేస్తాం

డిగ్రీ కోర్సులను పూర్తిగా మార్చబోతున్నాం. పారిశ్రామిక భాగస్వామ్యంతో స్కిల్ ఉండేలా, ఇతర దేశాల్లోనూ ఉపాధికి బాటలు వేసేలా వీటిని రూపొందించాలనే ఆలోచేన చేస్తున్నాం. కోర్సులు, సీట్ల పరిస్థితిపై అకడమిక్ ఆడిట్ చేపడుతున్నాం. అన్ని విశ్వవిద్యాలయాల సహకారం తీసుకుంటున్నాం. త్వరలోనే కొత్త విధానంపై స్పష్టత ఇస్తాం.

– ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి,
ఉన్నత విద్యామండలి చైర్మన్

# ఈవెనింగ్ బీటెక్‌కు మోకాలడ్డు

**వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోర్సులకు అనుమతి ఇవ్వని రాష్ట్ర సర్కార్**

- ఏఐసీటీఈ పర్మిషన్ ఉన్నా ససేమిరా
- బీటెక్, డిప్లొమా అడ్మిషన్లకు డిమాండ్
- ఈసీఐఎల్, డీఆర్‌డీవో సహా వివిధ సంస్థల ఉద్యోగులకు తప్పని నిరాశ



హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ):రాష్ట్రంలో ఈవెనింగ్ బీటెక్, డిప్లొమా కోర్సులకు రాష్ట్ర ప్రభుత్వం మోకాలడ్డుతున్నది. ఈ కోర్సుల నిర్వహణకు సాక్షాత్తు రాష్ట్ర సర్కారే అనుమతిని ఇవ్వడం లేదు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) పర్మిషన్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ససేమిరా అంటున్నది. ఉద్యోగాలు చేసే వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం బీటెక్, డిప్లొమా కోర్సుల్లో 30 సీట్ల చొప్పున నిర్వహించేందుకు ఏఐసీటీఈ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆయా కోర్సుల్లో చేరేందుకు వర్కింగ్ ప్రొఫెషనల్స్ నుంచి తీవ్ర డిమాండ్ ఉన్నది. ఇప్పుడు సర్కారు అనుమతిని నిరాకరించడంతో వారంతా తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ఆయా కోర్సుల్లో చేరేందుకు తొలి నుంచి ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతూ వచ్చారు. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఇంజినీర్లు చేరేందుకు ముందుకు రావడంతో ఆయా కోర్సుల్లో డిమాండ్ పెరిగింది. ఆ కోర్సుల నిర్వహణతో సర్కారు వచ్చిన నష్టమేమీ లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రభుత్వంపై ఆర్థికభారం పడేది కూడా లేదు. తాజాగా ఈ కోర్సుల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటో అర్థంకావడం లేదు. డీఆర్‌డీవో ఉద్యోగులు కొందరు ఇటీవలే ఓ కాలేజీలో అడ్మిషన్ కోసం వెళ్లగా, ఈ [illegible] సంవత్సరం తమకు అనుమతి లేదని చెప్పడంతో సదరు ఉద్యోగులు నిరాశతో వెనుదిరిగారు. ఈసీఐఎల్‌లో పనిచేస్తున్న 200 మంది వరకు ఉద్యోగులు ఇటీవలే సాంకేతిక విద్యామండలి అధికారులను కలిసి వర్కింగ్ ప్రొఫెషనల్స్ డిప్లొమాలో చేరే అవకాశం కల్పించాలని కోరారు. ఐటీఐ పూర్తిచేసిన తమకు డిప్లొమా కోర్సుల్లో చేరే అవకాశం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు.

### 12 కాలేజీలకు ఏఐసీటీఈ అనుమతి

ఈవెనింగ్ బీటెక్, డిప్లొమా కోర్సులకున్న డిమాండ్ నేపథ్యంలో అఖిల భారత సాంకేతిక విద్యామండలి 12 కాలేజీలకు అనుమతిని ఇచ్చింది. వాటిల్లో ఐదారు కాలేజీల్లోనే ఒకే బ్యాచ్ చొప్పున పర్మిషన్ వచ్చింది. కంప్యూటర్‌సైన్స్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - మెషిన్ లర్నింగ్, సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్ -ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ వంటి కోర్సుల్లో వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు ప్రవేశాలు కల్పించారు. కానీ ఇప్పుడు ఒక్క ఉస్మానియా యూనివర్సిటీలోనే ఈ కోర్సు నడుస్తున్నది. ఇతర ఏ కాలేజీకి సర్కారు అనుమతి ఇవ్వలేదు.

### వర్కింగ్ ప్రొఫెషనల్స్ అంటే..

ఉద్యోగం చేస్తూనే తమ వృత్తి నైపుణ్యాలను మెరుగు పర్చుకునేందుకు ఉన్నత విద్యాభ్యాసం చేసేవారినే వర్కింగ్ ప్రొఫెషనల్స్ అంటారు. డిప్లొమా పూర్తిచేసిన వారు బీటెక్ సెకండియర్‌లో, ఐటీఐ పూర్తిచేసిన వారు డిప్లొమా సెకండియర్ కోర్సులో నేరుగా ప్రవేశాలు పొందవచ్చు. అది కూడా ఇప్పటికే చేస్తున్న ఉద్యోగాన్ని వదిలిపెట్టకుండా, ఉద్యోగానికి ఇబ్బంది లేకుండా ఎంచక్కా సాయంత్రం పూట తరగతుల్లో చదువుకోవచ్చు. ఈ సీట్ల భర్తీకి ప్రత్యేకంగా ప్రవేశపరీక్షను నిర్వహిస్తారు. కనుక దీనిని ఈవెనింగ్ బీటెక్, ఈవెనింగ్ డిప్లొమా అని కూడా పిలుస్తారు. ఉద్యోగంలో స్థిరపడి పైచదువులు చదవలేకపోయిన వారికి ఈ కోర్సులు మంచి అవకాశం. గతంలో ఈవెనింగ్ బీఏ, ఈవెనింగ్ లా కోర్సులను నిర్వహించే వారు.. కాలక్రమేణా ఈ కోర్సులు రద్దయ్యాయి.

# కంప్యూటర్ సైన్స్, ఐటీదే హవా!

- ఈ కోర్సులతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండు
- తగ్గిన ఎంబీఏ ఎంప్లాయిబిలిటీ
- సరైన డిగ్రీతోపాటు సరైన నైపుణ్యాలు కూడా తప్పనిసరి
- ఇండియా స్కిల్స్ రిపోర్ట్‌లో వెల్లడి



న్యూఢిల్లీ: వచ్చే ఏడాదిలో ఉద్యోగావకాశాలనిచ్చే డిగ్రీల్లో ఎప్పటిలాగానే టెక్నాలజీ కోర్సులే ముందు వరుసలో ఉన్నాయి. ఉపాధిని ఇవ్వడంలో ఎంబీఏ స్థాయి తగ్గింది. కామర్స్, వొకేషనల్ డిగ్రీలు నెమ్మదిగా తమ స్థాయులను పెంచుకున్నాయి. డిజిటల్‌కు పెద్ద పీట వేస్తున్న ఆర్థిక వ్యవస్థలో యాజమాన్యాల ప్రాధాన్యాలు మారుతుండటానికి ఇది సంకేతం. ఈ వివరాలను ఇండియా స్కిల్స్ రిపోర్ట్, 2026 వెల్లడించింది. మన దేశంలో కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గ్రాడ్యుయేట్లు ఉద్యోగాలు పొందే అవకాశాలు అత్యధికంగా ఉన్నాయి. అయితే, నాన్ టెక్నికల్, వొకేషనల్ డిగ్రీలున్న వారు కూడా క్రమంగా నిలదొక్కుకుంటున్నారు. కృత్రిమ మేధ (ఏఐ), డాటా వేవ్ ఉద్యోగుల నియామకాలను ప్రోత్సహిస్తున్నాయి. పరిశ్రమలు ఏఐ, అడ్వాన్స్‌డ్ అనలటిక్స్, క్లౌడ్ టెక్నాలజీస్‌ను అమలు చేస్తున్నందు వల్ల సీఎస్, ఐటీ గ్రాడ్యుయేట్లకు డిమాండ్ ఉంది. కేవలం సంప్రదాయ కోడింగ్ చేయడం కాకుండా, ఇంజినీరింగ్ , డాటా ఇంజినీరింగ్‌లో పని చేయగలిగే గ్రాడ్యుయేట్లను కంపెనీలు కోరుకుంటున్నాయి. ఎంబీఏ గ్రాడ్యుయేట్లు ఉద్యోగాలు పొందే రేటు 2026లో 72.76 శాతానికి తగ్గింది, ఇది అంతకుముందు సంవత్సరాల్లో దాదాపు 78 శాతం వరకు ఉండేది. కంపెనీలు సాధారణ ఎంబీఏ కన్నా, ఇంజినీరింగ్ ప్లస్ మేనేజ్‌మెంట్ కాంబినేషన్స్ ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తున్నాయి.

### సరైన నైపుణ్యాలు తప్పనిసరి

ఆర్థిక, బీమా, సేల్స్, టెక్నాలజీ, ఆపరేషన్స్ వంటి అనేక రంగాలు వేగంగా విస్తరిస్తుండటంతో కామర్స్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగావకాశాలు మెరుగయ్యాయి. కామర్స్‌ను ఇక మంచి కెరీర్ మార్గంగా చూడవచ్చు. అదే విధంగా సైన్స్ గ్రాడ్యుయేట్స్ (నాన్ ఐటీ)కి 61 శాతం ఎంప్లాయబిలిటీ ఉంది. యాజమాన్యాలు నైపుణ్యం గల వారిని నియమించుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నాయని ఈ నివేదిక తెలిపింది. ఐటీఐ, పాలిటెక్నిక్ చదివిన వారికి ఉద్యోగావకాశాలు సుదూరంగా ఉంటాయని ఒకప్పుడు అనుకునేవారు. ఇప్పుడు మాత్రం వీరికి ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఎలక్ట్రికల్, మెకానికల్, ఆటోమోటివ్, ఆపరేషనల్ రోల్స్‌పై ఆధారపడే పరిశ్రమల్లో వీరికి ఉద్యోగాలు వస్తున్నాయి. సరైన డిగ్రీతోపాటు, సరైన నైపుణ్యాలు తప్పనిసరి అని ఈ నివేదిక స్పష్టం చేస్తున్నది.

| డిగ్రీ/స్ట్రీమ్ | ఎంప్లాయబిలిటీ రేట్ (2026) |
|---|---|
| కంప్యూటర్ సైన్స్ (సీఎస్) | 80 శాతం |
| ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) | 78 శాతం |
| బీఈ/బీటెక్ (ఇంజినీరింగ్) | 70.15 శాతం |
| ఎంబీఏ | 72.76 శాతం |
| కామర్స్ (బీకామ్/సిమిలర్) | 62.81 శాతం |
| సైన్స్ (నాన్ ఐటీ) | మైనస్ 61 శాతం |
| ఆర్ట్స్ (నాన్ టెక్నికల్) | మైనస్ 55.55 శాతం |
| ఐటీఐ (వొకేషనల్) | 45.95 శాతం |
| పాలిటెక్నిక్ (డిప్లొమా) | 32.92 శాతం |



హైదరాబాద్
ఆదివారం 23-11-2025
ఆంధ్రప్రభ

# విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

- నైపుణ్య మానవ వనరులను తీర్చిదిద్దుతాం
- జేఎన్‌టీయూ అలుమ్ని మీట్‌లో

మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: విద్యా వ్యవస్థలో సమూల మార్పు తేవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. శనివారం నిర్వహించిన 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్ 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ టెక్నాలజీస్‌లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేలా 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఏఐ'లో బెంచ్ మార్క్‌ను సెట్ చేసేలా అంతర్జాతీయ నిపుణుల భాగస్వామ్యంతో త్వరలోనే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్'ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు.

## ఎంత ఎదిగినా మూలాలను మరవొద్దు...

మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరిచిపోవద్దని, సమాజానికి తిరిగి ఇవ్వడం కృతజ్ఞతతో కూడిన బాధ్యత అని అన్నారు. మనం మన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రశ్నించే అవకాశాన్ని పొందగలమన్నారు. జేఎన్టీయూహెచ్‌లో ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఫండింగ్, రీసెర్చ్ క్లస్టర్స్, ఇంటర్నేషనల్ మెంటార్ షిప్ నెట్ వర్క్స్, గ్లోబల్ అల్యూమ్ని కౌన్సిల్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను కోరారు.

## యువ ఇంజినీర్ల ఆలోచన మారాలి

యువ ఇంజినీర్ల ఆలోచన విధానం మారాలని, ఉద్యోగార్థిగా కాకుండా పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని మార్గనిర్దేశం చేశారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా ప్రాక్టికల్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టీ.కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర రావు, రెక్టార్ డా.కె.విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# Alumni and academia to contribute to Telangana Rising 2047 vision

## JNTUH Global Alumni Meet 2025 highlights future vision

HANS NEWS SERVICE
HYDERABAD

THE JNTUH Global Alumni Meet 2025 was inaugurated at the JN Auditorium by Telangana's Minister for IT, Industries & Commerce, and Legislative Affairs, D Sridhar Babu, as part of the university's Diamond Jubilee celebrations.

Addressing the gathering, the Minister reflected on the emotional bond alumni share with their alma mater, describing the event as a return to the roots where "memory and aspiration meet again." He praised generations of alumni whose contributions transformed a modest college of the 1960s into a globally relevant institution. Today, JNTUH graduates are spread across continents, excelling in organizations such as ISRO, DRDO, international research labs, Fortune 500 companies, and start-ups. .

Highlighting the spirit of engineers as problem-solvers who "achieve the impossible," Sridhar Babu urged alumni to help shape the next decade. He proposed the creation of a Global Alumni Council to strengthen student innovation, research, and mentorship. He assured that the Telangana government would remain a true partner in the journey of educational institutions.

The Minister emphasised the urgency of re-skilling and upskilling students to meet the demands of emerging technologies, particularly AI.

He cited initiatives such as the Young India Skills University and modernization of ITIs with robotics and advanced technologies to bridge the academia–industry gap. He also invited alumni and academia to contribute to the Telangana Rising 2047 vision document, aimed at positioning Telangana as a global economic leader.

He congratulated organizers, awardees, and innovators, including 3D-photography expert Shiva Ramakrishna, and launched alumnus Phani Raj Kumar's book AI-Powered Supply Chains: Driving Efficiency and Innovation.

Prof. V Balakista Reddy, Chairman of TGCHE, congratulated the organisers for successfully conducting the two-day meet.

He described the 21st century as a Knowledge Revolution era, stressing the role of technology in achieving the goals of Telangana Rising 2047 and Vikasit Bharat 2047. He underlined India's global responsibility to supply competent human resources to the "techno- polar world" and called for Academic Social Responsibility (ASR), akin to CSR, urging institutions to give back to society.

Vice-Chancellor Dr T Kishen Kumar Reddy recalled stalwarts PV Narasimha Rao and A Madan Mohan, who laid the foundation for JNTUH.

He highlighted the need for entrepreneurship infrastructure to transform students into job providers and sought government support to address infrastructure deficits at constituent colleges.

Other speakers, including former IAS officer JRK Rao and alumnus I Ganapathi Reddy raised demands for Centres of Excellence and financial relief for JNTUH.

The inaugural session also saw participation from senior faculty, alumni leaders, and dignitaries, followed by events such as Startup Launchpad and Alumni Partnership and Progress Sessions.

# ఐటీఐల తరహాలో పాలిటెక్నిక్‌ల ఆధునికీకరణ

- అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చనున్న సర్కారు
- దార్శనిక పత్రంలో వెల్లడించే అవకాశం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఐటీఐల తరహాలోనే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను సైతం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లుగా మార్చాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. రాష్ట్రంలో 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలున్నాయి. వీటిని సైతం ఏటీసీలుగా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ప్రకటించారు. ఈ క్రమంలో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రతిపాదనలతో కూడిన దస్త్రాన్ని సర్కారుకు అందజేసింది. ప్రభుత్వం పరిశీలిస్తోందని.. త్వరలో ఆమోదం తెలపవచ్చని భావిస్తున్నారు. వచ్చే నెలలో విడుదల చేసే దార్శనిక పత్రం(విజన్ డాక్యుమెంట్)లో ఏటీసీల ప్రస్తావన కూడా ఉంటుందని సాంకేతిక విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నో ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన పరికరాలు ల్యాబ్‌లో ఉన్నందున వాటి స్థానంలో ఆధునికమైనవి సమకూరుస్తారు. అధ్యాపకులకు సైతం శిక్షణ ఇస్తారు. కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం, సిలబస్ మార్చడం లాంటి చర్యలు చేపడతారు. రెండేళ్ల క్రితమే సిలబస్ మార్చగా.. వచ్చే విద్యా సంవత్సరం(2026-27)లో మార్పు చేయనున్నారు.

సాక్షి
ఆదివారం । 23
। నవంబర్ । 2025

# విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలి

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

బాలానగర్: విద్యారంగంలో సమూల మార్పులు తేవాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జేఎన్టీయూహెచ్‌లో గ్లోబల్ అలుమ్ని మీట్-2025కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను వర్సిటీ ఆవరణలోకి రాగానే తన కాలేజీ రోజులు గుర్తుకు వచ్చాయని, ప్రతి ఒక్కరికి తాము చదువుకున్న కాలేజీకి వెళితే మంచి అనుభూతులు కలుగుతాయని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేలా ఎకో సిస్టంను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. యువ ఇంజనీర్లు ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా..నూతన ఆవిష్కరణల ద్వారా పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. జేఎన్‌టీయూ విద్యార్థులు దేశమంతా, ఖండాల్లో విస్తరించి ఉన్నారని అన్నారు. విద్యార్థులు సరికొత్త ఆవిష్కరణల ద్వారా సమాజానికి మార్గదర్శకులుగా మారాలన్నారు. 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్ కోసం విద్యావేత్తలు, పూర్వ విద్యార్థుల నుంచి సూచనలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 3డి ఫోటోగ్రఫీ నిపుణుడు శివరామకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయుహెచ్ వీసీ టి.కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు, రెక్టార్ కె.విజయ్‌కుమార్ రెడ్డి, అల్యూమ్ని డైరెక్టర్ భ్రమర తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ● ఆదివారం 23 నవంబరు 2025 ఆంధ్రజ్యోతి

# కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

- యూజీసీ పేస్కేల్ అమలు చేయాలి
- సర్కారుపై వీసీలు ఒత్తిడి తేవాలి
- త్వరలో సీఎం రేవంత్ రెడ్డికి విన్నవిస్తాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్
- కాంట్రాక్టు అధ్యాపకులపై సర్కారు సానుకూలం
- విద్యా కమిషన్ సభ్యులు పీఎల్ విశ్వేశ్వరరావు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

బర్కత్‌పుర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించి యూజీసీ పేస్కేల్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రొఫెసర్ జి.హరగోపాల్ విజ్ఞప్తి చేశారు. వారికి న్యాయం చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్ని విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లను కోరారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవిస్తామని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చెప్పారు. విద్యా రంగాన్ని గత బీఆర్ఎస్ సర్కారు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తే.. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొంత ప్రాముఖ్యతనిస్తోందన్నారు. కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించిన తర్వాత యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు. విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ అధ్యాపకులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ విషయమై ఉన్నత విద్యాశాఖకు తమ కమిషన్ నివేదిక కూడా సమర్పించిందని చెప్పారు. కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఎ.పరుశు రాం మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, 12 నెలల జీతం చెల్లించాలని, మహిళా అధ్యాపకులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవు కల్పించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, ట్రైకార్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్, జేఏసీ నాయకులు డాక్టర్ పాండయ్య, రాందాస్ నాయక్, డాక్టర్ శేఖర్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కవితాషిండే, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ ఓ.కృష్ణయ్య, డాక్టర్ సురేశ్, డాక్టర్ ఖాజామోహీనుద్దీన్, డాక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇక ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు

## యూజీసీ, ఏఐ[illegible] ఎన్‌సీటీఈ[illegible]రద్దు

**» రానున్న పార్లమెంటు సమావేశాల్లో బిల్లు**

న్యూఢిల్లీ, నవంబరు 22: ఉన్నత విద్యా రంగంలో సమూల మార్పులు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సమీకృత ఉన్నత విద్య నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయనుంది. డిసెంబరు ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న పది బిల్లుల్లో ఇందుకు సంబంధించిన బిల్లు కూడా ఉండనుంది. ఇంతవరకు ఉన్న యూజీసీ, ఏఐసీటీఈ, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ)లను రద్దు చేసి వాటి స్థానంలో భారత ఉన్నత విద్యా కమిషన్ (హెచ్‌ఈసీఐ)ని ఏర్పాటు చేయనుంది. ఇంతవరకు యూజీసీ నాన్ టెక్నికల్ విద్యా రంగాన్ని, ఏఐసీటీఈ సాంకేతిక విద్యా రంగాన్ని, ఎన్‌సీటీఈ ఉపాధ్యాయ విద్యారంగాన్ని చూసుకునేవి. ఇకపై ఈ మూడింటినీ హెచ్‌ఈసీఐ పర్యవేక్షించనుంది. వైద్య విద్య, న్యాయ విద్యలను మాత్రం దీని పరిధిలోకి తీసుకొని రాలేదు. హెచ్‌ఈసీఐకి మూడు ప్రధాన బాధ్యతలను ప్రభుత్వం అప్పగించనుంది. నియంత్రణ, అక్రిడిషన్, వృత్తి ప్రమాణాలను నెలకొల్పడం వంటి కర్తవ్యాలను నిర్వహించనుంది. నాలుగో కర్తవ్యమైన నిధులు సమకూర్చడం హెచ్‌ఈసీఐ పరిధిలో ఉండదు. దీనిని సంబంధిత మంత్రిత్వ శాఖలు చూసుకుంటాయి. సెక్యూరిటీస్ మార్కెట్‌కు సంబంధించిన చట్టాలను ఏకీకృతం చేసి సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్ బిల్లు (ఎస్ఎంసీ)ను కూడా కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. సెబీ యాక్ట్-1992, డిపాజిటర్స్ యాక్ట్-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్ రెగ్యులేషన్ యాక్ట్-1956లను సమ్మిళితం చేసి కొత్త కోడ్‌ను రూపొందించనుంది.

హైదరాబాద్, ఆదివారం 23 నవంబర్ 2025

నమస్తే తెలంగాణ

# విద్యా వ్యవస్థలో మార్పు తేవాలన్నదే సంకల్పం

## జేఎన్‌టీయూ గ్లోబల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ) : విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యాలున్న మానవ వనరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో స్కిల్లింగ్, రీస్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించామని తెలిపారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన జేఎన్‌టీయూ గ్లోబల్ అల్యుమ్ని మీట్-2025కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేఎన్‌టీయూలో ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ క్లస్టర్లు, ఇంటర్నేషనల్ మెంటార్‌షిప్ నెట్ వర్క్‌లు, గ్లోబల్ అల్యూమ్ని కౌన్సెల్ ఏర్పాటుకు ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పూర్వ విద్యార్థులను కోరారు. ఒక ఉద్యోగిగా కాకుండా, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి అని మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ టీ కిషన్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే వెంకటేశ్వర రావు, రెక్టార్ డాక్టర్ కే విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.




జేఎన్‌టీయూ వజ్రోత్సవాల సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు, జేఎన్‌టీయూ వీసీ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతిరెడ్డి, జాతీయ భద్రతా సలహా మండలి సభ్యుడు సతీష్‌రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ జేఆర్కే రావు

# ప్రపంచ ఆర్థికాభివృద్ధికి చోదకశక్తిగా జేఎన్‌టీయూ

## వర్సిటీ వజ్రోత్సవాల్లో ఉపముఖ్యమంత్రి భట్టి ఆకాంక్ష

ఈనాడు, హైదరాబాద్: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయా(జేఎన్‌టీయూ)న్ని ప్రపంచ ఆర్థికాభివృద్ధికి చోదకశక్తిగా మార్చేందుకు అందరం కృషి చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూ వజ్రోత్సవాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. సిలికాన్ వ్యాలీలోని ప్రతిభావంతుల్లో ఐఐటీయన్లు, జేఎన్‌టీయూ విద్యార్థులదే అగ్రస్థానమని, ఇస్రో నుంచి గూగుల్ వరకు, డీప్‌టెక్ నుంచి టెస్లా వరకు ప్రముఖ సంస్థల్లోనూ ఇక్కడ చదువుకున్న వారు పని చేస్తున్నారని పేర్కొన్నారు. '60 ఏళ్ల క్రితం నాగార్జునసాగర్ ఇంజినీరింగ్ కళాశాలగా ప్రారంభమైన జేఎన్‌టీయూ.. ఇప్పుడు దేశంలోనే తొలి సాంకేతిక విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందింది. విద్యార్థులు సెల్‌ఫోన్లను అదేపనిగా చూడకుండా.. పుస్తకాలు, ప్రయోగశాలలు, మెంటార్లతో ఎక్కువ సమయం గడపాలి. విద్య, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాల వంటి బలమైన పునాదుల ద్వారా తెలంగాణ 2047 వరకు గొప్ప ఆర్థిక వ్యవస్థగా మారనుంది. వచ్చే రెండేళ్లలో ప్రముఖ అంకుర సంస్థల హబ్‌గా మారనుంది. ఇందుకు జేఎన్‌టీయూ క్యాంపస్, అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు సిద్ధంగా ఉండాలి. దేశవిదేశాల్లో ఉంటున్న పూర్వవిద్యార్థులు జేఎన్‌టీయూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. వర్సిటీ లీజు, ఆస్తిపన్ను, రూ.800 కోట్ల అభివృద్ధి పనుల సమస్యలను పరిష్కరిస్తాం' అని భట్టి పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ అంటే కేవలం ఉద్యోగం కోసమే కాకుండా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధనలకు, ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరించేలా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పలువురు జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ జీవీ నరసింహారెడ్డి, పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఐఏఎస్‌లు ఎం.గోపాల్‌రెడ్డి, ఎస్.విజయ్‌మోహన్, డాక్టర్ ఫణిరాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం | హైదరాబాద్
22.11.2025
www.v6velugu.com
ప్రభాత వెలుగు

# సాంకేతిక విద్యాభివృద్ధిలో జేఎన్‌టీయూ టాప్

## ఇది మన జాతీయ సంపద: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- వర్సిటీ విస్తరణ, అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తుంది
- గోల్డెన్ జూబ్లీ, అలూమ్నిమీట్ వేడుకలు ప్రారంభం



**కూకట్‌పల్లి, వెలుగు:** ఆరు దశాబ్దాలుగా సాంకేతిక విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న జేఎన్‌టీయూ దేశానికే గర్వకారణమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. జాతీయ సంపద అయిన జేఎన్‌టీయూ విస్తరణ, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. శుక్రవారం జేఎన్‌టీయూలో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ, అలూమ్నిమీట్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో భట్టి మాట్లాడుతూ ప్రభుత్వ నూతన విద్యా విధానానికి అనుగుణంగా యూనివర్సిటీ మారుతుండటం అభినందనీయమన్నారు. తమ ప్రభుత్వం సాంకేతిక విద్యను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రావటానికి కృషి చేస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నలాజికల్ సెంటర్స్‌గా మార్చామని గుర్తు చేశారు. సాంకేతిక రంగంలో విద్య, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నామని ఆయన వివరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' పేరుతో రాష్ట్రాన్ని గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చటానికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో జేఎన్‌టీయూ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు గోల్డెన్ జూబ్లీ వేడుకల పైలాన్‌ను ఆవిష్కరించారు. జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కిషన్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధి కోసం పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని కోరారు. 80 ఎకరాల్లో విస్తరించి ఉన్న వర్సిటీకి ప్రాపర్టీ ట్యాక్స్ నుంచి, స్థలం లీజు బకాయిల నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వి.బాలకృష్ణారెడ్డి, జి.సతీశ్‌రెడ్డి, కె.విజయకుమార్, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ రిజిస్ట్రార్‌కు ధిక్కరణ నోటీసులు

## వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, వెలుగు:** హిందీ మహా విద్యాలయ అటానమస్, గుర్తింపు రద్దు వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో అడ్మిషన్‌ల నిమిత్తం అధికారిక వెబ్‌సైట్‌లో కాలేజీ పేరును చేర్చాలన్న ఆదేశాలను అమలు చేయకపోవడంపై ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్‌కు హైకోర్టు శుక్రవారం కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. తమ ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినందున ఎందుకు చర్యలు తీసుకోరాదో వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. తమ వివరణ వినకుండా అటామనస్ రద్దు చేయడంపై హిందీ మహావిద్యాలయ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టగా ఓయూ తరఫున న్యాయవాది ఎవరూ హాజరుకాకపోవడంతో రిజిస్ట్రార్ హాజరవ్వాలని ఆదేశించారు

# జేఎన్‌టీయూ.. జాతీయ ఆస్తి

## దేశాన్ని నడిపించే వ్యక్తుల సృష్టికర్త

### కాలేజీ వజ్రోత్సవ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### వర్సిటీకి భూమి లీజ్, ప్రాపర్టీ ట్యాక్స్ మినహాయింపు

### అభివృద్ధికి రూ.800 కోట్ల నిధులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): దేశాన్ని నడిపిస్తున్న ఎంతోమంది గొప్ప వ్యక్తులను సృష్టించిన జేఎన్‌టీయూను జాతీయ ఆస్తిగా పరిగణించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూలో జరిగిన కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 60 ఏళ్లలో లక్షలాదిమంది ఇంజనీర్లను, ఆవిష్కర్తలను, పరిపాలకులను తీర్చిదిద్దిన ఈ పవిత్ర స్థలంలో నిలబడి మాట్లాడటం.. తనకు అపూర్వమైన ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. సిలికాన్ వ్యాలీలో ఎవరైనా ఒకరాయి విసిరితే, అది తప్పకుండా ఒక జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థిపై పడుతుందని వర్సిటీ గొప్పతనాన్ని డిప్యూటీ సీఎం ప్రశంసించారు.

### గ్రోత్ ఇంజన్‌ను నడిపేది జేఎన్‌టీయూనే

తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్లో విద్య, నైపుణ్యాలు, ఉపాధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, తెలంగాణ గ్రోత్ ఇంజన్‌ను ముందుకు నడిపేది జేఎన్టీయూనే అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సాంకేతిక విశ్వవిద్యాలయాలు దేశ పురోగతికి ఇంజిన్లుగా మారాలని పండిట్ నెహ్రూ కలగన్నారని, ఆ క్రమంలోనే, 1965లో నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రారంభం కాగా, అదే కళాశాల 1972 నుంచి దేశంలో మొట్ట మొదటి సాంకేతిక



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జ్ఞాపికను అందిస్తున్న వర్సిటీ అధికారులు

### ఇస్రో నుంచి గూగుల్ వరకు..

ఇస్రో నుంచి గూగుల్ వరకు, డీఆర్‌డీవో నుంచి టెస్లా వరకు, పబ్లిక్ సెక్టార్ నాయకత్వం నుంచి డీప్-టెక్ స్టార్టప్‌ల వరకు భారతదేశాన్ని ముందుకు నడిపించిన తరాలను జేఎన్‌టీయూనే సృష్టించిందనీ డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. జేఎన్టీయూ పూర్వ విద్యార్థుల జాబితాను పరిశీలిస్తే ఒక హాల్-ఆఫ్-ఫేమ్ మాదిరిగా ఉందన్నారు. అరవై ఏళ్ల చరిత్ర కలిగిన జేఎన్‌టీయూ కాలేజీలో పురాతన భవనాల స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి రూ.800కోట్లు కావాలని వైస్‌చాన్స్‌లర్ కోరారని, తప్పకుండా నిధులను కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

మిగతా 6వ పేజీలో..

# జేఎన్‌టీయూ.. జాతీయ ఆస్తి

(5వ పేజీ తరువాయి)

విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందిందని చెప్పారు.

### మరో 60 ఏళ్లు మహోన్నతంగా జేఎన్‌టీయూ

మొదటి 60 సంవత్సరాల కంటే.. రానున్న 60 సంవత్సరాల పాటు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల మరింత మహోన్నతంగా అభివృద్ధి చెందాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అకాంక్షించారు. అంతకు మునుపు జేఎన్‌టీయూ సావనీర్‌ను డిప్యూటీ సీఎం, ఇతర అధితుల చేతులమీదుగా ఆవిష్కరించారు. అలాగే, ఉన్నతస్థానాలకు ఎదిగిన పూర్వ విద్యార్థులకు యంగ్ అచీవర్ అవార్డులను అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు జేఎన్‌టీయూ డైమండ్ జూబ్లీ పైలాన్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, సాంకేతిక విద్యా కమిషనర్ కృష్ణఆదిత్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ గణపతిరెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

### 19 మంది 'యంగ్ అచీవర్స్'

హైదరాబాద్ సిటీ, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): వివిధ రంగాల్లో ప్రతిభా పాటవాలను చూపిన 19 మంది పూర్వ విద్యార్థులను 'యంగ్ అచీవర్స్' అవార్డులకు జేఎన్‌టీయూ అలూమ్ని కమిటీ ఎంపిక చేసింది. వారికి యూనివర్సిటీ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్. అవార్డులను ప్రదానం చేశారు. యంగ్ అచీవర్స్ అవార్డు గ్రహీతల్లో రాంప్రసాద్ (క్లైమేట్ చేంజ్), ప్రతుల్‌రాజ్ మట్టా (క్రీడలు), శివరామకృష్ణ (కళలు), అనీస్ ఫాతిమా (ఎంటర్‌ప్రెన్యూర్), షిఫాలీ (రీసెర్చ్), పెద్ది చైతన్య (టెక్నాలజీ ఇన్నోవేషన్), సునీల్ కుమార్ (ఎంటర్‌ప్రెన్యూర్), రోసీసర్కార్ (అకడమిక్), శ్రీలత(రీసెర్చ్), శ్రీజారెడ్డి (ప్రజాసేవ), అట్లూరి రాంబాబు (ఎంటర్‌ప్రెన్యూర్), అనురుధ్ (కార్పొరేట్ లీడర్‌షిప్), శాంతి (టెక్నాలజీ ఇన్నోవేషన్), రిషీ మహేశ్వరీ (ఎంటర్‌ప్రెన్యూర్), రిషీజైన్ (రీసెర్చ్), వెంకన్న భానోత్ (అకడమిక్), తోట రాజశేఖర్ (ఎంటెర్‌ప్రెన్యూర్), నిశాంత్‌కుమార్ (సామాజిక సేవ), ఎం. ప్రణయ్ (కార్పొరేట్ లీడర్‌షిప్) తదితరులున్నారు. యంగ్ అచీవర్స్‌గా ఎంపికైన పూర్వ విద్యార్థులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.




అతిథులతో 'యంగ్ అచీవర్' అవార్డు గ్రహీతలు

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
21.11.2025
www.v6velugu.com

# ఇక ఆన్సర్ షీట్లూ.. 'ఏఐ' దిద్దేస్తది!

- వచ్చే ఏడాది నుంచి పైలట్ ప్రాజెక్టుగా పాలిటెక్నిక్‌లో అమలుకు నిర్ణయం
- ముందుగా రెండు సబ్జెక్టులతో ప్రయోగం
- ఏఐ దిద్దినంక.. మళ్లీ మాన్యువల్‌గా చెకింగ్

**హైదరాబాద్, వెలుగు:** టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు తెలంగాణ సర్కారు సిద్ధమవుతోంది. విద్యార్థులు రాసిన ఆన్సర్ షీట్లను లెక్చరర్లతోనే కాకుండా.. ఏఐ ద్వారా దిద్దించాలని డిసైడ్ అయింది. టెక్నాలజీని వాడుకుంటూ ఎగ్జామ్స్ వాల్యుయేషన్ ప్రక్రియను స్పీడప్ చేసేందుకు ప్లాన్ రెడీ చేసింది. తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని సబ్జెక్టుల్లో అమలు చేసి.. దశల వారీగా అన్ని సబ్జెక్టులకు అమలు చేయాలని టెక్నికల్ ఎడ్యుకేషన్ భావిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 115 పాలిటెక్నిక్ కాలేజీలు ఉండగా.. వీటిలో దాదాపు 67 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పటికే పాలిటెక్నిక్ పరీక్షల్లో పలు సబ్జెక్టుల్లో ఓపెన్ బుక్ సిస్టమ్ అమలు చేస్తుండగా, తాజాగా ఏఐతో ఆన్సర్ షీట్లను వాల్యుయేషన్ చేయించాలని నిర్ణయించారు. రెండేండ్ల కిందే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభం కాగా.. ప్రస్తుతం తుది దశకు చేరినట్టు తెలుస్తోంది. ఒకేసారి అన్ని సబ్జెక్టులకు కాకుండా తొలుత రెండు సబ్జెక్టుల్లో అమలు చేయాలని స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్బీటెట్) అధికారులు నిర్ణయించారు. వచ్చే అకాడమిక్ ఇయర్‌లో ప్రయోగాత్మకంగా ఏఐ వాల్యుయేషన్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు.

**డబుల్ వాల్యువేషన్ కూడా ఉంటది..**

ప్రస్తుతం ఆన్సర్ షీట్ల వాల్యుయేషన్ ప్రక్రియ లెక్చరర్లతో కొనసాగుతోంది. కొన్నిసార్లు అనుకున్న టైమ్‌కి ఆన్సర్ షీట్లను దిద్దడం ఇబ్బందికరంగా మారుతోంది. ఈ క్రమంలోనే అధికారులు ఆన్‌లైన్ వాల్యుయేషన్ ఆలోచన చేశారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ ద్వారా చేపట్టే వాల్యుయేషన్ ప్రక్రియను.. మళ్లీ మాన్యువల్ గాను లెక్చరర్లతో దిద్దించనున్నారు.

**చేతి రాతల సవాల్..**

మరోవైపు, విద్యార్థుల హ్యాండ్ రైటింగ్ ఒక్కొక్కరిది ఒక్కోలా ఉంటుంది. దీంతో కొన్ని చేతి రాతలను ఏఐ గుర్తుపట్టడంలో ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. అందుకే ఎలాంటి తప్పులు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి

# నేటినుంచి జేఎన్‌టీయూ వజ్రోత్సవాలు

## పైలాన్‌ను ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): అరవై ఏళ్ల చరిత్ర కలిగిన జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అందంగా ముస్తాబవుతోంది. కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేలా వర్సిటీ ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ప్రారంభమయ్యే ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్నారు. డైమండ్ జూబ్లీ వేడుకలకు గుర్తింపుగా క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన పైలాన్‌ను సీఎం ఆవిష్కరించనున్నారు. వేడుకల్లో భాగంగా శనివారం గ్లోబల్ అలూమ్ని మీట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఉన్న జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థులు సుమారు 400మంది ఇప్పటికే నగరానికి చేరుకున్నారని ప్రిన్సిపాల్ జి.వి.నర్సింహారెడ్డి తెలిపారు. సీఎం రాక నేపథ్యంలో జేఎన్‌టీయూ ఆడిటోరియం వద్ద ఏర్పాట్లను వర్సిటీ వైస్‌చాన్స్‌లర్ కిషన్‌కుమార్ రెడ్డి, రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్ పర్యవేక్షించారు.



తుది మెరుగులు దిద్దుకుంటున్న డైమండ్ జూబ్లీ పైలాన్

### జేఎన్‌టీయూ కళాశాల అరవైయ్యేళ్ల ప్రస్తానమిదీ..

- 1965-మూడు (సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్) బ్రాంచ్‌లతో నాగార్జున ఇంజినీరింగ్ కళాశాల ఆవిర్భావం
- 1972-జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌గా కొత్తగా ఏర్పడిన యూనివర్సిటీలో విలీనం
- 1973-బీటెక్‌లో ,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, 1984లో కంప్యూటర్ సైన్స్ కోర్సులు ప్రారంభం
- 1984-దూరవిద్యలో ప్రారంభించిన బీటెక్ కోర్సులు 2009వరకు కొనసాగింపు
- 1989-డిప్లొమో విద్యార్థులకు పార్ట్‌టైమ్ బీటెక్ కోర్సులు, 1996నుంచి ఎంటెక్ ఫుల్‌టైమ్ కోర్సులు
- 2000-ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ)మంజూరు
- 2001-కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు అటానమస్ హోదా, 2022లో అటానమస్ హోదా రద్దు
- 2010-స్వీడన్ బీటీహెచ్ యూనివర్సిటీతో ఎంఓయూ కోర్సులు
- 2015-గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు
- 2024-కళాశాలలో ఐఎస్‌టీ, ఎస్ఐటీ విలీనం
- 2025-డైమండ్ జూబ్లీ ఉత్సవాలు

మన తెలంగాణ
శనివారం 22, నవంబర్ 2025

# తెలంగాణ గ్లోబల్ గ్రోత్ ఇంజన్ కావాలి

• 2047 తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌లో విద్య, స్కిల్స్, ఉపాధి రంగాలకు పెద్దపీట • దేశాన్ని ముందుకు నడిపించిన వ్యక్తులను సృష్టించింది జెఎన్‌టియు • స్టార్టప్‌లకు కేంద్రంగా తెలంగాణ సిద్ధం • జెఎన్‌టియు డైమండ్ జూబ్లీ వేడుకల ప్రారంభ సభలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క




**మన తెలంగాణ** / హైదరాబాద్ : తెలంగాణ గ్లోబల్ గ్రోత్ ఇంజన్ కావాలని, ఆ ఇంజన్‌ను ముందుకు నడిపేది జెఎన్‌టియు అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్లో విద్య, నైపుణ్యాలు, ఉపాధికి పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. శుక్రవారం జెఎన్‌టియు డైమండ్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సావనీర్ ను ఆవిష్కరించి పూర్వ విద్యార్థులను సన్మానించిన అనంతరం ప్రసంగించారు. గత అరవై ఏళ్లలో లక్షలాది ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, పరిపాలకులు, స్వప్నదృష్టులను తీర్చిదిద్దిన ఈ పవిత్ర స్థలంలో నిలబడి మాట్లాడటం ఒక అపూర్వమైన ఆనందం అని డిప్యూటీ సీఎం అన్నారు. జెఎన్‌టియు సంస్థకు భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరు ఉండడం ఎంతో సార్థకమైందన్నారు. భారత భవిష్యత్తు విజ్ఞానం, ఆధునిక సంస్థలు, యువత ధైర్యంపై నిర్మితమవుతుందని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వసించారని తెలిపారు. సాంకేతిక విశ్వ విద్యాలయాలు దేశ పురోగతికి ఇంజిన్‌గా మారాలని ఆయన కలగన్నారన్నారు. 1965లో నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కాలేజ్‌గా ప్రారంభమై 1972లో దేశ మొదటి సాంకేతిక విశ్వవిద్యాలయంగా ఎదిగి నేడు 100 ఎకరాల కూకట్‌పల్లి క్యాంపస్‌గా జెఎన్‌టియు ప్రపంచ ఖ్యాతిని పొందిందన్నారు. ఇస్రో నుండి గూగుల్ వరకు, డిఆర్‌డిఓ నుండి టెస్లా వరకు, పబ్లిక్ సెక్టార్ నాయకత్వం నుండి డీప్‌టెక్ స్టార్టప్‌ల వరకు జెఎన్‌టియు భారతదేశాన్ని ముందుకు నడిపించిన తరాలను సృష్టించిందని డిప్యూటీ సీఎం వివరించారు. జెఎన్‌టియు ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని, ఒక జాతీయ ఆస్తి అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ప్రస్తుతం 215 కాలేజీలు, 3.5 లక్షల విద్యార్థులు జెఎన్‌టియు కుటుంబంలో భాగమవడం దాని ప్రభావం, వ్యాప్తిని తెలియచేస్తుందన్నారు.

## విద్యా రంగ పునర్నిర్మాణం చేస్తున్నాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగ పునర్నిర్మాణం జరుగుతోందని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ పరీక్షలో నమ్మకాన్ని, పారదర్శకతను, గౌరవాన్ని పునరుద్ధరించామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. ఐటిఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, ఇండస్ట్రీ 4.0 యుగానికి యువతను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. 65 ఐటిఐలను ఇప్పటికే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని, రాష్ట్రంలో మొత్తం 104 ఐటిఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. జెఎన్‌టియుకు సరి సమానంగా భారత్ స్కిల్ యూనివర్సిటీని నిర్మిస్తున్నామని, విద్య ఖర్చు కాదని, అది భవిష్యత్తు మీద పెట్టుబడి అన్నారు. జెఎన్‌టియు న్యాయమైన సమస్యలైన భూమి లీజు సమస్య పరిష్కారం, రెంట్, ప్రాపర్టీ ట్యాక్స్ మినహాయింపు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పునరుద్ధరణకు రూ.800 కోట్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందన్నారు.

## ప్లేస్‌మెంట్లు...ప్యాకేజీలు ముఖ్యం

2027 నాటికి భారతదేశంలో 1000కి పైగా యూనికోర్న్ స్టార్టప్‌లు ఎదగనున్నాయని, తెలంగాణ రాష్ట్రం ఈ విప్లవానికి ప్రధాన కేంద్రంగా మారడానికి సిద్ధమైందని తెలిపారు. జెఎన్‌టియులో ఇప్పటికే రోల్ మోడల్స్ ఉన్నారని, జాతీయ గుర్తింపు పొందిన ఆర్. నితిన్ వంటి స్టార్టప్ నాయకులు అని, ఇలాంటి కథలు మరిన్ని జెఎన్‌టియు నుంచి రావాలని ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, పుస్తకాలు, ల్యాబ్‌లు, మెంటర్‌లు, అవకాశాలకు దగ్గరగా ఉండాలని ప్రస్తుత విద్యార్థులకు ప్రేమ పూర్వక సలహా ఇస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కరికులం రిఫార్మ్, ఇంటర్న్‌షిప్‌లు, ఇండస్ట్రీ భాగస్వామ్యం, అభ్యాసం మరింత బలపడాలన్నారు. రాష్ట్రాన్ని నిర్మించడంలో, ఈ దేశాన్ని సేవించడంలో ముందుండే ఒక గొప్ప సంస్థను నిర్మించినందుకు అధ్యాపక వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కెకె, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, వర్సిటీ రెక్టార్ విజయ్ కుమార్, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ | శుక్రవారం 21 నవంబర్ 2025
FRIDAY, NOVEMBER 21, 2025

### జాతీయ విద్యావిధానం ప్రాధాన్యం

# తెలుసుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 20: నూతన జాతీయ విద్యావిధానం 2020 (ఎన్ఈపీ-2020) ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని యూజీసీ మాజీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ జగదీశ్‌కుమార్ సూచించారు. దానిని ఏ విధంగా ఆచరణలోకి తీసుకురావాలో వివరించారు. అఖిల భారతీయ రాష్ట్రీయ్ శైక్షిక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎమ్), వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఐఐసీటీ ఆడిటోరియంలో ఎన్ఈపీ 2020: ఇంప్లిమెంట్, మెజర్, ఇంప్రూవ్'అనే అంశంపై జాతీయ సదస్సును గురువారం నిర్వహించారు.

ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జగదీశ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఈపీ అమలులోకి వచ్చిన తరువాత పరిస్థితి ఎలా ఉందో సోదాహరణంగా వివరించారు. భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఏబీఆర్ఎస్ఎం జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి గుంతా లక్ష్మణ్, వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్ కన్వీనర్ డాక్టర్ కృష్ణారెడ్డి, ప్రొఫెసర్ యాదయ్య, ప్రొఫెసర్ కిషన్, ప్రొఫెసర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత
వెలుగు
గురువారం | హైదరాబాద్
20.11.2025
www.v6velugu.com



# యూనివర్సిటీలకు ఫారిన్ లుక్

## తొలుత మోడల్ వర్సిటీలుగా ఓయూ, జేఎన్టీయూ

- వాటిలో ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫోర్డ్ రేంజ్ ఫెసిలిటీస్
- ఒక్కో వర్సిటీకి మూడేండ్లలో రూ.200 కోట్లు
- కేజీ టు పీజీ.. అన్నీ ఇక 'ఎకో ఫ్రెండ్లీ' క్యాంపస్‌లే..
- రూమ్‌లో ముగ్గురే స్టూడెంట్లు.. హాస్టళ్లలో వాషింగ్ మెషీన్లు
- తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ 2025–47లో కీలక ప్రతిపాదనలు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని సర్కారు యూనివర్సిటీల రూపురేఖలు త్వరలోనే మారనున్నాయి. తొలుత ఉస్మానియా, జేఎన్టీయూలను 'మోడల్ వర్సిటీలు'గా ఎంపిక చేసి, స్టాన్‌ఫోర్డ్, కేంబ్రిడ్జ్ వర్సిటీల రేంజ్‌లో డెవలప్ చేయనున్నారు. మరోపక్క బట్టి చదువులకు స్వస్తి పలికి.. బ్రెయిన్ కు పదును పెట్టేలా కొత్త విద్యావిధానం రెడీ చేస్తున్నారు. రాష్ట్రంలోని కేజీ నుంచి పీజీ దాకా వసతులు, చదువు చెప్పే పద్ధతులను పూర్తిగా మార్చాలని సర్కారు డిసైడ్ అయింది. ఇందులో భాగంగా 'తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ 2025-2047'లో భాగంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ జోయస్ లర్నింగ్ ఎన్విరాన్మెంట్ కోర్ కమిటీ డ్రాఫ్ట్ ను రూపొందించింది. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా వర్సిటీల్లో వసతులు కల్పించాలని డిసైడ్ అయింది. ముందుగా జేఎన్టీయూ, ఓయూల్లో 'యూనివర్సిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మోడ్రనైజేషన్ ఫండ్' కింద ఒక్కో వర్సిటీకి మూడేండ్లలో రూ.200 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. ఇకపై వర్సిటీలన్నీ 'క్లోజ్డ్ క్యాంపస్'లుగా మార్చనున్నారు. తద్వారా వర్సిటీల్లో బయటివాళ్ల పెత్తనం లేకుండా స్టూడెంట్లకు సేఫ్టీ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. ఇక నుంచి కొత్తగా వచ్చే వర్సిటీలకు కనీసం 100 ఎకరాల స్థలం ఉండాల్సిందేనని రూల్ పెట్టనున్నారు. స్టూడెంట్స్ కోసం కట్టే బిల్డింగులు కనీసం 150 ఏండ్లు చెక్కు చెదరకుండా ఉండేలా హైక్వాలిటీతో కట్టేలా చర్యలు చేపట్టనున్నారు. క్యాంపస్‌లలో సోలార్ పవర్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ఉండనున్నది. 2040 నాటికి కాలుష్య రహిత (నెట్ జీరో) క్యాంపస్ లుగా మార్చేలా ప్లాన్ రెడీ చేశారు.

**బట్టీ చదువులు బంద్**

కొత్త విద్యా విధానంలో ఇప్పటిదాకా ఉన్న బట్టీ చదువులకు ఫుల్ స్టాప్ పెట్టి, క్రియేటివిటీకి, స్కిల్స్‌కు పెద్దపీట వేయనున్నారు. ఎల్ అండ్ టీ రిపోర్ట్ ప్రకారం.. 2026 నాటికి దేశంలో 80 లక్షల మంది స్కిల్డ్ వర్కర్ల కొరత రాబోతున్నది. అందుకే డిగ్రీలు చేతికిచ్చే పట్టాలు కాకుండా.. బతుకును చూపించే చదువులు ఉండాలని ఈ పాలసీ స్పష్టం చేసింది. దీనికిగానూ కేజీ నుంచి పీజీ దాకా స్టూడెంట్స్ హ్యాపీగా, ఎంజాయ్ చేస్తూ నేర్చుకునేలా సిస్టమ్ మారాలని ప్రతిపాదించారు. వర్సిటీల్లో పనిచేసే స్టాఫ్, ఫ్యాకల్టీ పిల్లలను చూసుకునేందుకు క్యాంపస్‌ల్లోనే 'చైల్డ్ కేర్ సెంటర్స్' పెట్టనున్నారు.

**హాస్టల్ రూములో ముగ్గురే..**

రాబోయే కొత్త విద్యావిధానంతో హాస్టల్ స్టూడెంట్ల కష్టాలకు ఇక చెక్ పడనున్నది. ఒక గదిలో ముగ్గురు స్టూడెంట్లకే పర్మిషన్ ఉండనున్నది. హాస్టళ్లలో స్టీమ్ కుకింగ్ సిస్టమ్స్, వాషింగ్ మిషన్లు, హైజీనిక్ టాయిలెట్లు ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. ఇక, చదువుతో పాటు ఫిట్‌నెస్ కోసం క్యాంపస్‌లలో స్విమ్మింగ్ పూల్స్, ఇండోర్ స్టేడియంలు, యోగా సెంటర్లు, యాంఫీ థియేటర్లు కట్టాలని పాలసీలో పెట్టారు. కొత్తగా వచ్చే ప్రైవేట్ వర్సిటీలు కూడా మూడేండ్లలో కనీసం 25% మంది పిల్లలకు హాస్టల్ సౌకర్యం కల్పించాల్సిందే.

**క్లాస్‌కో టీచర్**

స్కూళ్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలోనూ గట్టి నిబంధనలు తేవాలని నిర్ణయించారు. అర్బన్ ఏరియాలో 1,500 మంది పిల్లలున్న స్కూలుకు 3 నుంచి 4 ఎకరాలు, రూరల్‌లో అయితే 5 ఎకరాల జాగా ఉండాలని ప్రతిపాదనలు రెడీ చేశారు. బిల్డింగులు జీ+2 పద్ధతిలో ఉండాలి. టీచర్లు పిల్లలకు కేవలం పాఠాలు చెప్పడమే కాదు.. 'మెంటార్లు'గా మారి గైడ్ చేయాలి. బడి ఆవరణలో పచ్చదనం, ఆడుకునేందుకు ప్లే గ్రౌండ్లు కంపల్సరీ. ప్రతి క్లాస్‌కు ఒక డెడికేటెడ్ టీచర్ ఉండాల్సిందేనని ప్రపోజల్స్ రెడీ చేశారు.

### స్కిల్స్ కు ప్రయార్టీ..

కొత్త విద్యావిధానంలో విద్యార్థులకు మార్కులు, ర్యాంకులు కాకుండా.. బయటికొస్తే ఉద్యోగం చేసే సత్తా ఉందా లేదా అన్నదే ఇకపై కొలమానంగా మారున్నది. ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీల్లో ఇండస్ట్రీలకు కావాల్సిన స్కిల్స్ నేర్పించేందుకు ప్రత్యేక ల్యాబ్‌లు, ఇంక్యుబేషన్ సెంటర్లు పెట్టనున్నారు. చదువు ఒత్తిడి తగ్గించడానికి ప్రతి కాలేజీలో 'మైండ్ ఫుల్ నెస్ కార్నర్స్', 'హ్యాపీనెస్ జోన్స్'ఉంటాయి. స్విమ్మింగ్ పూల్స్, ఇండోర్ స్టేడియాలు, జిమ్ లు, యోగా సెంటర్లు కంపల్సరీ. ఆర్ట్స్, మ్యూజిక్, కల్చరల్ ఈవెంట్స్ కోసం ఓపెన్ థియేటర్లు, ఆడిటోరియాలు కట్టాలి. 'టీచింగ్ లెసన్స్' నుంచి 'ఇన్‌స్పైరింగ్ లెర్నింగ్' దిశగా మన చదువులు సాగాలని ఈ రిపోర్ట్ స్పష్టం చేసింది. 2047 నాటికి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ ఎడ్యుకేషన్ హబ్‌గా నిలపాలన్నదే ఈ పాలసీ టార్గెట్ అని ప్రకటించింది.

సాక్షి
బుధవారం, 19 నవంబర్, 2025

రౌండప్ సాక్షి

# విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- సమీకృత డిజిటల్ అకాడమీ ఏర్పాటుకు అంబేడ్కర్ వర్సిటీ ఎంఓయూ



సీఎం రేవంత్ సమక్షంలో సీఓఎల్ ప్రతినిధితో ఎంఓయూ చేసుకుంటున్న అంబేడ్కర్ వర్సిటీ వీసీ చక్రపాణి. చిత్రంలో కేశవరావు

బంజారాహిల్స్ (హైదరాబాద్): రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు విద్యా వ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకురావడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందని వెల్లడించారు. రేవంత్‌రెడ్డి సమక్షంలో అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (సీఓఎల్)తో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ (ఐడియా) స్థాపనకు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంఓయూ) మంగళవారం సీఎం నివాసంలో కుదుర్చుకుంది. ఈ సందర్భంగా అంబేడ్కర్ వర్సిటీని ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేయనున్నట్లు వీసీ ఘంటా చక్రపాణి వెల్లడించారు. ఈ ఒప్పందంతో బోధన, అభ్యాసం, పరిశోధనా రంగాల్లో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టేందుకు 'ఐడియా'అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేయనుందని వెల్లడించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కేశవరావు, యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ ఎల్వీకే రెడ్డి, డైరెక్టర్లు జి.పుష్పా చక్రపాణి, రబీంద్రనాథ్ సోలమన్, పల్లవీ కాబడే, ఆనంద్ పవార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్సెస్ వర్సిటీ

- 54 ప్రయోగశాలలు.. ఒక్కో ల్యాబ్‌కు రూ.30లక్షలు
- హాస్టళ్లకు 14 బ్లాకులు.. అడ్మినిస్ట్రేషన్‌కు మరో ఆరు
- రూ.వెయ్యి కోట్లతో అధికారుల ప్రతిపాదనలు
- డిసెంబరులో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- ముఖ్యమంత్రిని ఆహ్వానించిన తుమ్మల



ప్రస్తుతం ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొనసాగుతున్న భవనం

కొత్తగూడెం, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కొన్ని నెలల క్రితం వరకు అది ఒక సాధారణ ఇంజనీరింగ్ కళాశాల.. కానీ ప్రస్తుతం మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీగా మారింది. దేశంలోనే ఈ తరహా సాంకేతిక విద్యనందించే తొలి విద్యా సంస్థగా అవతరించిన ఈ కేంద్రాన్ని అత్యాధునిక సాంకేతిక, మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దేలా సర్కారు మాస్టర్ ప్లాన్ రూపొందించింది. మంత్రి తుమ్మల చొరవతో 300 ఎకరాల్లో దేశానికే తలమానికంగా ఉండేలా వర్సిటీని నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. దానికి సంబంధించి రూ.వెయ్యి కోట్లతో అధికారులు ప్రతిపాదనలు పంపించారు. వచ్చే మూడేళ్లలో నిర్మాణాలన్నీ పూర్తిచేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. కాగా, డిసెంబరు మొదటివారంలో సీఎం చేతులమీదుగా ఈ యూనివర్సిటీని ప్రారంభించనున్నారు. దానికి సంబంధించి మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎంను కలిసి ఆహ్వానం పలికారు. సీఎం రాక ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల విద్యాశాఖ కార్యదర్శి శ్రీధర్, కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలను అప్రమత్తం చేశారు. డిసెంబరు మొదటి వారంలో వర్సిటీని ప్రారంభించేందుకు అన్నీ సిద్ధం చేయాలని ఆదేశించారు.

### సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నిధుల సమీకరణ

దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ వర్సిటీని కొత్తగూడెంలో ఏర్పాటు చేశారు. బీఎస్సీలో జియాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌తోపాటు ఎమ్మెస్సీలో జియాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఓషనోగ్రఫీ, అట్మాస్ఫియర్ సైన్స్, జియో ఇన్ఫర్మేషన్ సైన్సెస్ వంటి కోర్సులను అందిస్తున్నారు. ఈ యేడాది అడ్మిషన్లు ప్రారంభించగా.. బీఎస్సీ జియాలజీలో 60 సీట్లకుగాను 14 మంది, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో 37 మంది చేరారు. కాగా, యూనివర్సిటీ అభివృద్ధి కోసం రూ.వెయ్యి కోట్లతో ప్రతిపాదనలు పంపించగా.. అందులో తరగతి గదులు, హాస్టల్ భవనాలు, గ్రంథాలయం, సమావేశ మందిరం ఆట స్థలాలు, రిసెర్చ్ సెంటర్ లాంటి నిర్మాణాలకు రూ.500 కోట్ల వరకు ఉండగా.. మరో రూ.500 కోట్లతో ప్రింటింగ్ మెషీన్లు, ఇంటర్నెట్, కంప్యూటర్లు, ఏసీల వంటి వాటితోపాటు.. ల్యాబ్‌లపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అండర్ గ్రాడ్యుయేషన్‌కు సంబంధించి 24, పోస్టు గ్రాడ్యుయేషన్‌కు సంబంధించి 30 ప్రయోగశాలలు ఏర్పాటు చేయనున్నారు. ప్రతీ ప్రయోగశాలకు రూ.30 లక్షల చొప్పున ఖర్చు చేయనున్నారు. కాగా, యూనివర్సిటీకి సంబంధించి సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నిధులు సమకూరేలా మంత్రి తుమ్మల సమన్వయం చేస్తున్నారు.

### హాస్టళ్లకు 14 బ్లాకులు.. 1300 గదులు..

యూనివర్సిటీలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉండేలా హాస్టళ్ల నిర్మాణాలను చేపడుతున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించి 1800 మంది, ఎర్త్‌సైన్స్ విద్యార్థులు 2,500 మందిని అంచనా వేసి భవనాల నిర్మాణాల ప్లాన్‌ను రూపొందించారు. మొత్తం 14 బ్లాకుల్లో 1,300 గదులు ఏర్పాటు చేసి.. ఒక్కో గదికి ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఉండేలా హాస్టళ్లకు ప్రణాళికలు సిద్ధం చేశారు. డిపార్ట్‌మెంట్లు, అడ్మినిస్ట్రేటివ్, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లకు సంబంధించి మరో ఆరు బ్లాకుల్లో నిర్మాణాలు చేపట్టనున్నారు.

## ఉద్యోగ సామర్థ్యం పెంచే దిశగా

# దూర విద్యా విధానం ఉండాలి

**కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పీటర్ స్కాట్**

**హైదరాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి):** విద్యార్థుల్లో ఉద్యోగ సామర్థ్యం పెంచే దిశగా దూర విద్యా వ్యవస్థ రూపాంతరం చెందాలని కామన్‌వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (సీఓఎల్) అధ్యక్షుడు, సీఈఓ ప్రొఫెసర్ పీటర్ స్కాట్ అన్నారు. "సార్వత్రిక విద్య, డిజిటల్ విద్యాసామర్థ్య నిర్మాణం- ముందడుగు" అనే అంశంపై అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీలో రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉత్పాదక ఉత్పత్తి, ఉమ్మడి ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం చేకూర్చేలా విద్యా విధానం ఉండాలన్నారు. మారుమూల ప్రాంతాలకు కొత్త సాంకేతిక పరిజ్ఞానం తీసుకెళ్లాలని సూచించారు. డిజిటల్ పుస్తకాల రూపకల్పన, అధ్యయనం కొనసాగించాలని పేర్కొన్నారు. ఉత్తమమైన నైపుణ్యాలతో పాఠ్యాంశాలను రూపొందించేందుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అండగా ఉంటుదన్నారు. కృత్రిమ మేధస్సును టీచర్ నియంత్రణలో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ వర్సిటీలో కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ ట్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రొఫెసర్ పీటర్ స్కాట్ విశ్వవిద్యాలయం హాయ్ బీఆర్ఏఓయూ వెబ్ రేడియో, బీఆర్ఏఓయూబుక్స్ కనెక్ట్‌బీఆర్ఏఓయూ ప్రారంభించారు.



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్ పీటర్ స్కాట్, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, మాజీ వీసీలు

అనంతరం యూనివర్సిటీ సీఓఎల్ సహకారంతో రూపొందించిన ఎంప్లాయబిలిటీ ఫ్రేమ్ వర్క్‌ను ఆవిష్కరించారు. మాజీ వీసీలు వీఎస్ ప్రసాద్, కె. సీతారామారావు, ఇఫ్లూ మాజీ ప్రొఫెసర్ సుధాకర్ కూడా మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

బుధవారం । 19 । నవంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ‘బ్రిలియంట్’ దొంగలు దొరికారు..

- ఇంజినీరింగ్ కళాశాలలో చోరీ కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు
- మరో ముగ్గురు పరారీలో..
- రూ. 37.5 లక్షల నగదు స్వాధీనం..

నాగోలు: నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కళాశాలలో గత నెల 10వ తేదీన జరిగిన భారీ దోపిడీ కేసును ఎల్‌బీనగర్ సీసీఎస్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు చేధించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలోని ఆరుగురిలో.. ఇద్దర్ని అరెస్టు చేసి ఒక మైనర్‌ను హోమ్‌కు తరలించారు. వారి వద్ద రూ.37.05 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం డీసీపీ అనురాధ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం..గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన రాజు మనోహర్ పవార్, దనేష్ మోహితే, రితిక్ అలియాస్ రితిక్ మోహితే, అరుణ్ మోహితే, విలాస్ బోహన్, 16 ఏళ్ల బాలుడు కలిసి ఓ ముఠాగా ఏర్పడ్డారు. వీరు వాళ్లకు నచ్చిన ప్రాంతాల్లో ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరీలు చేస్తారు.

## గూగుల్ మ్యాప్ ఆధారంగా చోరీలు

ఈ ముఠాలోని నిందితులు గూగుల్ మ్యాప్ ఉపయోగించి జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న విద్యాసంస్థలను ఎంచుకుని చోరీలకు పాల్పడుతున్నారు. ఈ కేసులో నిందితులు ఒకరికొకరు బంధువులు. అబ్దుల్లాపూర్ మెట్ చోరీకి ముందు వీరంతా ముందుగా గుజరాత్ రాష్ట్రం వల్సాద్ జిల్లాలోని ఉమర్గామ్ గ్రామంలో సమావేశమయ్యారు. అక్టోబర్ మొదటి వారంలో హైదరాబాద్ నగర శివార్లలో చోరీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు అక్టోబర్ 8న స్లీపర్ బస్సులో హైదరాబాద్‌లోని మియాపూర్ ప్రాంతంలో దిగారు. లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో స్నానం చేసిన తర్వాత, జూపార్క్‌కు ఆటోలో వచ్చి సమీపంలోని దుకాణంలో హ్యాండ్ గ్లవ్స్ కొనుగోలు చేశారు. అనంతరం గూగుల్ మ్యాప్ ఉపయోగించి తట్టి అన్నారంలోని శ్రేయాస్ కళాశాలకు చేరుకున్నారు. అక్కడ భద్రతా సిబ్బందిని చూసి చోరీ చేయలేమని భావించారు. తర్వాత బాటసింగారంలోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కళాశాల చోరీకి అనుకూలంగా ఉందని గుర్తించారు. ఆటోలో కళాశాలకు చేరుకుని అర్ధరాత్రి 12 గంటలకు కళాశాల అడ్మిన్ బ్లాక్‌లోని గ్రిల్, డోర్ లాక్‌లను పగలగొట్టి అల్మారాలో ఉన్న దాదాపు రూ.1.07 కోట్ల నగదును చోరీ చేశారు. కాలేజీ ఉన్న సీసీ కెమెరాల్లోని రికార్డులను సైతం ఎత్తుకెళ్లారు. చోరీ అనంతరం డబ్బులు వాటాలు వేసుకుని తీసుకున్నారు. కొంత డబ్బును కళాశాల సమీపంలోని ఒక పాడుబడిన గదిలో ఉంచారు. తర్వాత జాతీయ రహదారిపై ట్రావెల్ బస్సు ఎక్కి సిటీకి చేరుకున్నారు. అక్కడి నుంచి నాగార్జున సాగర్‌కు క్యాబ్‌లో..అక్కడి నుంచి విజయవాడకు ఆటోలో వెళ్లారు. అనంతరం స్లీపర్ బస్సులో విజయవాడ నుంచి ముంబైకి వెళ్లారు. కాలేజీలో చోరీ జరిగిన సంఘటన తెలుసుకున్న ప్రిన్సిపాల్ వీరన్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసు నమోదు చేసుకున్న అబ్దుల్లాపూర్‌మెట్, సీసీఎస్, ఐటీ సెల్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో గాలించి పక్కా సమాచారంతో మంగళవారం ఉదయం అబ్దుల్లాపూర్‌మెట్ పీఎస్ పరిధిలోని కొత్తగూడ చౌరస్తా వద్ద రాజ్ మనోహర్ పవార్, రితిక్, బాల నేరస్తుడిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నగదు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు.




వివరాలు వెల్లడిస్తున్న ఎల్‌బీనగర్ డీసీపీ అనురాధ, స్వాధీనం చేసుకున్న నగదు



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

ఈనాడు
బుధవారం నవంబరు 19, 2025

# ఇంజినీరింగ్ కళాశాలల్లో చోరీలు.. ముగ్గురి అరెస్టు

**రూ.37 లక్షల నగదు స్వాధీనం**

నాగోలు, న్యూస్‌టుడే: ఓ ఇంజినీరింగ్ కళాశాలలో రూ.కోటి చోరీ చేసిన అంతర్రాష్ట్ర ముఠాలోని ముగ్గురిని అబ్దుల్లాపూర్‌మెట్, ఎల్బీనగర్ సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.37.05 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఎల్బీనగర్ డీసీపీ అనురాధ వివరాలను వెల్లడించారు. మధ్యప్రదేశ్‌లోని ఖర్‌గోన్ జిల్లా రావేర్ గ్రామానికి చెందిన అరుణ్ మొహితే అలియాస్ కాలు పాత నేరస్థుడు. గతంలో మహారాష్ట్రలోని పలు కళాశాలల్లో చోరీలకు పాల్పడ్డాడు. గుజరాత్‌లోని వల్‌సాడ్ జిల్లా ఉమర్‌గామ్‌లో ఉంటున్నాడు. గుజరాత్‌లోని పిపారియా గ్రామానికి చెందిన ఇతడి బంధువు దినేష్ మొహితే సైతం పాత నేరస్థుడు. వీరు జాతీయ రహదారికి సమీపంలోని విద్యాసంస్థల్లో చోరీలకు పాల్పడుతున్నారు. బంధువులైన వల్‌సాడ్ జిల్లా ఉమర్‌గామ్‌కు చెందిన రాజ్‌మనోహర్ పవార్(22), మధ్యప్రదేశ్‌లో ఎల్‌ఎల్‌బీ చదువుతున్న రితిక్ మొహతే(24), మహారాష్ట్రలోని మాలేగావ్‌కు చెందిన విలాస్ చౌహాన్, బాలుడు(16) ఉమర్‌గామ్‌లో జరిగిన శుభకార్యానికి హాజరయ్యారు. వీరంతా ముఠాగా ఏర్పడి కళాశాలల్లో చోరీకి పథకం వేశారు. గుజరాత్ నుంచి ముంబయి మీదుగా ఔరంగాబాద్ చేరారు. గతనెల 8న బస్సులో హైదరాబాద్ వచ్చారు. జూపార్కులో రోజంతా గడిపి.. గ్లౌజ్‌లు కొనుగోలు చేశారు. దినేష్ గూగుల్ మ్యాప్‌లో నాగోలు తట్టిఅన్నారంలోని శ్రేయాస్



వివరాలు వెల్లడిస్తున్న ఎల్బీనగర్ డీసీపీ అనురాధ

ఇంజినీరింగ్ కళాశాలను గుర్తించి రాత్రి 9 గంటలకు అక్కడికి చేరుకున్నారు. సెక్యూరిటీ ఉండటంతో మరోసారి గూగుల్ మ్యాప్‌లో చూసి అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కళాశాలకు ఆటోలో చేరారు. అర్ధరాత్రి వరకు పొదల్లో దాక్కున్నారు. రెండు ఫీట్ల పొడవైన స్క్రూ డ్రైవర్లు ఉపయోగించి గ్రిల్స్, తాళాలు, అడ్మిన్ బ్లాక్‌లోని ఇనుప అల్మారా తెరచి రూ.కోటి 7 లక్షలు అపహరించారు. ఆ డబ్బును వారు పంచుకున్నారు. బస్సు ఎక్కి హైదరాబాద్ చేరుకున్నారు. అక్కడి నుంచి నాగార్జునసాగర్‌కు క్యాబ్‌లో వెళ్లారు. అక్కడ ఆటో మాట్లాడుకొని విజయవాడ వెళ్లారు. గత నెల 10న రాత్రి అక్కడి నుంచి బస్సులో ముంబయి వెళ్లిపోయారు. కళాశాల యాజమాన్యం చోరీపై ఫిర్యాదు చేయగా అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు వదిలేసిన స్క్రూడ్రైవర్ల తయారీ సంస్థను సంప్రదించి ఎవరెవరు కొనుగోలు చేశారో తెలుసుకున్నారు. అంతకు మూడ్రోజుల ముందు అనంతపురంలోని ఓ కళాశాలలోనూ ఇలాంటి చోరీ జరగడంతో రాచకొండ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అక్కడ రూ.2 లక్షలు చోరీకి గురయ్యాయి. నిందితులు బస్సులో బెంగళూరుకు ఆపై ఎయిర్‌పోర్టుకు వెళ్లడాన్ని గుర్తించారు. ఎయిర్‌పోర్టు సమీపంలోని దుకాణంలో అనంతపురం కేసులో నిందితుడైన ఓ వ్యక్తి ఫోన్‌పే చేయడంతో అతని నంబరు కనుగొన్నారు. తద్వారా గుజరాత్ ఉమర్‌గామ్‌లో నివసించే అలెక్స్ పవార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అందులో ఆరుగురు నిందితులను రాచకొండ పోలీసులే పట్టుకుని అనంతపురం పోలీసులకు అప్పగించారు. కానీ తాము హైదరాబాద్‌లో చోరీ చేయలేదని నిందితులు పోలీసులకు చెప్పారు. పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో మరో ముఠాలోని బంధువుల వివరాలు తెలిపారు. అలెక్స్ తమ్ముడైన రాజ్ మనోహర్ నిందితుడిగా ఉన్నాడు. అతడిని పట్టుకోవడంతో మధ్యప్రదేశ్‌లో ఉన్న మరో నిందితుడు రితిక్ మొహితే సైతం దొరికాడు. ఓ బాలుడినీ అదుపులోకి తీసుకున్నారు. రూ.37.05 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు దినేష్ మొహితేతోపాటు అరుణ్ మొహితే, విలాస్ చౌహాన్ పరారీలో ఉన్నారు. బ్రిలియంట్ ఇంజినీరింగ్ కళాశాలలో చోరీని ఛేదించినందుకు విద్యాసంస్థల ఛైర్మన్, ఎమ్మెల్యే కొసిరెడ్డి నారాయణరెడ్డి.. రాచకొండ సీపీ సుధీర్‌బాబును నేరెడ్‌మెట్‌లోని సీపీ కార్యాలయంలో సత్కరించారు.

ఆంధ్రప్రభ బుధవారం 19-11-2025



## ఆధునిక డిజిటల్ హబ్‌గా

# ఓపెన్ వర్సిటీ

- సీఓఎల్‌తో ఒప్పందం
- యూనివర్సిటీలను బలోపేతం చేస్తాం
- విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ

**హైదరాబాద్,ఆంధ్రప్రభబ్యూరో:** తెలంగాణలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడంతో పాటు అంబేడ్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయాన్ని (ఓపెన్ యూనివర్సిటీని) ఒక నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ (ఐడీఈఏ) ఏర్పాటుకు సంబంధించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (సీఓఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు, సీఈఓ ప్రొఫెసర్ పీటర్ స్కాట్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పరస్పరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిజిటల్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందనుంది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు వీలు కలుగుతుంది.

THE NEW INDIAN EXPRESS | TELANGANA
HYDERABAD TUESDAY 18.11.2025

## Mizoram officials study TG higher edu reforms

Hyderabad: Director of Higher & Technical Education, Mizoram, IAS Siva Gopal Reddy, met Chairman of the TGCHE Prof V Balakista Reddy on Monday to gain a comprehensive understanding of Telangana's ongoing higher education reforms, innovative institutional initiatives and long-term strategic vision. Prof Balakista briefed officials on transformative measures across the higher education sector in Telangana including curriculum modernisation in UG programmes undertaken by the TGCHE in line with national and global standards. He said that as directed by Chief Minister A Revanth Reddy, the TGCHE has introduced an innovative communication-enhancement model titled English Algorithm.

హైదరాబాద్ • మంగళవారం 18 నవంబరు 2025

ఆంధ్రజ్యోతి

# డిజిటల్ విశ్వవిద్యాలయంగా అంబేడ్కర్ వర్సిటీ!

## నేడు సీఎం సమక్షంలో సీవోఎల్‌తో వర్సిటీ ఒప్పందం

హైదరాబాద్ సిటీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ (ఐడీఈఏ) ఏర్పాటుకు కెనడా కేంద్రంగా ఉన్న కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (సీవోఎల్)తో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈమేరకు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, సీవోఎల్ అధ్యక్షుడు, సీఈవో ప్రొఫెసర్ పీటర్ స్కాట్‌లు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో మంగళవారం ఒప్పందంపై సంతకాలు చేయనున్నారు. సీవోఎల్ మద్దతులో భారతదేశ డిజిటల్ విద్యా ఉద్యమానికి నాయకత్వం వహించడానికి అంబేడ్కర్ వర్సిటీ సిద్ధమవుతోందని ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి తెలిపారు. ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా సాంకేతికత ఆధారిత విద్యను అభివృద్ధి చేయడంలో దశాబ్దాల అనుభవం ఉన్న ప్రొఫెసర్ స్కాట్.. అంబేడ్కర్ వర్సిటీలో జరిగే సమావేశంలో కీలకోపన్యాసం చేయనున్నారు.

సాక్షి
మంగళవారం
18-11-2025

# భారత ఉన్నత విద్యకు స్వర్ణయుగం

## పరిశోధన విద్యలో అద్భుత పురోగతి

పీహెచ్‌డీలు, ప్రచురణలు, పేటెంట్ల గణాంకాల అప్‌ట్రెండ్

అగ్రశ్రేణి విద్యాసంస్థల్లో 60% పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకులు

కేపీఎంజీ అధ్యయనం వెల్లడి

పరిశోధక విద్య విషయంలో దేశం గణనీయమైన పురోగతి సాధిస్తోంది. ఆరేళ్లలో విశ్వవిద్యాలయాల పీహెచ్‌డీ ప్రవేశాల్లో ఏకంగా 21శాతం వృద్ధి కనిపిస్తోంది. అంటే 2019లో 97,947 ప్రవేశాల నుంచి 2025లో 1,18,556కి చేరుకుంది. ఇక పీహెచ్‌డీల సమర్పణ, అవార్డుల స్వీకరణ 49 శాతం పెరిగి 24,481కి ఎగబాకింది. వీటి ఫలితంగా పరిశోధన ప్రచురణలు మూడు రెట్లు వేగాన్ని సాధించి పేటెంట్ల సంఖ్య పెరుగుదలలో తోడ్పాటును అందిస్తోంది. నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) పదేళ్ల డేటా ఆధారంగా ప్రముఖ సర్వీస్ నెట్‌వర్క్ సంస్థ-కేపీఎంజీ చేసిన అధ్యయనంలో వెల్లడైన పలు ఆసక్తికరమైన అంశాలు ఇవీ... - సాక్షి, అమరావతి




### ప్రపంచ వాటా పెరుగుదల

పరిశోధన కోసం దశాబ్ద కాలంగా సాగిస్తున్న కృషి పేటెంట్ల సంఖ్య పెరుగుదలతో స్పష్టంగా కనిపిస్తోంది. 2018–25 మధ్య విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ సంస్థల ప్రచురణ వాల్యూమ్స్ 150 శాతం, ఫార్మసీ, మేనేజ్‌మెంట్‌లో 300 శాతం వృద్ధి చెందాయి. ఈ కాలంలోనే ప్రపంచ పరిశోధన ప్రచురణలలో భారతదేశ వాటా 3.5 శాతం నుంచి 5.2 శాతానికి దూసుకెళ్లింది. ఉన్నత విద్యా సంస్థల్లో పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకుల నేతృత్వంలో బోధన శాతం గణనీయంగా పెరిగింది. దీనితో దేశీయంగా పీహెచ్‌డీ ప్రవేశాలు, అవార్డుల స్వీకరణ గణాంకాలు గణనీయంగా పెరిగాయి.

### విద్యా నైపుణ్యం, బోధన నాణ్యతకు ప్రాధాన్యం..

దేశంలోని అగ్రశ్రేణి సంస్థల్లో దాదాపు 60% పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకులు బోధన సాగిస్తున్నారు. తద్వారా పరిశోధన, విద్యా నైపుణ్యం, బోధనా నాణ్యతకు ప్రాధాన్యత పెరుగుతోంది. ఇక్కడ దేశంలోని టాప్ 100 ఉన్నత విద్యా సంస్థలలో పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మేనేజ్‌మెంట్ సంస్థలలో 90 శాతానికి పైగా, ఇంజనీరింగ్ కళాశాలల్లో 80 శాతానికి పైగా పీహెచ్‌డీ అర్హత కలిగిన వారితో విద్యా బోధన కొనసాగుతోంది. కొన్ని అగ్రశ్రేణి సంస్థల్లోని వివిధ విభాగాల్లో 73 శాతానికి పైగా పీహెచ్‌డీ-అర్హత కలిగిన అధ్యాపకుల నియామకం కనిపిస్తోంది.

### ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్ నిలువుటద్దం..

దేశంలో ఏటా ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో దరఖాస్తు చేసుకునే విద్యాసంస్థల సంఖ్య పెరుగుతుండడం విశ్వవిద్యాలయం, ఉన్నత విద్యా సంస్థల బోధన నాణ్యత, వాటి సామర్థ్యానికి నిలువుటద్దం.

ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో దరఖాస్తు చేసుకునే విద్యాసంస్థల సంఖ్య 2016లో 2,426 కాగా, 2025 నాటికి 217 శాతం పెరిగి 7,692కి చేరింది.

ఇక కళాశాలల విభాగంలో 401 శాతం అంటే 803 నుంచి 4,030వరకు సంస్థలు ర్యాంకుల కోసం పోటీపడే పరిస్థితి వచ్చింది.

ర్యాంకింగ్స్ విషయంలో ఐఐఎస్‌సీ బెంగళూరు, జేఎన్‌యూ, ఐఐటీ మద్రాస్ వంటి ప్రభుత్వ సంస్థల ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. ఇక ఈ విషయంలో ప్రైవేటు వర్సిటీలు, ఉన్నత విద్యా సంస్థల గట్టి పోటీని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంది.

TUESDAY 18 NOVEMBER 2025 | THE HANS INDIA | HYDERABAD

# Telangana's higher education model impresses Mizoram

HANS NEWS SERVICE
HYDERABAD

THE Director of Higher & Technical Education, Government of Mizoram, Siva Gopal Reddy, recently held a pivotal meeting with the Chairman of the Telangana Council of Higher Education (TGCHE), Prof V Balakista Reddy, on Monday. The discussion was centred on gaining a comprehensive understanding of Telangana's progressive higher education reforms, its innovative institutional initiatives, and its articulated long-term strategic vision for the sector.

The TGCHE Chairman provided a detailed briefing to the visiting official, outlining a series of transformative measures currently being implemented. These initiatives encompass significant curriculum modernisation in undergraduate programmes, the introduction of the innovative communication-enhancement model known as the "English Algorithm," strengthening research through MoUs and the launch of the Telangana Journal of Higher Education, and making mandatory student internships to bolster practical exposure.

Furthermore, there are substantial reforms in academic governance and accountability, alongside the expansion of industry-aligned skill programmes to enhance graduate employability. Prof Balakista Reddy firmly emphasised that all TGCHE initiatives are underpinned by the State's resolute commitment to fostering a future-ready, skill-driven, inclusive, and globally competitive higher education ecosystem, highlighting the Council's dedication to data-driven policy design and quality assurance frameworks.



In response, Siva Gopal Reddy expressed profound appreciation for Telangana's structured and evidence-based approach to reform, stating a particular interest in the State's advancements in digital education, Centres of Excellence, and quality assurance systems. He suggested that Telangana's model could serve as an invaluable reference for reinforcing the delivery of higher education in Mizoram, and expressed interest in exploring avenues for future cooperation.

మంగళవారం । 18 । నవంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# గ్లోబల్ సమ్మిట్‌లో విద్యారంగం పెట్టుబడులు

## ఏఐ దూకుడుకు అనువైన విధానం

- పలు కోర్సుల నైపుణ్యం పెంచే ఆలోచన
- ప్రభుత్వానికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ నివేదిక

సాక్షి, హైదరాబాద్: ఆధునిక విద్యా విధానం వైపు అడుగులు వేస్తున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉందని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ దిశగా తాను అవసరమైన సూచనలతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వబోతున్నట్టు సోమవారం మీడియాకు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ సమ్మిట్‌లో విద్యారంగంలో పెట్టుబడులు అనే అంశాన్ని చేరిస్తే ఉపయోగంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో తమ బ్రాంచీలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా కేంద్రాల ఏర్పాటుకు పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చే వీలుందన్నారు. ఇదే క్రమంలో ఎమర్జింగ్ కోర్సులకు వీటిని అనుసంధానం చేసి, పారిశ్రామిక ఇన్నోవేషన్ వైపు తీసుకెళ్లడానికి రీసెర్చ్ పెరగాల్సి ఉందన్నారు. మారుతున్న సాంకేతిక విద్యా విధానంలో ప్రభుత్వపరంగా అన్నీ సమకూర్చడం కష్టమని, ప్రైవేటు భాగస్వామ్యం కూడా ఆహ్వానించదగ్గ పరిణామమని తెలిపారు. ఇంజనీరింగ్ సహా వివిధ కోర్సుల్లో నైపుణ్యం పెంచడానికి గ్లోబల్ సమ్మిట్‌ను ఉపయోగించుకునే పలు అంశాలతో బాలకిష్టారెడ్డి ఓ నివేదికను రూపొందిస్తున్నారు.



### సరికొత్త కోర్సులు

డిగ్రీ, ఇంజనీరింగ్‌లో వివిధ దేశాలు సరికొత్త విధానాలను అనుసరిస్తున్నాయి. వీటిల్లో కొన్ని ఆన్‌లైన్ విధానంలో అందుబాటులోకి వస్తున్నాయి. రాష్ట్రంలో డిగ్రీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు పొందేందుకు ప్రయత్నిస్తారు. ఉపాధి కల్పించే సంస్థలు కూడా ఇతర దేశాల కేంద్రంగానే పనిచేస్తున్నాయి. కాబట్టి అంతర్జాతీయ సాంకేతిక పరిజ్ఞానం మన విద్యార్థులకు అవసరం. ఇప్పటివరకూ ఇంజనీరింగ్, డిగ్రీలో కొంతమేర మాత్రమే మార్పు సాధ్యమైంది. వీటిని అంతర్జాతీయ ప్రమాణాల స్థాయికి తేవాలంటే విదేశీ, జాతీయ విశ్వవిద్యాలయాలు మన విద్యార్థులకు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఈ దిశగా ఉన్న అవకాశాలను గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడిదారుల దృష్టికి తేవాల్సిన అవసరం ఉందని బాలకిష్టారెడ్డి తన నివేదికలో వివరించనున్నారు.

### నాలెడ్జ్ మార్పిడి

విదేశీ విద్యార్థులు రాష్ట్రంలో ప్రవేశాలు పొందడం వల్ల నాలెడ్జ్ షేరింగ్‌కు అవకాశాలు పెరుగుతాయి. సంస్కృతి, పరిశోధన విధానాల్లో మార్పు వస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కోర్సుల్లో లాంగ్ లెర్నింగ్ మాడ్యూల్స్, డేటా సైన్స్‌లో బిగ్‌డేటా రూపకల్పన విధానాల్లో వినూత్న పోకడలకు అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ తరహా యూనివర్సిటీలను, విద్యా సంస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందనేది బాలకిష్టారెడ్డి అభిప్రాయం. నేరుగా సంస్థలు స్థాపించడం, ప్రత్యక్ష, ఆన్‌లైన్ విధానంలో ప్రవేశాలు కల్పించడం, రాష్ట్రంలో విద్యా సంస్థలతో భాగస్వామ్యం ఒప్పందం చేసుకోవడం వంటి సరికొత్త విధానాలు విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయని ఆయన తన నివేదికలో పొందుపర్చబోతున్నట్టు తెలిపారు.

హైదరాబాద్ ● సోమవారం 17 నవంబరు 2025 ఆంధ్రజ్యోతి

# బోధనకు ఓకే.. పరిశోధనకు నో

- జేఎన్‌టీయూ అడ్మిషన్ల విభాగం తీరు
- తెరపైకి కొత్త నిబంధన
- ఎంటెక్‌తో పాటు బీటెక్‌లోనూ కంప్యూటర్ సైన్స్ తప్పనిసరి
- పరేషాన్‌లో పీహెచ్‌డీ అభ్యర్థులు



జేఎన్‌టీయూ పరిపాలనా భవనం

హైదరాబాద్ సిటీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ అడ్మిషన్ల విభాగం సిబ్బంది తీరుతో పీహెచ్‌డీ అభ్యర్థులు పరేషాన్ అవుతున్నారు. యూనివర్సిటీ గుర్తింపు పొందిన ఇంజనీరింగ్ కళాశాలల్లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ పాఠాలు చెప్పేందుకు అనుమతిస్తున్న (ర్యాటిఫికేషన్) జేఎన్‌టీయూ అధికారులే.. పరిశోధన(పీహెచ్‌డీ)లు చేసేందుకు మాత్రం బ్రేకులు వేస్తున్నారు. మేలో విడుదల చేసిన పీహెచ్‌డీ నోటిఫికేషన్ ప్రకారం అన్ని అర్హతలతో దరఖాస్తు చేసి, ప్రవేశ పరీక్షలోనూ అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. అయితే, అందులో కొందరి ప్రవేశానికి అధికారులు చెక్ పెడుతున్నారు. పీహెచ్‌డీకి ప్రధాన అర్హత అయిన ఎంటెక్ కంప్యూటర్ సైన్స్‌ను పరిగణనలోకి తీసుకోకుండా, బీటెక్‌లోనూ కంప్యూటర్ సైన్స్ తప్పనిసరిగా చదివి ఉండాలనే కొత్త నిబంధనను తెరపైకి తెస్తున్నారు. తాజా

మిగతా 6వ పేజీలో..

## ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

ఇతర డిసిప్లిన్ల(సబ్జెక్టు)లో బీటెక్, ఎంఎస్సీ కోర్సులు చేసిన అభ్యర్థులు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేసినప్పటికీ ప్రస్తుత నోటిఫికేషన్‌లోని నిబంధనల ప్రకారం పీహెచ్‌డీకి అనుమతించలేం. జేఎన్‌టీయూ ర్యాటిఫికేషన్ (అనుమతి)తోనే అఫిలియేటెడ్ ఇంజనీరింగ్ కాలేజీల్లో పాఠాలు చెబుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు కొందరు తమకు పీహెచ్‌డీ(పరిశోధన) చేసేందుకు కూడా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వారి వినతులను వర్సిటీ వైస్‌చాన్స్‌లర్, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తా.

- బాలునాయక్, డైరెక్టర్, అడ్మిషన్ల విభాగం

# బోధనకు ఓకే.. పరిశోధనకు నో

(5వ పేజీ తరువాయి)

ధ్రువపత్రాల వెరిఫికేషన్ ప్రక్రియలో పీహెచ్‌డీ ప్రవేశాలకు అడ్డు చెబుతుండడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు.

### నాడు లేని ఇబ్బంది.. నేడు ఎందుకో

ఇంతకుపూర్వం ఎంటెక్‌లో ప్రవేశానికి, సెలక్షన్ కమిటీ మీటింగ్ (ఎస్‌సీఎం)లో ర్యాటిఫికేషన్‌కు లేని ఇబ్బంది తాజాగా పీహెచ్‌డీ చేసే అభ్యర్థులకు ఎందుకు విధిస్తున్నారని బాధిత అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. అలాగే, ఎమ్మెస్సీతో పాటు ఎంటెక్ చేసిన వారు కూడా పీహెచ్‌డీకి అర్హులేనని జేఎన్‌టీయూ జారీచేసిన నోటిఫికేషన్‌లో ఉన్నప్పటికీ, అవకాశం లేదని అడ్మిషన్ల విభాగం సిబ్బంది అడ్డు చెబుతుండడంపై ఉస్మానియా యూనివర్సిటీ అఫిలియేషన్ కలిగిన ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేస్తున్న ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు నోటిఫికేషన్లలోనూ బీటెక్, ఎంఎస్సీ లేదా ఎంసీఏతో పాటు ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ చేసిన అభ్యర్థులను పీహెచ్‌డీకి అనుమతించిన అధికారులు ఈ దఫా మోకాలడ్డుతుండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.

### అవగాహన లేకపోవడమే..

నోటిఫికేషన్‌లోని అంశాలపై అడ్మిషన్ల విభాగం సిబ్బందికి అవగాహన లేకపోవడం వల్ల సుమారు వందమంది అభ్యర్థులు పరిశోధనలకు దూరమయ్యే అవకాశం ఉందని, బాధిత అభ్యర్థుల న్యాయమైన డిమాండ్‌ను వర్సిటీ పరిశీలించి ఉన్నతాధికారులు అడ్మిషన్ల విభాగానికి తగిన ఆదేశాలు జారీ చేయాలని విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, సోమవారం 17 నవంబర్ 2025

# జేఎన్టీయూలో పీహెచ్‌డీ అడ్మిషన్లు ఎప్పుడో!

- పరీక్షల తర్వాత ప్రక్రియ నిలిపివేత
- అడ్మిషన్ల కోసం విద్యార్థుల నిరీక్షణ

హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ): జేఎన్టీయూలో పీహెచ్‌డీ అడ్మిషన్లపై సందిగ్ధం నెలకొన్నది. ప్రవేశాల ప్రక్రియ ఎప్పట్లోగా పూర్తి చేస్తారన్న విద్యార్థుల ప్రశ్నలకు అధికారులు స్పష్టత ఇవ్వడంలేదు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు పూర్తవుతాయో లేదో చెప్పాలని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జేఎన్టీయూలో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం వర్సిటీ అధికారులు మేలో నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబర్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో అర్హత పరీక్ష నిర్వహించి, ఫలితాలు విడుదల చేశారు. అనంతరం జరగాల్సిన ప్రక్రియ కొనసాగడంలేదు. పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కోసం షెడ్యూల్ ప్రకటించారు. కానీ షెడ్యూల్‌ను రద్దు చేస్తూ.. మరో నోటిఫికేషన్ విడుదల చేయగా, పీహెచ్‌డీ అడ్మిషన్ ప్రక్రియకు బ్రేక్ పడింది. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఎప్పుడో.. అడ్మిషన్లు కల్పించేది ఎప్పుడో తెలియని అయోమయంలో విద్యార్థులు ఉన్నారు. అడ్మిషన్ల అర్హత పరీక్షకు దాదాపు 2,000 మంది పరీక్షలకు హాజరయ్యారు. వారిలో దాదాపు 700 వరకు అర్హత సాధించారు. వీలైనంత త్వరగా అడ్మిషన్లు పూర్తి చేస్తామని వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వర రావు చెప్తున్నారు. కానీ త్వరలో అంటే ఎప్పుడో అర్థం కావడంలేదని విద్యార్థులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

# TGCHE for environmental education in all universities

**The Hindu Bureau**
HYDERABAD

Telangana Council of Higher Education chairman V. Balakista Reddy on Saturday said universities must play a crucial role in encouraging environmental consciousness among the youth.

It is not only in line with India's Constitutional obligations and judicial directives but is part of National Education Policy (NEP) 2020 vision, he added.

He was speaking at the workshop organised at JNTU-H here, and the purpose of discussion was to establish and strengthen centres of environment protection or COEs in universities in Telangana.

Mr. Balakista Reddy cited key provisions from the Constitution on environmental protections and reminded that it was a clear responsibility on the part of the State and citizens to protect and improve the environment.

Provisions such as Article 21, 48A and 51A(g) call a strong foundation for universities to establish structured, research-driven and impactful COEs, he said.

"The judiciary has consistently underlined the duty of educational institutions to develop environmental responsibility among students. COEs will help fulfil this national mandate," he noted.

ఆదివారం నవంబరు 16, 2025

ఈనాడు

## వాయిదా పడిన ఫార్మసీ పరీక్షలు త్వరలో నిర్వహణ!

ఈనాడు, హైదరాబాద్: ప్రైవేటు కళాశాలల సమ్మె కారణంగా వాయిదా పడిన రెండు బీఫార్మసీ పరీక్షలను జేఎన్‌టీయూహెచ్ త్వరలో నిర్వహించనుంది. అందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఈ నెల 4, 6 తేదీల్లో బీ-ఫార్మసీలోని అనాటమీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ పరీక్షలను విశ్వవిద్యాలయం నిర్వహించినా.. సమ్మె కారణంగా 90% విద్యార్థులు రాయలేకపోయారు. రాష్ట్ర ప్రభుత్వ హామీతో ఈ నెల 8 నుంచి కళాశాలలు తిరిగి తెరుచుకున్నాయి. ఈ క్రమంలో ఉన్నత విద్యా కళాశాలల సమాఖ్య(ఫతి) నేతలు, ఫార్మసీ కళాశాలల ప్రతినిధులు ఇటీవల సచివాలయంలో విద్యాశాఖ కార్యదర్శి శ్రీదేవసేనను కలిసి పరీక్షలు నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తుది నిర్ణయం తీసుకుంటామని ఆమె చెప్పారు. జేఎన్‌టీయూహెచ్ రెక్టార్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకటేశ్వర్‌రావు తదితరులతోనూ శ్రీదేవసేన పరీక్షలు, ఇతర వర్సిటీ అంశాలపై చర్చించారు.

## రూ.వెయ్యి కోట్లతో ఓయూ అభివృద్ధి

ఈనాడు, హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రూ.వెయ్యి కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రపంచస్థాయి వర్సిటీగా మార్చాలని ప్రభుత్వం సంకల్పించింది. అందుకు ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఛైర్మన్‌గా ఉన్నతస్థాయి కమిటీని నియమించగా.. ఆ కమిటీ శనివారం సచివాలయంలో సమావేశమైంది. ఐఐటీ హైదరాబాద్, ఐఎస్‌బీలను ఇటీవల సందర్శించిన కమిటీ.. ఓయూ అభివృద్ధిపై ముసాయిదా నివేదికను రూపొందించి చర్చించింది. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

గురువారం 13-11-2025

ఆంధ్రప్రభ

## పీజీఈసెట్ సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** ఎంఫార్మసీ, ఫార్మ్ డీలో ప్రవేశాలకు నిర్వహించే పీజీఈసెట్ సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. సెకండ్ ఫేజ్ లో 1305 మందికి సీట్లు అలాట్ చేశారు. కన్వీనర్ కోటాలో మొత్తం 1516 సీట్లు ఉండగా 2596 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్నారు. వారిలో 1305 మందికి సీట్లు అలాట్ అయ్యాయి.

THE NEW INDIAN EXPRESS
TELANGANA
HYDERABAD
THURSDAY 13.11.2025

## TG PGECET second phase seats allotted

Hyderabad: Around 1,305 students were allotted seats in the second phase of counselling for the Telangana State PG Engineering Common Entrance Test, released by the Telangana Council of Higher Education on Wednesday. Officials said a total of 1,516 seats were available under the convenor quota.

గురువారం ● 13 నవంబరు 2025

ఆంధ్రజ్యోతి




# నాన్ టీచింగ్ పోస్టుల్లో 40 మంది ప్రొఫెసర్లు

- అధిక వేతనాల రూపంలో జేఎన్టీయూ నిధుల దుర్వినియోగం
- యూనివర్సిటీలో దుస్థితిపై గవర్నర్‌కు ఉద్యోగుల సంఘం లేఖ

హైదరాబాద్ సిటీ, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూలో బోధనేతర (నాన్‌టీచింగ్) పోస్టుల్లో సుమారు 40 మంది ప్రొఫెసర్లు పని చేస్తుండడాన్ని జేఎన్‌టీయూహెచ్ తెలంగాణ ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఆక్షేపిస్తోంది. తక్కువ వేతనాలు ఉండే నాన్‌టీచింగ్ పోస్టుల్లో అధికంగా వేతనాలు తీసుకునే ప్రొఫెసర్లను నియమించడం వల్ల నిధుల దుర్వినియోగానికి ఆస్కారం ఇచ్చినట్లయిందని, అలాగే, అనుభవజ్ఞులైన సీనియర్ /రెగ్యులర్ ప్రొఫెసర్లు అడ్మినిస్ట్రేషన్ పోస్టులకే పరిమితం కావడంతో కాలేజీల్లో బోధన కుంటుపడి విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని ఉద్యోగుల సంఘం బుధవారం రాష్ట్ర గవర్నర్‌కు పంపిన లేఖలో పేర్కొంది. రిజిస్ట్రార్ పోస్టుతో పాటు పరీక్షల విభాగం డైరెక్టర్, కంట్రోలర్, బైకార్ట్ డైరెక్టర్, దూరవిద్య విభాగం డైరెక్టర్, యూనివర్సిటీ ఇంజనీర్ వంటి పదవులన్నీ నాన్‌టీచింగ్ ఉద్యోగులు, అధికారులకు చెందాల్సినవేనని లేఖతో పాటు ఆధారాలను జత చేశారు.

## యూజీసీ, రాష్ట్ర పీఆర్‌సీ నిబంధనలకు తూట్లు

రిజిస్ట్రార్ నుంచి పలు డైరెక్టర్ పోస్టుల దాకా నాన్‌టీచింగ్ ఉద్యోగులకు గరిష్ఠ వేతనం నెలకు రూ.1.58 లక్షలకు

మిగతా 8వ పేజీలో..

## నాన్ టీచింగ్ పోస్టుల్లో 40 మంది ప్రొఫెసర్లు

(5వ పేజీ తరువాయి)

మించకూడదని రాష్ట్ర పీఆర్‌సీ నివేదికలో ప్రభుత్వం స్పష్టం చేయగా, ప్రస్తుతం ఆయా పదవుల్లో నెలకు రూ.3లక్షల నుంచి 4 లక్షలకు పైగా వేతనం తీసుకుంటున్న ప్రొఫెసర్లు ఉన్నారు. దీంతో ఏటా కోట్ల రూపాయాల యూనివర్సిటీ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని లేఖలో పేర్కొన్నారు. తాము పంపిన లేఖలోని అంశాలను, ఆధారాలను పరిశీలించి జేఎన్‌టీయూలో యూజీసీ, రాష్ట్ర ప్రభుత్వ పీఆర్‌సీ నిబంధనలు సక్రమంగా ఆమలు చేసేలా చాన్స్‌లర్ హోదాలో ఉన్న తాధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని జేఎన్‌టీయూహెచ్ తెలంగాణ బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గవర్నర్‌కు విన్నవించారు.

# క్యూఎస్ వరల్డ్ వర్సిటీ ర్యాంకుల్లో ఐఐటీహెచ్ సత్తా

- ఆసియాలోనే 270వ స్థానం

కంది, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల జాబితాలో సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఐఐటీ హైదరాబాద్ చోటు దక్కించుకుంది. 2026 క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకుల్లో ఆసియాలో 270వ స్థానాన్ని సాధించి ఈ మైలురాయిని తాకింది. గత సంవత్సరం ఐఐటీహెచ్ ఆసియాలో 320వ ర్యాంకు సాధించగా, ఈసారి 50 ర్యాంకులు మెరుగుపర్చుకుంది. ప్రపంచవ్యాప్తంగా 1,700 విశ్వవిద్యాలయాల్లో 55 రకాల పార్యాంశాలపై సమగ్ర విశ్లేషణ చేపట్టి క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ఈ ఎడిషన్‌ను రూపొందించింది. అంతర్జాతీయ విద్యావిశ్లేషకుడు క్యాక్వారెల్లి సైమండ్స్ బుధవారం ఈ జాబితాను విడుదల చేశారు. ఈ విశ్లేషణాత్మక అధ్యయనంలో ఐఐటీహెచ్ విశేష ప్రతిభను ప్రదర్శించడం పట్ల ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఐఐటీహెచ్‌లో పరిశోధనా నైపుణ్యం, వినూత్న విద్యా వ్యవస్థ ద్వారా ఆసియాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థగా నిలిచిందని, ఈ గుర్తింపు ఐఐటీహెచ్‌ను ప్రపంచ స్థాయి సంస్థగా నిర్మించాలనే తమ దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని వెల్లడించారు.

బుధవారం నవంబరు 12, 2025 ఈనాడు

# బీఎస్సీ డ్యూయల్ కోర్సు, ఎన్ఆర్ఐ కోటా సీట్ల భర్తీకి 13న వాక్ఇన్ [illegible]న్సెలింగ్

ఈనాడు, హై[illegible]రాబాద్: తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ వర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ బీఎస్సీ వ్యవసాయ కోర్సు. ఎన్ఆర్ఐ, ఎన్ఆర్ఐ ప్రాయోజిత బీఎస్సీ వ్యవసాయ, కమ్యూనిటీ సైన్స్, బీటెక్ ఫుడ్‌టెక్నాలజీ, వ్యవసాయ ఇంజినీరింగ్ కోర్సుల్లో సీట్ల భర్తీకి ఈ నెల 13న వాక్ఇన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు అగ్రివర్సిటీ రిజిస్ట్రార్ విద్యాసాగర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు డ్యూయల్ కోర్సు సీట్ల భర్తీకి, మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్ఆర్ఐ కోటా సీట్ల భర్తీకి [illegible]ంటర్ ఫర్ నేచురల్ రిసోర్సెస్ అండ్ [illegible]్విరాన్‌మెంట్ ఆడిటోరియంలో కౌన్సెలింగ్ జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.pjtau.edu.in లో చూడాలని సూచించారు.

ప్రభాత
వెలుగు
బుధవారం | హైదరాబాద్
12.11.2025
www.v6velugu.com

## ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీ

# ఇక ఆన్‌లైన్‌లోనే!

రాష్ట్ర సర్కారు నిర్ణయం.. వచ్చే ఏడాది నుంచే అమలుకు యోచన

డొనేషన్ల దందాకు చెక్ పెడతామని ఇటీవల సీఎం ప్రకటన
అందుకు తగ్గట్టుగా హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కసరత్తు
వివిధ రాష్ట్రాల్లో బీ కేటగిరీ సీట్ల భర్తీ తీరుపై ఆరా



**హైదరాబాద్, వెలుగు:** ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ (బీ కేటగిరీ) కోటా సీట్ల అమ్మకాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. మెడికల్ సీట్ల మాదిరిగానే ఇంజినీరింగ్ లోనూ బీ కేటగిరీ సీట్లన్నింటినీ మెరిట్ ఆధారంగా ఆన్‌లైన్ లోనే భర్తీ చేయాలని భావిస్తోంది. ప్రైవేటు కాలేజీల డొనేషన్ల దందాకు చెక్ పెడ్తామని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో, అందుకు తగ్గట్టుగా హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ అధికారులు కసరత్తు ప్రారంభించారు. వచ్చే విద్యా సంవత్సరం (2026-27) నుంచి కొత్త విధానం అమలు చేసేందుకు సమాలోచనలు చేస్తున్నారు.

ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీ
ఇక ఆన్‌లైన్‌లోనే!



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా 172 ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా, మొత్తం 1.15 లక్షల సీట్లున్నాయి. వీటిలో 151 ప్రైవేటు కాలేజీల పరిధిలోనే సుమారు లక్ష వరకు సీట్లున్నాయి. ఇందులో 30 శాతం అంటే 30 వేల సీట్ల వరకు మేనేజ్ మెంట్ కోటా( బీ కేటగిరీ) కింద కాలేజీల యాజమాన్యాలే భర్తీ చేసుకుంటున్నాయి. నిబంధనల ప్రకారం ఈ సీట్లకు (ఎన్‌ఆర్‌ఐ సీట్లు మినహా) కన్వీనర్ కోటా ఫీజులే వసూలు చేయాలి. కానీ పేరెంట్స్, స్టూడెంట్ల బలహీనతలను దృష్టిలో పెట్టుకొని కొన్నేండ్లగా పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ కోర్సులకు భారీగా డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. పేరున్న కాలేజీలు ఏకంగా ఒక్కో సీటుకు రూ.10 లక్షల నుంచి రూ. 20 లక్షల దాకా గుంజుతున్నాయి. ఈ వసూళ్లపై విద్యాశాఖ అధికారులతో పాటు సీఎంఓ అధికారులకూ తరచూ ఫిర్యాదులు అందుతున్నాయి. దీనికితోడు పలు కాలేజీల్లో కొన్ని సంఘాలు కూడా సీట్ల కోసం బెదిరిస్తూ, డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు మేనేజ్ మెంట్లు సైతం పోలీసులకు ఫిర్యాదు చేశాయి. ఈ క్రమంలోనే ఈ సీట్ల దందాకు చెక్ పెట్టాలని సర్కారు నిర్ణయించింది.

**సీఎం ఆగ్రహంతో కదలిక..**

ఇటీవల ప్రైవేట్ కాలేజీల మేనేజ్ మెంట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసమంటూ సమ్మెబాట పట్టాయి. అదేసమయంలో పలు ప్రైవేట్ కాలేజీలు నిబంధనలు పాటించడం లేదంటూ వచ్చిన ఫిర్యాదులపై విజిలెన్స్ తనిఖీలకు సర్కారు ఆదేశించింది. దీంతో యాజమాన్యాలు స్టూడెంట్లను ఇండ్లకు పంపి కాలేజీలకు తాళాలు వేశాయి. విషయం తెలిసి సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. విద్య వ్యాపారం కాదని, సేవ మాత్రమేనని స్పష్టం చేశారు. తాము విడతలవారీగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తున్నా కొన్ని యాజమాన్యాలు పనిగట్టుకొని సర్కారును బద్నాం చేస్తున్నాయంటూ ఫైర్ అయ్యారు. ఇకపై నిబంధనలకు విరుద్ధంగా లక్షల కొద్దీ డొనేషన్లు, ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలను ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దీంతో ఉన్నత విద్యా మండలి అధికారుల్లో చలనం మొదలైంది. ప్రస్తుతం కన్వీనర్ కోటాలో ఎంత ఫీజు ఉంటే.. అంతే ఫీజును మేనేజ్ మెంట్ కోటా సీట్లకూ తీసుకోవాల్సి ఉంది. కానీ కాలేజీలు ఈ నిబంధనను పాటించకుండా లక్షల కొద్దీ డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. దీంతో కన్వీనర్ సీట్ల ఫీజులతో పోలిస్తే మేనేజ్‌మెంట్ సీట్ల ఫీజులను కొంత పెంచడమా, లేదంటే ఇప్పటిలాగే అవే ఫీజులు కొనసాగించడమా? అనే విషయమై సమాలోచనలు చేస్తున్నారు. అదేసమయంలో ఇతర రాష్ట్రాల్లో బీ కేటగిరీ సీట్లను ఎలా భర్తీ చేస్తున్నారనే వివరాలను హయ్యర్ ఎడ్యుకేషన్ అధికారులు పరిశీలిస్తున్నారు. మరోపక్క గతేడాదే బీ కేటగిరీ సీట్లను ఆన్ లైన్‌లో భర్తీ చేయాలని కౌన్సిల్ అధికారులు సర్కారుకు ప్రతిపాదనలు పంపించారు. కానీ, ప్రభుత్వం అప్పట్లో నిర్ణయం తీసుకోలేదు. తాజాగా మేనేజ్ మెంట్ల దందాలకు చెక్ పెట్టేందుకు ఆన్ లైన్ భర్తీ విధానమే సరైనదని భావిస్తోంది.

### మెడికల్ కౌన్సెలింగ్ తరహాలో..

మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటాతో పాటు మేనేజ్‌మెంట్ కోటా ఎంబీబీఎస్ సీట్లను కూడా హెల్త్ యూనివర్సిటీనే భర్తీ చేస్తోంది. ఈ విధానంలో ఎలాంటి డొనేషన్లు లేకుండా నీట్ ర్యాంకుల ఆధారంగానే సీట్లు అలాట్ చేస్తోంది. నీట్ ర్యాంకులు ఉంటేనే ఈ కౌన్సెలింగ్‌లో పాల్గొనేలా కఠిన నిర్ణయం తీసుకున్నది. ఇదే విధానాన్ని ఇంజినీరింగ్ సీట్ల భర్తీలోనూ అమలు చేయాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఎప్ సెట్ లో ర్యాంకు రాకపోయినా మేనేజ్ మెంట్ కోటాలో సీట్లు పొందుతున్నారు. కానీ, మెడికల్ అడ్మిషన్ల విధానం అమలు చేస్తే.. ర్యాంకు ఉన్న వారికే మేనేజ్ మెంట్ కోటాలో సీట్లు పొందే అవకాశం ఉంటుంది. తద్వారా క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను ప్రోత్సహించినట్టు అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

బుధవారం । 12 । నవంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com



# యాజమాన్య కోటాకు ఆన్‌లైన్!

## ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు క్రమబద్ధీకరణ దిశగా సర్కారు అడుగులు

- విధివిధానాల తయారీకి అధికారులకు సూచన
- వచ్చే ఏడాది నుంచే అమల్లోకి తెచ్చేలా కసరత్తు

సాక్షి, హైదరాబాద్: ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో యాజమాన్య కోటా సీట్ల కేటాయింపును క్రమబద్ధీకరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. నీట్ తరహాలో ఆన్‌లైన్ విధానం తీసుకొచ్చే ఆలోచనలో ఉంది. ఇందుకు సంబంధించిన కసరత్తు వేగంగా జరుగుతున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇది అమల్లోకి వచ్చే వీలుందని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణ కోసం ప్రభుత్వం ఇప్పటికే ఓ కమిటీని వేసింది. ఇదే తరహాలో ఆన్‌లైన్ విధానంలో యాజమాన్య కోటా సీట్ల భర్తీపై ప్రత్యేక కమిటీ వేయాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన విధివిధానాలు ఎలా ఉండాలో సూచించాలని

మిగతా 12వ పేజీలో ▶

# విద్యా విధానంపై త్వరలో నివేదిక



## ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ విద్యా విధానంపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి మంగళవారం మీడియాకు తెలిపారు. విద్యా విధానంలో డిజిటల్, ఏఐ పాత్రపై తాను పరిశీలన చేశానని, ఈ అంశాలతో కూడిన సమగ్ర నివేదికను అందించబోతున్నానని చెప్పారు. తెలంగాణ విద్యా విధానంపై ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు నేతృత్వంలో ప్రభుత్వం కమిటీ వేసిన విషయం తెలిసిందే. ఇందులో బాలకిష్టారెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్నారు. ఒక్కో అధికారి ఒక్కో విభాగానికి సంబంధించిన అంశాలను పరిశీలించారు. తుది నివేదికను ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అన్ని విభాగాలు అవసరమైన సిఫార్సులు చేసేందుకు సిద్ధమవుతున్నాయి.

# యాజమాన్య కోటాకు ఆన్‌లైన్!

▶ మొదటి పేజీ తరువాయి

విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరింది. ఇతర రాష్ట్రాల్లో ఏం చేస్తున్నారో కూడా పరిశీలించాలని సూచించింది. త్వరలో దీనిపై ప్రభుత్వం సమావేశం నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. అవకతవకలకు పాల్పడే కాలేజీల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజా కసరత్తు ప్రారంభమైనట్లు అధికారులు చెబుతున్నారు.

**కేటగిరీ వారీగా ఫీజులు**

రాష్ట్రవ్యాప్తంగా 1.16 లక్షల ఇంజనీరింగ్ సీట్లున్నాయి. ఇందులో 70 శాతం కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తున్నారు. మిగిలిన 30 శాతం సీట్లను యాజమాన్యాలు భర్తీ చేసుకుంటున్నాయి. ఇందులో 15 శాతం ప్రవాస భారతీయులకు ఇవ్వాలి. అయితే ఈ కేటగిరీ కింద పెద్దగా భర్తీ కావడం లేదు. దీంతో ఈ సీట్లను కూడా యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా కేటాయిస్తున్నాయి. వాస్తవానికి 'బి'కేటగిరీ సీట్లకు కన్వీనర్ కోటా కింద నిర్ధారించిన ఫీజునే తీసుకోవాలి. కానీ బ్రాంచీని బట్టి అనధికారికంగా ఒక్కో సీటుకు రూ.6 లక్షల నుంచి రూ.18 లక్షల వరకూ వసూలు చేస్తున్నాయనే ఆరోపణలున్నాయి. ఈఏపీసెట్‌లో ర్యాంకు రాకున్నా, డబ్బులున్న వారికి యాజమాన్య కోటా సీట్లు కట్టబెడుతున్నారని విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. కంప్యూటర్ సైన్స్ బ్రాంచీలకు మరింత భారీగా ప్రైవేటు యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయని ఆరోపిస్తున్నాయి. యాజమాన్యాల తీరుపై అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వస్తుండటంతో..ఈ కోటా సీట్ల భర్తీకి ఆన్‌లైన్ విధానం తేవాలని అధికారులు ప్రభుత్వానికి పలుమార్లు సూచించారు. కన్వీనర్ కోటా కన్నా రెండు రెట్లు ఎక్కువ ఫీజుతో 'బి'కేటగిరీ సీట్లు, మరో రెండు రెట్ల ఫీజుతో ఎన్ఆర్ఐ కోటా ('సి'కేటగిరీ) ఇచ్చే విధానాన్ని పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి. ఇదే విధానం తెలంగాణలో తేవాలని ఉన్నత విద్యా మండలి గతంలో సూచించింది. ఇది కూడా మెరిట్ ప్రకారం ఇవ్వాలని సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి కూడా దీనిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

**యాజమాన్యాల నుంచి మిశ్రమ స్పందన**

యాజమాన్య కోటా సీట్ల భర్తీపై ప్రైవేటు యాజమాన్యాల నుంచి మిశ్రమ స్పందన వస్తోందని అధికారులు చెబుతున్నారు. కొన్ని కాలేజీలు దీన్ని సమర్థిస్తున్నాయి. సీట్ల కోసం రాజకీయ నాయకులు, పలు సంఘాల ఒత్తిడి పెరిగిందని, ఆన్‌లైన్ విధానం ఉంటే ఈ తలనొప్పి ఉండదని ఓ ప్రైవేటు కాలేజీ నిర్వాహకుడు తెలిపారు. అయితే ఫీజుల విషయంలోనే కొంత సానుకూలత కోరుతున్నామని అన్నారు. అరకొర ఫీజులు పెడితే మంచి ఫ్యాకల్టీని సమకూర్చుకోలేమని, మౌలిక వసతులు కల్పన కష్టమవుతుందని చెప్పారు. అయితే మధ్య స్థాయి కాలేజీలు మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. కన్వీనర్ కోటాలో ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా రావడం లేదని, యాజమాన్య కోటా సీట్లను కూడా ప్రభుత్వమే భర్తీ చేస్తే కాలేజీల మనుగడ కష్టమనే భావన వ్యక్తం చేస్తున్నాయి.

**త్వరలో ప్రభుత్వానికి లేఖ**



ఇంజనీరింగ్ యాజమాన్య కోటా సీట్ల భర్తీని ఆన్‌లైన్ చేయాలని గతంలోనే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం. దీనిపై త్వరలోనే మరో లేఖ రాయబోతున్నాం. ఈ విధానం అనేక సమస్యలను పరిష్కరిస్తుంది. కాబట్టి వీలైనంత త్వరగా యాజమాన్య కోటా సీట్ల భర్తీపై స్పష్టత ఇచ్చేలా ప్రభుత్వానికి పూర్తి వివరాలు అందజేస్తాం.

– ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి
(ఉన్నత విద్యా మండలి చైర్మన్)

# ఫార్మసీ పరీక్షలు మళ్లీ నిర్వహించలేం!

- సప్లిమెంటరీ రాసుకోండి.. స్పష్టం చేసిన విద్యాశాఖ కార్యదర్శి
- ప్రైవేటు కాలేజీల సమ్మెతో గైర్హాజరైన 7 వేల మంది విద్యార్థులు
- విద్యార్థుల్లో ఆందోళన.. సీఎంను కోరుతామన్న 'ఫాతి'

హైదరాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు కాలేజీల సమ్మెతో పరీక్షలకు దూరమైన ఫార్మసీ విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. సమ్మె సమయంలో నిర్వహించిన పరీక్షలను మళ్లీ నిర్వహించలేమని, సప్లిమెంటరీ పరీక్షలు రాసుకోవాలని విద్యార్థులకు విద్యా శాఖ స్పష్టం చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల డిమాండ్‌తో ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలు ఈ నెల 3 నుంచి నాలుగు రోజుల పాటు సమ్మె చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఈనెల 4వ తేదీ నుంచే బీ-ఫార్మసీ ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. జేఎన్టీయూ పరిధిలో మొత్తం 63 ఫార్మసీ కాలేజీలు ఉండగా.. ఏడున్నర వేల మందికిపైగా విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉంది. కానీ కాలేజీల సమ్మె నేపథ్యంలో జేఎన్టీయూ క్యాంపస్‌కు చెందిన రెండు కాలేజీలు, మరో ఏడు ప్రైవేటు కాలేజీలు మాత్రమే పరీక్షలు నిర్వహించాయి. మొత్తం విద్యార్థుల్లో 9శాతం మంది మాత్రమే రాశారు. సమ్మె ఈనెల 7న ముగిసినా.. అప్పటికే అనాటమీ-ఫిజియాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ పరీక్షలు పూర్తయ్యాయి. వీటికి గైర్హాజరైన విద్యార్థులకు ఆ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని కాలేజీలు జేఎన్టీయూను అభ్యర్థించాయి. కానీ దీనికి విద్యాశాఖ కార్యదర్శి అంగీకరించలేదని తెలిసింది. పరీక్షలు మళ్లీ నిర్వహించలేమని, విద్యార్థులు సప్లిమెంటరీ రాసుకోవాలని స్పష్టం చేసినట్టు సమాచారం. దీనితో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. పరీక్షలు మళ్లీ నిర్వహించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తామని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సంఘాల సమాఖ్య (ఫాతి) తెలిపింది.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, మంగళవారం 11 నవంబర్ 2025

# వర్సిటీ ఇచ్చాక.. ఎన్‌వోసీ ఎందుకు?

- డీమ్డ్ వర్సిటీలు, ఆఫ్ క్యాంపస్‌లకు అనుమతులపై కేంద్రం స్పందన
- సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రదాన్ లేఖ

హైదరాబాద్, నవంబర్ 10 (నమస్తే తెలంగాణ) : డీమ్డ్ యూనివర్సిటీలు, ఆఫ్ క్యాంపస్‌లకు అనుమతులపై సీఎం రేవంత్‌రెడ్డి లేఖపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డికి స్వయానా ఆయన ఓ ఘాటు లేఖ రాశారు. వీటి ఏర్పాటుకు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఎన్‌వోసీ అవసరంలేదని ధ్రువీకరించారు. ఇలాంటి మార్గదర్శకాలేవీ లేవన్నారు. 'డీమ్డ్ వర్సిటీలు, ఆఫ్ క్యాంపస్‌ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన స్టేట్ యూనివర్సిటీలు నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) జారీచేస్తున్నాయి. స్టేట్ యూనివర్సిటీలు రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నాయి. ఈ తరుణంలో మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్‌వోసీ కోరేందుకు ప్రత్యేక నిబంధనలు ఎందుకు? అంటూ లేఖలో ప్రశ్నించారు. ఈ రకమైన నిబంధన అవసరమే లేదు. ఎందుకంటే ఇది ఎన్‌వోసీల జారీ ప్రక్రియను సులభతరం చేస్తుంది. నకిలీని తగ్గిస్తుందని లేఖలో ప్రస్తావించారు. యూజీసీ 2019 మార్గదర్శకాలు(ఇన్‌స్టిట్యూషన్స్), డీమ్డ్ టూ బీ యూనివర్సిటీస్‌లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేదా స్టేట్ యూనివర్సిటీల నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలన్న నిబంధన ఏది లేదు. వీటిని స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రమే యం అవసరమని గుర్తించి, యూజీసీ 2023 మార్గదర్శకాల ప్రకారం అవకాశం కల్పించాం. ప్రభుత్వానికి చెందిన స్టేట్ యూనివర్సిటీ ఒకసారి ఎన్‌వోసీ ఇచ్చాక, మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్‌వోసీ అవసరంలేదు అని లేఖలో పేర్కొన్నారు.

**అసలేం జరిగిందంటే..**

యూజీసీ పలు విద్యాసంస్థలకు డీమ్డ్ హోదా కల్పిస్తున్నది. ఆఫ్ క్యాంపస్ సెంటర్లకు అనుమతులు ఇస్తున్నది. ఈ వర్సిటీలపై కాంగ్రెస్ సర్కారు మొదటి నుంచి తీవ్ర అసంతృప్తితో ఉంది. సీట్ల భర్తీ, ఫీజులు సహా అకాడమిక్ అంశాల్లో ప్రభుత్వ నియంత్రణ లేకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. 'తమ రాష్ట్రంలో విద్యాసంస్థను ఏర్పాటు చేస్తున్నప్పుడు మా అజమాయిషీ ఉండొద్దా? నీళ్లు ఇచ్చేది మేమే. కరెంట్ ఇచ్చేది మేమే. శాంతిభద్రతలు చూసేది మేమే. అన్ని రకాల వసతులు కల్పించేది మేమే. కానీ మా నియంత్రణ ఉండకూడదా..? మమ్మల్ని సంప్రదించిన తర్వాతే కొత్తగా ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీలు మంజూరు చేయాలని ఘాటు లేఖ రాసింది. తాము ఎన్‌వోసీ ఇస్తేనే కొత్త వర్సిటీలకు అనుమతులు ఇవ్వాలని కోరింది. ఇటీవలే ఇదే అంశం హైకోర్టుకు కూడా చేరింది. రాష్ట్ర ప్రభుత్వ లేఖపై సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ లేఖ ద్వారా స్పందించారు. డీమ్డ్ వర్సిటీలు, ఆఫ్ క్యాంపస్ సెంటర్లకు జేఎన్టీయూ, ఓయూ సహా పలు వర్సిటీలు ఎన్‌వోసీలు జారీచేస్తున్నాయి. ఎన్‌వోసీ కోసం దరఖాస్తు చేసిన తర్వాత 60 రోజుల్లోపు వర్సిటీ ఆమోదించాలి.. లేదంటే తిరస్కరించాలి. పెండింగ్‌లో పెడితే 60 రోజుల తర్వాత ఎన్‌వోసీ జారీ (డీమ్డ్ టూ బీ అప్రూవల్) అయినట్టుగానే పరిగణిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఏం చేయలేకపోతున్నది.

ఈనాడు
సోమవారం నవంబరు 10, 2025

# 'సీపీగెట్' చివరి విడత సీట్ల కేటాయింపు పూర్తి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్(టీజీ సీపీగెట్) చివరి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ ఆదివారం పూర్తయినట్లు కన్వీనర్ పాండురంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 13,562 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోగా.. 6,943 మందికి సీట్లు దక్కినట్లు వెల్లడించారు. ఈ నెల 11వ తేదీలోపు విద్యార్థులు కోర్సు రుసుమును కళాశాలలో చెల్లించాలని పేర్కొన్నారు.

ఆదివారం | 9 | నవంబర్ | 2025
హైదరాబాద్ | www.sakshi.com

# జేఈఈపై మనోళ్లకు తగ్గుతున్న ఆసక్తి

**ప్రత్యేక కోచింగ్‌కన్నా స్థానిక కాలేజీల్లో చేరడమే మేలని అభిప్రాయం**

**రాష్ట్ర కాలేజీల్లో బీటెక్ చేసినా సాఫ్ట్‌వేర్ కొలువులు సాధించొచ్చని భావన**

**గతంతో పోలిస్తే టాపర్లలోనూ తగ్గిన తెలుగు విద్యార్థుల సంఖ్య**

సాక్షి, హైదరాబాద్: జాతీయ స్థాయి ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశపరీక్ష (జేఈఈ) మెయిన్‌పై రాష్ట్ర విద్యార్థుల్లో ఆసక్తి తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. అందుకే ప్రత్యేక శిక్షణ పొందుతున్న విద్యార్థుల సంఖ్యతోపాటు ర్యాంకులు సాధించే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కోవిడ్ వ్యాప్తికి ముందు తెలుగు విద్యార్థులకే జేఈఈ మెయిన్‌లో ఎక్కువ ర్యాంకులు వచ్చేవని... నూటికి నూరు పర్సంటైల్ సాధించిన తెలుగు విద్యార్థులు కనీసం 10 మంది అయినా నిలిచేవారన్న వాదన వినిపిస్తోంది. కానీ 2023లో జేఈఈ మెయిన్ టాపర్లలో కేవలం ఐదుగురు తెలుగు రాష్ట్రాల విద్యార్థులే నిలవగా ఈ ఏడాది టాప్-100లో నిలిచిన తెలుగు విద్యార్థుల సంఖ్య కేవలం రెండుకు పడిపోయింది.

**తగ్గుతున్న సంఖ్య**

రాష్ట్రంలో జేఈఈ మెయిన్ రాసే వారి సంఖ్య ఏటా తగ్గుతోంది. ఈ స్థానంలో రాష్ట్ర ఎంసెట్‌కు దరఖాస్తులు పెరుగుతున్నాయి. తెలంగాణ నుంచి 2014లో జేఈఈ రాసిన వారి సంఖ్య సుమారు 2 లక్షలు ఉండగా ఇప్పుడు 1.30 లక్షలకు పడిపోయింది. అదే సమయంలో రాష్ట్ర ఎంసెట్ రాసే వారి సంఖ్య 2018లో 1.47 లక్షలు ఉండగా 2022లో ఇది 1.61 లక్షలకు పెరిగింది.

**రాష్ట్ర కాలేజీల్లోనూ కొత్త కోర్సులతో..**

జేఈఈ కోసం విద్యార్థులు ప్రత్యేక కోచింగ్ తీసుకోవాలి. 2023కు ముందు వరకు జేఈఈ కోసం రాష్ట్ర విద్యార్థులు ఎక్కువగానే ఈ తరహా కసరత్తు చేశారు. కానీ ఇప్పుడు రాష్ట్రంలో కంప్యూటర్ కోర్సులు పెరగడం, బీటెక్ అర్హతతోనే సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు పొందొచ్చని భావిస్తున్నారు. ఈ కారణంగానే జేఈఈని తెలుగు విద్యార్థులు తేలికగా తీసుకుంటున్నారని కొన్నేళ్లుగా జేఈఈ శిక్షణ ఇస్తున్న అధ్యాపకుడు ఎంఎన్ రావు అన్నారు. జేఈఈలో పోటీ పెరగకపోతే నాణ్యమైన విద్యార్థులు జాతీయ ఇంజనీరింగ్ కాలేజీలకు దూరమయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. మరోవైపు జేఈఈ సిలబస్ కఠినంగా ఉంటోందని.. దాన్ని మార్చాలని అన్ని రాష్ట్రాలూ కేంద్ర విద్యాశాఖను కోరడంతో దీనిపై ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఓ నిపుణుల కమిటీని వేసింది. కమిటీ నివేదిక అందితే వచ్చే సంవత్సరం మార్పులు ఉండొచ్చని భావిస్తున్నారు.

**జేఈఈ మెయిన్‌కు హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య ఇలా..**

| సంవత్సరం | దరఖాస్తులు | హాజరైన వారు |
|---|---|---|
| 2014 | 13,57,002 | 12,90,028 |
| 2015 | 13,56,765 | 12,03,453 |
| 2016 | 12,34,760 | 12,07,058 |
| 2017 | 11,86,454 | 11,22,351 |
| 2018 | 11,35,084 | 10,74,319 |
| 2019 | 12,37,892 | 11,47,125 |
| 2020 | 11,74,939 | 10,23,435 |
| 2021 | 10,48,012 | 9,39,008 |
| 2022 | 10,26,799 | 9,05,590 |
| 2023 | 1162398 | 11,13,325 |
| 2024 | 1315110 | 11,12,000 |
| 2025 | 1311520 | 12,58,200 |

ఆదివారం | హైదరాబాద్
09.11.2025
www.v6velugu.com
ప్రభాత
వెలుగు

# సీఎం మాటలకు భయపడే కాలేజీలు తెరిచారు

- ప్రైవేటు కాలేజీలు డొనేషన్ల పేరుతో దోచుకుంటున్నాయన్న సీఎం వ్యాఖ్యలు నిజమేనేమో: శ్రీనివాస్ గౌడ్

**బషీర్‌బాగ్, వెలుగు:** ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు డొనేషన్ల పేరుతో కోట్లు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిజమే కావొచ్చనని మాజీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆ మాటలకు భయపడే యాజమాన్యాలు కాలేజీలను ఓపెన్ చేశాయని వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులకు అన్యాయం చేసే ఏ పార్టీనైనా వ్యతిరేకిస్తామని చెప్పారు. తమ పదేండ్ల పాలనలో ఎన్ని ఫీజు బకాయిలు ఉన్నాయో, ఈ రెండేండ్ల కాంగ్రెస్ హయాంలో ఎన్ని ఉన్నాయో లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఎవరెంత బకాయి పెట్టారో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. కాలేజీల యాజమాన్యాలు బకాయిల పేరుతో విద్యార్థులను , సిబ్బందిని వేధిస్తే తాము చూస్తూ ఉండబోమని హెచ్చరించారు. ఈ నెల 15న ఫీజు పోరు పేరిట విద్యార్థి సంఘాలు,




రాజకీయ పార్టీ నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. కాగా, బీఆర్ఎస్ కంటే మెరుగ్గా పాలన అందిస్తారనే కాంగ్రెస్‌కు ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారని, తాము చేసిన తప్పిదాలు కాంగ్రెస్ చేయొద్దనే ఆ పార్టీని ఎన్నుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకుడు సంజయ్, కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకుడు హరికృష్ణ, తెలంగాణ యూనివర్సిటీ జేఏసీ నాయకుడు సాహిత్, జూనియర్ న్యాయవాదుల సంఘం రాష్ట్ర నేతలు పాల్గొన్నారు.

ఆదివారం నవంబరు 9, 2025 ఈనాడు

# 'ఇంజినీరింగ్' దందాకు చెక్ పడేనా?

## సీఎం రేవంత్ వ్యాఖ్యల నేపథ్యంలో చర్చ

ఈనాడు, హైదరాబాద్: 'వచ్చే విద్యా సంవత్సరం ఇంజినీరింగ్ సీట్లకు డొనేషన్లు ఎలా వసూలు చేస్తారో చూస్తా' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించిన నేపథ్యంలో యాజమాన్య కోటా సీట్ల దందా అంశం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో మొత్తం ఇంజినీరింగ్ సీట్లలో కన్వీనర్ కోటా 70%, బి కేటగిరీ(యాజమాన్య కోటా) 30% ఉంటాయి. కౌన్సెలింగ్ ద్వారా కన్వీనర్ సీట్లను ఎప్‌సెట్ ర్యాంకు ఆధారంగా కేటాయిస్తున్నారు. వాటికి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరు చేస్తోంది. ఇక బి కేటగిరీ సీట్లను ఆయా కళాశాలలే భర్తీ చేసుకుంటున్నాయి. వీటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదు. నిబంధనల ప్రకారమైతే.. దరఖాస్తులను ఆహ్వానించి, జేఈఈ మెయిన్, ఎప్‌సెట్ ర్యాంకు, అవీ లేకుంటే ఇంటర్‌మీడియట్ మార్కుల ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి. వీటికి కూడా ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు(కన్వీనర్ కోటా రుసుం)నే వసూలు చేయాలి. అయితే బీటెక్ సీట్లకు ఉన్న డిమాండును కళాశాలలు సొమ్ము చేసుకుంటున్నాయి. కళాశాలల స్థాయి, బ్రాంచిని బట్టి ఒక్కో సీటుకు రూ.4 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. బీటెక్‌లో ఏటా లక్ష మంది ప్రవేశాలు పొందుతున్నారు. వారిలో బి కేటగిరీ కింద 20 వేల మంది చేరుతున్నారు. ఒక్కో విద్యార్థికి సగటున రూ.5 లక్షలనుకున్నా.. రూ.వెయ్యి కోట్లు అక్రమంగా వసూలు చేస్తున్నారన్నది అంచనా. ఆ మొత్తాన్ని ఆయా కళాశాలలు ఆదాయంగా చూపడం లేదన్న ఆరోపణలున్నాయి.

# ఉన్నత విద్యామండలి చైర్మెన్‌కు వినతి



**నవతెలంగాణ-ఉస్మానియా యూనివర్సిటీ**

డిప్యూటీ ఈవో ఉద్యోగాలకు ఎంఈడీ కోర్సునే అర్హతగా ప్రకటించాలని, ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలక్రిష్ణరెడ్డిని గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్‌లు కోరారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ ప్రభుత్వంతో చర్చించి సరైన నిర్ణ యం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎడవల్లి సైదులు, మంత్రి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 3వ పుదుచ్చేరి చరిత్ర మహాసభలు



**నవతెలంగాణ-సుల్తాన్ బజార్**

చారిత్రాత్మక చిట్యాల ఐలమ్మ విశ్వవిద్యాలయంలో పురాతనమైన బ్రిటీష్ రెసిడెన్సీ పుదుచ్చేరి చరిత్ర కాంగ్రెస్ మూడవ సమావేశాలు శనివారం కోఠిలోని వీర నారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ బ్రిటీష్ రెసిడెన్సీలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొ.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ మానవ అభివృద్ధి వికాసానికి భాష ఎంతో అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్‌లో మనం ఎదుర్కొబోయో సవాళు అధిగమించటానికి, నూతన సాంకేతిక రంగంలో జరుగుతున్న పురోగతిని ప్రత్యేకంగా ఎఐ టెక్నాలజీని వినియోగించాలన్నారు. ప్రత్యేకించి చరిత్ర భాష, వాతావరణం, మానవ సమాజం మీద ఎలా పడుతోందో వివరించారు. వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ వీసీ ప్రొ. సూర్య దనుంజయ్ మాట్లాడుతూ.. బాషా ఎలా పరిరక్షించకుంటూ భవిష్యత్తు వారికి అందజేయాలని వివరించారు. ఐలమ్మ యూనివర్సిటీలో ఈ సభలు నిర్వహించడం తమకు గుర్తింపు వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.బాలకిష్టా రెడ్డి, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. సూర్య ధనుంజయ్, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ డైరెక్టర్ డా.తేజస్వివి, యార్లగడ్డ, పీడబ్ల్యూహెచ్‌సీ అధ్యక్షుడు ప్రొ.అరవింద్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రొ.సందీప్ కుమార్ దాసరి, లోకల్ సేకరెటరి డా.పి.అరుణ, ఉస్మానియా యూనివర్సిటీ డీన్ యూజీసీ, మిడివల్ సెక్షనల్ ప్రెసిడెంట్ ప్రొ. బి.లావణ్య, మేడన్ సెక్షనల్ ప్రెసిడెంట్ ప్రొ.విజయ్ బాబు (కె.యు), ప్రొ.అబ్దుల్ తహ, ప్రొ.పరిధ, ప్రొ.శ్రీనివాస్, డా.జితేందర్ రెడ్డి, డా.రామ నాయుడు, డా.బండి.శ్రీనివాస్, డా.పోతన, డా.సియచ్ సైదులు, పలువురు చరిత్ర కారులు, పీహెచ్‌డీ విద్యార్థులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

శనివారం । 8 । నవంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

## కాలేజీ విద్యా కమిషనర్‌పై వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం**

సాక్షి, హైదరాబాద్: ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల సమాఖ్య ప్రతినిధులు కాలేజీ విద్యా కమిషనర్ దేవసేన పట్ల అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడాన్ని తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఆ వ్యాఖ్యలను ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని, అసంబద్ధంగా మాట్లాడటం సరికాదని సూచించారు. ఏవైనా అభ్యంతరాలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని, అలా కాకుండా ఇష్టానుసారంగా మాట్లాడొద్దని హితవు పలికారు.

## కమిటీల పేరుతో కాలయాపన చేస్తే సహించబోం

**ఎంపీ ఆర్.కృష్ణయ్య**


ఉన్నత విద్యామండలి ఎదుట బైఠాయించిన ఆర్.కృష్ణయ్య

నాంపల్లి (హైదరాబాద్): ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలంటూ విద్యార్థులు చేపట్టిన ఉన్నత విద్యామండలి ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపుతో విద్యార్థులు శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయానికి పోటెత్తారు. విద్యార్థులను కట్టడి చేయడానికి పోలీసులు రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయం ప్రధాన గేట్లను మూసివేశారు. నిరసన తెలపడానికి వచ్చిన విద్యార్థులు తొలుత రంగారెడ్డి జిల్లా టీఎన్జీఓ కార్యాలయంలో వేచి ఉన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు రంగారెడ్డి జిల్లా టీఎన్జీఓ కార్యాలయంలో నుంచి ఒక్కసారిగా ఉన్నత విద్యామండలి కార్యాలయానికి ర్యాలీగా దూసుకొచ్చారు. పోలీసులు ఎట్టకేలకు శాంతియుత వాతావరణంలో ఆందోళన కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరితే కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తోందని దుయ్యబట్టారు. విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకుండా కాంట్రాక్టర్లకు చెందిన బిల్లులు మాత్రం చెల్లిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎక్కడ వెనుకబడి ఉన్నారు?

- పరీక్షలపై ఇంటర్ బోర్డ్ ప్రత్యేక దృష్టి
- ముఖ్యమైన అంశాలపై పునఃశ్చరణ
- ప్రతీ కాలేజీలో సీసీ కెమెరాల ఏర్పాటు



సాక్షి, హైదరాబాద్: పరీక్షలపై ఇంటర్ బోర్డ్ ప్రత్యేక దృష్టి పెట్టింది. బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య క్షేత్రస్థాయి ఇంటర్ అధికారులతో రెండు రోజులుగా టెలి కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈసారి పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాలేజీల్లో పునఃశ్చరణ, విద్యార్థులు, అధ్యాపకుల హాజరును ఇక నుంచి రెగ్యులర్‌గా పర్యవేక్షించాలని అధికారులకు చెబుతున్నారు. వరుసగా క్లాసులకు హాజరవ్వని విద్యార్థులకు సంబంధించిన తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడాలని, కారణాలు తెలుసుకోవాలంటున్నారు. ఇంటర్ బోర్డ్ ప్రతీ కాలేజీని సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తోంది. కాలేజీల్లోని కెమెరాలు బోర్డ్ ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేశారు. వీటిని పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా బోధన పద్ధతులు, హాజరు శాతాన్ని గమనిస్తున్నారు. మంచి ఫలితాలు సాధించిన కాలేజీలకు ఈసారి ప్రోత్సాహకాలు ఇచ్చే ప్రతిపాదన కూడా చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.

**జేఈఈ, నీట్‌పై కూడా....**

ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు నీట్, జేఈఈపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. నవంబర్ నెలాఖరు నుంచి మరింత పెంచాలని నిర్ణయించారు. అన్ని కాలేజీల్లోనూ అవసరమైతే ప్రత్యేక నిపుణులను కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. జాతీయ పోటీ పరీక్షలకు రూ.లక్షల్లో వెచ్చించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఇంటర్ కాలేజీల్లో మెరుగైన శిక్షణ ఇస్తామని తల్లిదండ్రులకు కాలేజీల సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. నీట్, జేఈఈ మెయిన్స్‌కు సన్నద్ధమయ్యే విద్యార్థులు ఏయే చాప్టర్లలో మెరుగ్గా ఉన్నారు? ఎందులో వెనుకబడి ఉన్నారు? అనే వివరాలను ప్రతీ కాలేజీ జిల్లా అధికారులకు పంపుతోంది. జిల్లా అధికార బృందం వీటిని విశ్లేషించి అవసరమైన సలహాలు ఇస్తోంది. దీని ఆధారంగా విద్యార్థులకు మరింత మెరుగైన శిక్షణ ఇవ్వొచ్చని నిర్ణయించారు. నీట్, మెయిన్స్‌కు అవసరమైన మెటీరియల్ రూపకల్పనలోనూ అధికారులు ఈసారి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. కొన్నేళ్లుగా వస్తున్న ప్రశ్నల నమూనాలను నిశితంగా పరిశీలించి, వాటి ఆధారంగానే మాదిరి ప్రశ్నపత్రాలు, మెటీరియల్ రూపొందించినట్టు అధికారులు చెబుతున్నారు.

### మెరుగైన ఫలితాలు ఆశిస్తున్నాం

ఈ ఏడాది ఇంటర్ ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని ఆశిస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కాలేజీలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. సీసీ కెమెరాల ఏర్పాటు, నిరంతర పర్యవేక్షణ జవాబుదారీతనాన్ని పెంచాం. పోటీ పరీక్షలకు కూడా ప్రభుత్వ కాలేజీల విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నాం. బయట కోచింగ్ కేంద్రాలకన్నా నాణ్యమైన శిక్షణ ఇవ్వబోతున్నాం.

– కృష్ణ ఆదిత్య, ఇంటర్ బోర్డ్ కార్యదర్శి

మన తెలంగాణ
శనివారం 8, నవంబర్ 2025



ప్రైవేట్ వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్న డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. చిత్రంలో ఉన్నతాధికారులు

# చర్చలు సఫలం

- బంద్‌ను విరమించిన ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు
- అన్ని నిరసన కార్యక్రమాలు రద్దు
- వెంటనే రూ.600కోట్లు విడుదల చేస్తామని డిప్యూటీ సిఎం భట్టి ప్రకటన
- మిగిలిన రూ.300 కోట్లు త్వరలో క్లియర్ చేస్తామని హామీ
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కమిటీ ఏర్పాటుకు అంగీకారం

**మన తెలంగాణ**/హైదరాబాద్ : ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో శుక్రవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చర్చలు జరిపారు. ప్రభుత్వ హామీల పట్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు సానుకూలంగా స్పందించాయి. అన్ని నిరసన కార్యక్రమాలు అన్ని రద్దు చేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్(ఫతి) ప్రకటించింది. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల జాప్యాన్ని నిరసిస్తూ ప్రైవేట్ వృత్తి విద్య, డిగ్రీ కాలేజీలు ఈనెల 3 నుంచి బంద్ చేపటాయి. ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో కళాశాలలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అడిగిన రూ. 1,500 కోట్లలో రూ. 600 కోట్లు ఇప్పటికే విడుదల చేశామని, మరో రూ. 600 కోట్లు వెంటనే విడుదల చేస్తామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. మిగిలిన రూ. 300 కోట్లు త్వరలో క్లియర్ చేస్తామని వెల్లడించారు. ఫీజు రియంబర్స్‌మెంట్‌కు సంబంధించి ఒక కమిటీ వేయాలని కళాశాలల యాజమాన్యాలు అడిగాయని, త్వరలో ఒక కమిటీ ఏర్పాటు చేసి త్వరితగతిన కమిటీ నివేదిక వచ్చేలా చేస్తామని అన్నారు. ఏ రకమైన సంస్కరణలు అవసరమో చర్చిస్తామని, ఆ కమిటీలో అధికారులతో పాటు యాజమాన్యాల ప్రతినిధులకు అవకాశం కల్పిస్తామన్నారు. ప్రభుత్వంతో తమ చర్చలు సఫలం కావడంతో అన్ని నిరసన కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు ఫతి చైర్మన్ నిమ్మటూరి రమేష్ ప్రకటించారు. సాంత్వన సభను సైతం రద్దు చేసినట్లు ఫతి జనరల్ సెక్రటరీ రవికుమార్ ప్రకటించారు. తామ మాటలను కొన్ని మీడియా సంస్థలు వక్రీకరించాయని పేర్కొన్నారు. విద్యాశాఖ కార్యదర్శి దేవసేనను కానీ, సిఎం కార్యాలయం అధికారులపై, డిప్యూటీ సిఎం ఆఫీసు అధికారులపై తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు.

నవతెలంగాణ శనివారం 8 నవంబర్ 2025

# చర్చలు సఫలం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వంతో ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య (ఫతి) జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో ఈనెల మూడో తేదీ నుంచి తలపెట్టిన ప్రయివేటు కాలేజీల బంద్‌ను విరమించాయి. శుక్రవారం హైదరాబాద్ లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో ఫతి చైర్మెన్ నిమ్మటూరి రమేష్‌బాబు, సెక్రెటరీ జనరల్ రవికుమార్, కోశాధికారి కొడాలి కృష్ణారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె సునీల్‌కుమార్ చర్చలు జరిపారు. కాలేజీ యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు సంబంధించి రూ.1,500 కోట్లు విడుదల చేయాలంటూ ప్రభుత్వాన్ని అడిగారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఇప్పటికే రూ.600 కోట్లు విడుదల చేశామనీ, మరో రూ.600 కోట్లు వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మరో రూ.300 కోట్లు కొద్ది రోజుల్లోనే మంజూరు చేస్తామన్నారు. ఫీజు బకాయిల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందనీ, బంద్‌ను విరమింపజేయాలని కోరారు. ఫతి చైర్మెన్ రమేష్‌బాబు మాట్లాడుతూ రూ.600 కోట్లు వెంటనే విడుదల చేయడానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇవ్వడంతో కాలేజీల బంద్‌ను విరమింపజేయాలని నిర్ణయించామని చెప్పారు. నిరసన కార్యక్రమలన్నీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు సంబంధించి ఒక కమిటీని వేయాలని కోరారు. దీనిపై స్పందించిన భట్టి త్వరలోనే ఒక కమిటీని వేసి త్వరితగతిన నివేదిక వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏ రకమైన సంస్కరణలు అవసరమో చర్చిస్తామనీ, ఆ కమిటీలో అధికారులతోపాటు కాలేజీ యాజమాన్యాల ప్రతినిధులకు అవకాశం కల్పిస్తామని అన్నారు. రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యాశాఖ ఇన్‌చార్జీ కార్యదర్శి శ్రీదేవసేన లేదా ఇతర అధికారులపై తాము ఎలాంటి వ్యాఖ్యానాలు చేయలేదని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో తాము ఒకటి మాట్లాడితే కొన్ని మీడియా సంస్థలు ఆ మాటలను వక్రీకరించాయని అన్నారు. దాన్ని ఖండించామని గుర్తు చేశారు. మూడో తేదీ నుంచి కాలేజీల బంద్ వల్ల కొన్ని పరీక్షలను నిర్వహించలేకపోయామనీ, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారనీ, అందుకు చింతిస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయాల అధికారులతో సంప్రదించి త్వరగా పరీక్షలు నిర్వహించేలా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వంతో చర్చలు సఫలం అయినందున అధ్యాపకుల ప్రదర్శనను రద్దు చేస్తున్నామని సెక్రెటరీ జనరల్ రవికుమార్ చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధ్యాపకుల ప్రదర్శన తప్పు అని కోర్టు చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, విద్యాకార్యదర్శి శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# Hyderabad to showcase AI in healthcare

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana State Council of Higher Education (TGCHE) held a press conference on Friday to announce and promote the upcoming Commonwealth AI Global Summit 2025, set to take place on November 22 and 23 at the Jubilee Hills Convention Centre, Hyderabad. This marks the first time India will host the prestigious summit, which is expected to draw over 2,500 delegates from more than 50 countries, including Commonwealth nations and global partners.

Themed "Encourage – Educate – Empower," the summit will focus on cutting-edge developments in Artificial Intelligence in Medicine, Healthcare Management, and Digital Health Transformation.

The event is being organised by the Commonwealth Medical Association (CMA) in collaboration with the Royal College of Physicians and Surgeons of Glasgow, UK, and the Indian Medical Association (IMA), Banjara Hills.

TGCHE Chairman Professor V Balakista Reddy emphasised the summit's significance, noting that it will address both the promise and the challenges of AI in healthcare. "This is a vital opportunity to explore ethical and regulatory frameworks while advancing AI technologies that can revolutionise medical practice," he said.

Dr Prabhu Kumar Challagali, Organising Chairman and Convener, expressed deep appreciation to the Government of Telangana for supporting the initiative. He announced the launch of a Fellowship Certificate Course on Commonwealth AI and Digital Health Card (FCAD), a first-of-its-kind programme in India, to be conducted by the Royal College of Physicians and Surgeons of Glasgow. "AI is shaping the future of healthcare. Every medical professionalfrom MBBS students to senior practitionersshould attend and benefit from this summit," he urged.

Dr P V Nanda Kumar Reddy, Vice-Chancellor of Kaloji Narayana Rao University of Health Sciences, shared that the university will actively participate in the summit and is adopting villages to train health centres in AI tools and technologies. Dr E Ravindra Reddy, Chairman of the National Action Committee, highlighted how AI is simplifying medical workflows and enhancing diagnostic accuracy.

Organising Secretary Dr J Gopala Krishna extended an open invitation to medical students, doctors, scientists, and healthcare professionals to attend the summit and engage in enriching sessions and workshops.

Distinguished guests expected to attend include Telangana Chief Minister A Revanth Reddy, Deputy Chief Minister. Mallu Bhatti Vikramarka, Health Minister C Damodar Raja Narasimha, I T Minister D Sridhar Babu, T P C C President Bomma Mahesh Kumar Goud, and Special Advisor to the Chief Minister Vem Narender Reddy.

SHORT TAKES

# COMMONWEALTH AI MEET TO BEGIN IN HYD ON NOV. 22

DC CORRESPONDENT
HYDERABAD, NOV. 7

Hyderabad will host the Commonwealth AI Global Summit 2025 on November 22 and 23, bringing together experts from over 50 countries to discuss the expanding role of artificial intelligence (AI) in healthcare. The event is expected to attract around 2,500 delegates, including policymakers, researchers and healthcare professionals.

Registration details are available on the Indian Medical Association Hyderabad website. Announcing the summit, Telangana Council of Higher Education chairman Prof. V. Balakista Reddy said the event — organised by the Commonwealth Medical Association in collaboration with the Royal College of Physicians and Surgeons of Glasgow and the Indian Medical Association — will explore how AI is transforming medicine, healthcare management and digital health systems.

# TGCHE promotes global meet on AI in healthcare, medicine

The Telangana Council of Higher Education, on Friday, addressed the press, promoting the CMA Global Conference 2025 on AI in Healthcare & Medicine, to be held in Hyderabad on November 22 and 23. The conference will deliberate on AI in medicine, healthcare management, and digital health transformation. Vice-Chancellor of Kaloji Narayana Rao University of Health Sciences P.V. Nanda Kumar Reddy said the university is actively participating in the meet and is also adopting villages to provide training in AI tools.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
08.11.2025
www.v6velugu.com

# ప్రైవేట్ కాలేజీల బంద్ విరమణ

## సర్కార్‌‌తో మేనేజ్‌‌మెంట్ల చర్చలు సఫలం

మూడు నాలుగు రోజుల్లో రూ.600 కోట్ల బకాయిల విడుదలకు డిప్యూటీ సీఎం భట్టి హామీ

త్వరలోనే మిగిలిన రూ.300 కోట్లు కూడా చెల్లిస్తామని వెల్లడి



**హైదరాబాద్, వెలుగు:**

ఫీజు రీయింబర్స్‌‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బంద్‌‌ను ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు విరమించుకున్నాయి. ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం ప్రజాభవన్‌‌లో ప్రైవేట్ కాలేజీల మేనేజ్‌‌మెంట్లతో చర్చలు జరిపారు. అనంతరం భట్టి మాట్లాడుతూ.. ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు గతంలో చెప్పినట్టుగా రూ.1,200 కోట్లకు సంబంధించి రూ.600 కోట్లు ఇప్పటికే విడుదల చేశామని తెలిపారు.

మిగతా 11లో

# ప్రైవేట్ కాలేజీల బంద్ విరమణ

(మూడో పేజీ తరువాయి)

మరో మూడు, నాలుగు రోజుల్లో రూ.600 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మిగతా రూ.300 కోట్లకు సంబంధించి ప్రణాళికా బద్ధంగా పరిష్కారం చూపే దిశలో యాక్షన్ ప్లాన్ ప్రకటిస్తామని, త్వరలోనే వాటిని కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. తమ ప్రకటనతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు సానుకూలంగా స్పందించి బంద్‌‌ను విరమించుకుంటున్నట్టు ప్రకటించాయని పేర్కొన్నారు. ఈ నెల 8న లెక్చరర్లతో, ఈ నెల 15న విద్యార్థులతో చేపట్టాలని అనుకున్న కార్యక్రమాలను రద్దు చేశాయన్నారు. ఫీజు రీయింబర్స్‌‌మెంట్ బకాయిలను ప్రతినెలా ఎంతోకొంత తప్పనిసరిగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కళాశాలల సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ వేయాలని గతంలో యాజమాన్యాలు కోరాయని, ఆ కోరిక మేరకు కమిటీని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఫీజు బకాయిలు, కళాశాలల సమస్యలకు సంబంధించి ఎలాంటి సంస్కరణలు అవసరమో అధ్యయనం చేసి త్వరితగతిన నివేదిక ఇవ్వాలని కమిటీని కోరామన్నారు.



ప్రజాభవన్‌‌లో ప్రైవేట్ కాలేజీల మేనేజ్‌‌మెంట్లతో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క. వెంకట్ రెడ్డి

**ఇకపై స్టూడెంట్లను రోడ్లపైకి తీసుకురాం: రవికుమార్**

ఈ నెల 8న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌‌తో హైదరాబాద్‌‌లో సమావేశం నిర్వహించాలనుకున్నామని, అయితే ప్రభుత్వంతో చర్చించాక దాన్ని విరమించుకున్నామని ఫతి సంఘం జనరల్ సెక్రటరీ రవికుమార్ తెలిపారు. "మేం పొరపాటున కోర్టుకు వెళ్లాం. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టవద్దని కోర్టు తెలిపింది. విద్యార్థులను రోడ్ల పైకి తీసుకురావొద్దని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఇకపై విద్యార్థులను బయటకు తీసుకురాం" అని చెప్పారు. ఈ నెల 3 నుంచి సమ్మె చేయడం కారణంగా కొన్ని పరీక్షలు, తరగతులు నిర్వహించలేకపోయామని.. అందుకు చింతిస్తున్నామని ఫతి సంఘం అధ్యక్షుడు నిమ్మటూరి రమేశ్ బాబు అన్నారు. నిలిచిపోయిన పరీక్షలకు సంబంధించి యూనివర్సిటీలతో మాట్లాడి త్వరలోనే తిరిగి నిర్వహిస్తామని తెలిపారు. తమ మాటలను కొన్ని మీడియా సంస్థలు వక్రీకరించాయని.. తాము విద్యాశాఖ కార్యదర్శి శ్రీదేవసేన, ఇతర అధికారులెవరినీ ఒక్క మాట అనలేదన్నారు.

శనివారం | హైదరాబాద్
08.11.2025
www.v6velugu.com
ప్రభాత
వెలుగు

## కాలేజీల ఫెడరేషన్ మీటింగ్ పై
# వారంలో నిర్ణయం తీస్కోండి

**'ఫతి' పిటిషన్‌పై సర్కారుకు హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్, వెలుగు:** ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాబట్టుకోవడానికి అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశం నిర్వహించుకోవాలన్న విజ్ఞప్తిలో తప్పేముందని హైకోర్టు ప్రశ్నించింది. ఎల్‌బీ స్టేడియంలోగానీ, పర్వతపూర్‌లోని అరోరా క్యాంపస్‌లోగానీ బహిరంగ సమావేశం నిర్వహించుకోవడానికి ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇనిస్టిట్యూషన్స్(ఫతి) పెట్టుకున్న దరఖాస్తుపై వారంలోగా నిర్ణయం తీసుకోవాలని సిటీ పోలీసు కమిషనర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బహిరంగ సమావేశం నిర్వహణ కోసం నగర పోలీసు కమిషనర్‌కు పెట్టుకున్న దరఖాస్తుపై ఎలాంటి నిర్ణయం చెప్పకపోవడంతో ఫతి శుక్రవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టారు. ఫతి తరఫు అడ్వకేట్ వాదిస్తూ.. సర్కారు నుంచి రూ. 10 వేల కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు రావాల్సి ఉందన్నారు. సకాలంలో చెల్లింపులు చేయకపోవడంతో 2,200 కాలేజీలపై ప్రభావం పడుతోందన్నారు. సిబ్బందికి వేతనాలు చెల్లించలేకపోవడంతోపాటు నిర్వహణ కష్టంగా మారిందన్నారు. పలు కాలేజీలు మూతపడ్డాయన్నారు. అందుకే బకాయిలు రాబట్టుకోవడంపై కార్యాచరణ నిమిత్తం కాలేజీ నిర్వాహకులతో చర్చించడానికి సమావేశం నిర్వహించాలని అనుమతి కోరుతున్నామన్నారు. ప్రభుత్వ అడ్వకేట్ మహేష్‌రాజె వాదిస్తూ ఈ అంశంపై వివరాలు తెలుసుకోవాల్సి ఉందని, గడువు కోవాలని కోరారు. దీంతో కాలేజీల సమాఖ్య వినతిపత్రంపై వారంలోగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణను జడ్జి క్లోజ్ చేశారు.



### పెన్షన్ వివాదాన్ని పరిష్కరించండి

**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

80 ఏళ్ల మాజీ అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ ఎం.సురేశ్‌కుమార్ పెన్షన్ దరఖాస్తును 8 వారాల్లో పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఏసీబీ కేసులో శిక్ష పడినప్పటికీ, హైకోర్టు కేసు కొట్టివేసినా పెన్షన్, గ్రాట్యుటీ చెల్లించకపోవడాన్ని సవాలు చేస్తూ సురేశ్ కుమార్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు లాయర్ వాదిస్తూ.. సురేశ్ కుమార్ 2006లో పదవీ విరమణ చేశారన్నారు. 2007లో ఏసీబీ కోర్టు దోషిగా ప్రకటించడంతో ప్రభుత్వం పెన్షన్‌తోపాటు గ్రాట్యుటీ నిలిపివేసిందన్నారు. 2024లో ఏసీబీ కోర్టు ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేస్తూ పిటిషనర్‌ను నిర్దోషిగా ప్రకటించిందన్నారు. అయినప్పటికీ బకాయిలతోపాటు పెన్షన్‌ను, గ్రాట్యుటీని చెల్లించడంలేదన్నారు. 12 శాతం వడ్డీతో సహా బకాయిలు చెల్లించాలని కోరారు. పెన్షన్ బకాయిలకు సంబంధించి 2 వారాల్లో వినతిపత్రం సమర్పించాలని పిటిషనర్‌ను జడ్జి ఆదేశించారు.

### “ ఫీజు రీయింబర్స్‌మెంట్ లెక్కలపై సిట్ వేస్తం

2014 నుంచి ఇప్పటివరకు చదువుకున్న విద్యార్థులెవరు? ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందిన సంస్థలెవ్వి? ఇప్పుడు ఎవరెవరికి బకాయిలున్నయ్? అనే విషయంపై సిట్ ఏర్పాటుచేసి విచారణ చేయిస్తం. విద్య.. వ్యాపారం కాదు. మీ వ్యాపార తెలివితేటలు ఇక్కడ ప్రదర్శించొద్దు. మీ స్వార్థం కోసం పిల్లల చదువులకు ఆటంకం కలిగిస్తే యజమానులైనా, రాజకీయపార్టీలైనా కఠినంగా వ్యవహరిస్తం. ప్రైవేటు కాలేజీలకు విడతల వారీగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మూడు నెలలకో, ఆరు నెలలకో బకాయిలు చెల్లిస్తది. కానీ, నిబంధనల ప్రకారం ఫీజు రీయింబర్స్ మెంట్ అడుగుతున్న మీరు (కాలేజీ యాజమాన్యాలు).. మరి ఆ నిబంధనల ప్రకారం కాలేజీలు నడుస్తున్నయా? లేదా? అని అధికారులను తనిఖీలకు పంపితే కాలేజీలకు తాళాలేసుకొని ఎందుకు పోతున్నరు? మీ తీరు వల్ల పోయిన అకడమిక్ ఇయర్ వెనక్కి వస్తదా?

**- సీఎం రేవంత్**

# కాలేజీలు మూసేసినా పట్టింపు లేదా?

- **ఫీజు బకాయిలపై హయ్యర్ ఎడ్యుకేషన్ ముట్టడి**
- **హాజరైన ఆర్.కృష్ణయ్య**

**మెహిదీపట్నం, వెలుగు:** ఫీజు బకాయిల కోసం ఐదు రోజులుగా కాలేజీలు మూసివేసినా ప్రభుత్వానికి పట్టింపు లేదా? అని రాజ్యసభ సభ్యుడు ఆర్: కృష్ణయ్య ఫైరయ్యారు. శుక్రవారం మాసబ్ ట్యాంక్‌లోని హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని బీసీ సంఘాల ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం 24 నెలలుగా బడ్జెట్ విడుదల చేయకుండా అన్యాయమన్నారు. భవనాలకు అద్దె కట్టలేక, లెక్చరర్ల జీతాలు ఇవ్వలేక కాలేజీ యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కొన్ని కాలేజీలు అప్పుల పాలై మూత పడ్డాయని, ఈ సమస్య చిలికి చిలికి తుఫాన్‌గా మారుతోందని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ముఖ్యమైన స్కాలర్ షిప్, ఫీజు బకాయిలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. అనంతరం హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డికి వినతి పత్రం అందజేశారు. గవ్వల భరత్ కుమార్, అనంతయ్య, రాజేందర్, అజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
శనివారం నవంబరు 8, 2025



సమావేశంలో మాట్లాడుతున్న భట్టి. చిత్రంలో సబ్యసాచి ఘోష్, కోమటిరెడ్డి

# కళాశాలల బంద్ విరమణ

- యాజమాన్యాలతో ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి కోమటిరెడ్డి చర్చలు సఫలం
- వెంటనే రూ. 600 కోట్లు విడుదల చేస్తామని భట్టి హామీ
- నిరసన కార్యక్రమాలన్నీ రద్దు చేస్తున్నట్లు ప్రైవేట్ కళాశాలల సమాఖ్య ప్రకటన

ఈనాడు, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కళాశాలల బంద్‌ను విరమిస్తున్నట్లు ప్రైవేట్ ...మిగతా 12లో

# కళాశాలల బంద్ విరమణ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య(ఫతి) ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వం సమాఖ్య ప్రతినిధులను శుక్రవారం మధ్యాహ్నం చర్చలకు ఆహ్వానించింది. ప్రజాభవన్‌లో దాదాపు 4 గంటలపాటు చర్చలు జరిపారు. బకాయిల్లో రూ.1,500 కోట్లు వెంటనే చెల్లించాలని సమాఖ్య అడగడంతో ప్రభుత్వం అంగీకరించింది. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, యావత్ మంత్రిమండలి ఆలోచించి తనను, మంత్రి కోమటిరెడ్డిని చర్చలు జరపాలన్నారని, అందరితో మాట్లాడామన్నారు. బకాయిలకు సంబంధించి సమాఖ్య ప్రతినిధులు అడిగిన మొత్తంలో ఇప్పటికే రెండు విడతల్లో రూ.600 కోట్లు ఇచ్చినందున మరో రూ.600 కోట్లు వెంటనే విడుదల చేస్తామన్నారు. మిగిలిన రూ.300 కోట్లను కొద్దిరోజుల్లోనే ఇస్తామని తెలిపారు. దీంతో ఈ నెల 3 నుంచి జరుపుతున్న బంద్‌ను విరమించుకుంటామని సమాఖ్య ప్రతినిధులు చెప్పారన్నారు. అలాగే ఈ నెల 8న జరపతలపెట్టిన తెలంగాణ అధ్యాపకుల సాంత్వన సభను, 15న నిర్వహించాలనుకున్న విద్యార్థుల మహార్యాలీ లాంటి కార్యక్రమాలను రద్దు చేసుకుంటామని ప్రకటించారని చెప్పారు. బకాయిలకు సంబంధించి ప్రతినెలా ఎంతో కొంత తప్పనిసరిగా విడుదల చేస్తామని భట్టి స్పష్టంచేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన కమిటీ వేసినందున త్వరితగతిన నివేదిక వచ్చేలా విజ్ఞప్తి చేస్తామన్నారు. బోధన రుసుములకు సంబంధించి ఏ రకమైన సంస్కరణలు అవసరమో చర్చిస్తామన్నారు. ఆ కమిటీలో అధికారులతోపాటు యాజమాన్య ప్రతినిధులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు.

## నిలిచిపోయిన పరీక్షలు త్వరితగతిన నిర్వహణ..

సమాఖ్య ఛైర్మన్ ఎన్.రమేష్ మాట్లాడుతూ సమ్మెకు వెళ్లినందున కొన్ని పరీక్షలు నిర్వహించలేకపోయినందుకు చింతిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయ అధికారులతో మాట్లాడి వాటిని త్వరితగతిన నిర్వహించే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. విద్యాశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శిపైగానీ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయాల అధికారులపైగానీ తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఎవరి మనసు గాయపరిచే పనిచేయలేదన్నారు. కొన్ని మీడియా సంస్థలు తమ మాటలను వక్రీకరించాయని, వాస్తవాలను వివరిస్తూ ఐఏఎస్ అధికారుల సంఘానికి ప్రకటన పంపామని తెలిపారు.

సమాఖ్య సెక్రటరీ జనరల్ కేఎస్ రవికుమార్ మాట్లాడుతూ శనివారం నుంచి బంద్ విరమణతోపాటు అన్ని నిరసన కార్యక్రమాలను రద్దుచేస్తున్నామని ప్రకటించారు. సమావేశంలో సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఎస్సీ సంక్షేమశాఖ కార్యదర్శి బుద్ధప్రకాశ్, విద్యాశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి శ్రీదేవసేన, ఇంటెలిజెన్స్ ఐజీ విజయకుమార్, సమాఖ్య కోశాధికారి కొడాలి కృష్ణారావు, ఉపాధ్యక్షుడు అల్జాపూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి సమాఖ్య కృతజ్ఞతలు

సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చినందుకు ప్రభుత్వానికి సమాఖ్య కృతజ్ఞతలు తెలిపింది. అలాగే తమకు సహకరించిన విద్యార్థులు, తల్లిదండ్రులకు సమాఖ్య ప్రతినిధి డాక్టర్ రాందాస్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్ ● శనివారం 8 నవంబరు 2025 ఆంధ్రజ్యోతి

# అక్రమాలకు 'జేఎన్‌టీయూ'



# వక్రభాష్యం

## రిటైర్డు అధికారుల నియామకంపై సర్కారుకు తప్పుడు సమాచారం

## వర్సిటీ వీసీని తప్పుదోవ పట్టిస్తున్న ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో జరుగుతున్న అక్రమాలకు ఉన్నతాధికారులు వక్రభాష్యం చెబుతున్నారా అంటే అవుననే ఉద్యోగులు జవాబిస్తున్నారు. రిటైర్డు అధికారులకు కీలక పదవులను కట్టబెడుతుండడంపై విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఈ విషయమై 'జేఎన్‌టీయూలో ఇదేం పద్ధతి' శీర్షికన ఆంధ్రజ్యోతిలో గురువారం ప్రచురితమైన వార్తకు ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. తక్షణం సమగ్రమైన వివరాలు, సంబంధి ఉత్తర్వుల కాపీలతో సమాచారం పంపాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జేఎన్‌టీయూ ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. సీఎం కార్యాలయం నుంచి ఫోన్ రావడంతో ఏంచేయాలో తోచని ఉన్నతాధికారులు ఉదయం నుంచి రాత్రి వరకు తర్జన భర్జన పడి అర్ధరాత్రి వేళ అరకొర సమాచారంతో ఒక ఈ-మెయిల్‌ను పంపి చేతులు దులుపుకున్నారు.



### సర్వీసులో ఉన్నట్టా..లేనట్టా.!

ప్రస్తుతం జేఎన్‌టీయూలో పనిచేస్తున్న ఫైనాన్స్ అధికారి ఆర్టీసీలో మూడేళ్ల క్రితమే రిటైర్మెంట్ తీసుకున్నారు. ఆయన నియామకం విషయమై రెండేళ్లుగా రికార్డులు సమర్పించమని స్టేట్ ఆడిట్ అధికారులు యూనివర్సిటీ అధికారులకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో అభ్యంతరాలను లేవనెత్తారు. జీఓఎంఎస్ 22 ఉత్తర్వులను అనుసరించి 7వ నిబంధన ప్రకారం ఫైనాన్స్ అధికారి నియామకాన్ని చేపట్టామని ప్రభుత్వానికి సమాచారం ఇచ్చిన

మిగతా 6వ పేజీలో..

# ఫీజు బకాయిలపై చర్చిస్తే తప్పేంటి?

**సభకు అనుమతిపై వారంలోగా నిర్ణయం తీసుకోండి: హైకోర్టు**

హైదరాబాద్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): సమస్యలపై చర్చించుకునేందుకు అనుమతి ఇవ్వాలని అడిగితే తప్పేమిటని హైకోర్టు శుక్రవారం పోలీసులను ప్రశ్నించింది. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై చర్చించే నిమిత్తం ప్రైవేటు కాలేజీ యాజమాన్య సంఘాల సమాఖ్య (ఫాతి) తలపెట్టిన సభకు అనుమతి ఇచ్చే విషయంలో వారం రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అధ్యాపకులు, సిబ్బందితో ఎల్బీస్టేడియంలో ఫాతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించతలపెట్టిన సభకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. దీంతో 'ఫాతి' హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో ప్రభుత్వం నుంచి దాదాపు రూ.10 వేల కోట్లు రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఆ కారణంగా అధ్యాపకులు, సిబ్బందికి జీతాలు చెల్లించ లేకపోవడంతో విద్యా సంస్థలను మూసివేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. దీనిపై నిరసన తెలిపే హక్కు 'ఫాతి'కి ఉందని తెలిపారు. హోంశాఖ తరఫు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజే వాదిస్తూ.. పోలీసుశాఖ నుంచి తనకు ఎలాంటి సూచనలు అందలేదని, అందువల్ల తగిన సమయం ఇవ్వాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం.. సమస్యలపై చర్చించడానికి అనుమతి కావాలని అడుగుతున్నారని, వారి పిటిషన్‌లో తప్పు ఏముందని ప్రశ్నించింది. అనుమతి ఇవ్వకపోతే వారు ఎక్కడికి వెళ్లాలి? ఏం చేయాలని అడిగింది. వారం రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్‌లకు ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# ప్రైవేటు కాలేజీల సమ్మె విరమణ

హైదరాబాద్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గత ఐదురోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలు కొనసాగిస్తున్న సమ్మెకు తెరపడింది. సమ్మెను విరమిస్తున్నట్లు "ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ హయ్యర్ ఇనిస్టిట్యూషన్స్" (ఎఫ్ఏటీహెచ్ఐ-ఫాతీ) ప్రకటించింది. గత సోమవారం నుంచి అన్ని కాలేజీలు మూతపడటంతో పలు వర్సిటీల్లో పరీక్షలు వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సచివాలయంలో ఫాతీ ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశమయ్యారు. ఈ విషయంపై ఇటీవలే ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డి గురువారం సాయంత్రం విద్యాశాఖ కార్యదర్శి శ్రీదేవసేనతోపాటు అన్ని సంక్షేమ శాఖల కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఫీజు బకాయిలపై సుదీర్ఘంగా సమీక్షించారు. అప్పటికప్పుడే సీఎం రేవంత్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో చర్చించి సమ్మె విరమించేలా ఓ నిర్ణయం తీసుకోవాలని సీఎం చెప్పినట్లు తెలిసింది. దీనిపై సుదర్శన్ రెడ్డి శుక్రవారం భట్టితో చర్చించారు. అనంతరం భట్టి, ఫాతీ ప్రతినిధులను చర్చలకు పిలిచి వారితో సమావేశమయ్యారు. చర్చలు ముగిశాక మీడియాతో భట్టి మాట్లాడారు. ఫీజు బకాయిల్లో ఇప్పటికే రూ. 600 కోట్లు విడుదలచేశామని, ఫాతీ ప్రతినిధులు కోరినట్లుగా మరో రూ. 900 కోట్లు త్వరలో విడుదలచేస్తామని అన్నారు. అలాగే ప్రతినెలా బకాయిల్లో ఎన్నోకొన్ని విడుదల చేసేలా ప్రణాళికబద్ధంగా కార్యాచరణ అమలుచేస్తామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో భవిష్యత్తులో చేపటనున్న సంస్కరణలపై కమిటీ వేశామని, సాధ్యమైనంత త్వరలో కమిటీ నివేదిక ఇస్తుందన్నారు.

### శ్రీదేవసేన వ్యాఖ్యలతో బాధపడ్డాం..: రమేశ్ బాబు

ఈనెల 3వ తేదీ నుంచి కొనసాగుతున్న సమ్మెను విరమిస్తున్నట్లు ఫాతీ అధ్యక్షుడు నిమ్మటూరి రమేశ్ బాబు ప్రకటించారు. సమ్మె కారణంగా విద్యార్థులకు జరిగిన ఇబ్బందికి చింతిస్తున్నామని చెప్పారు. వాయిదాపడ్డ పరీక్షలు త్వరలో నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు విద్యాశాఖ కార్యదర్శి శ్రీదేవసేన, ఇతర ఐఏఎస్ అధికారులకు వ్యతిరేకంగా తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు. విద్యాశాఖ కార్యదర్శి శ్రీదేవసేన వ్యాఖ్యలతో బాధపడ్డామని చెప్పారు. కీలక హోదాలో ఉంటూ ప్రైవేటు కాలేజీలను అవమానపరిచేలా మాట్లాడొద్దు అని మాత్రమే తాము చెప్పామని, అయితే తమ వ్యాఖ్యలను వక్రీకరించారని, దీనికి చింతిస్తున్నామని రమేష్ బాబు తెలిపారు. ఫాతీ సెక్రటరీ జనరల్ రవికుమార్ మాట్లాడుతూ చర్చలు విజయవంతం కావడంతో శనివారం జరగాల్సిన అధ్యాపకుల బహిరంగసభ, విద్యార్థుల లాంగ్ మార్చ్ కార్యక్రమాలను రద్దు చేస్తున్నామని ప్రకటించారు.

# అక్రమాలకు 'జేఎన్‌టీయూ' వక్రభాష్యం

(3వ పేజీ తరువాయి)

జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు సదరు అధికారి రిటైర్డు పర్సన్ అన్న అంశాన్ని సర్కారుకు తెలియకుండా కప్పిపుచ్చారు. మరోవైపు అదే జీఓలోని 5వ నిబంధనను (అర్హతా నియమాలను) ఎందుకు చదవడంలేదో అంతుబట్టడం లేదు. అంతేకాకుండా రిటైర్‌మెంట్‌కు ముందు కనీసం రెండేళ్లకు పైగా సర్వీసు ఉన్న వ్యక్తికే ఫైనాన్స్ అధికారిగా మూడేళ్ల పాటు కొనసాగించాలని నిబంధన ఉంది. అయినా మరో మూడేళ్ల పాటు ప్రస్తుత ఫైనాన్స్ అధికారి(రిటైరైన వ్యక్తి)కి పొడిగింపు ఉత్తర్వులు ఎందుకు ఇచ్చారో యూనివర్సిటీ ఉద్యోగులకు, ఇతర అధికారులకు అంతుబట్టడం లేదు. జీఓ22 గురించి వైస్‌చాన్స్‌లర్‌కు, ఇతర ఉన్నతాధికారులకు అవగాహన లేకపోవడమే కారణమా, లేక మరేదైనా లోపాయికారి ఒప్పందం ఉందా అని ఉద్యోగులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, రిటైర్డు ప్రొఫెసర్లకు ఫ్యాకల్టీగా రేపో మాపో నియామక పత్రాలను ఇద్దామనుకున్న జేఎన్‌టీయూ ఉన్నతాధికారుల ఆలోచనను 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తేవడంతో ఆ ప్రతిపాదన(ఫైలు)ను బుట్టదాఖలు చేసినట్లు తెలిసింది.

శనివారం । 8 । నవంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# కాలేజీల బంద్ విరమణ

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వంతో చర్చలు సఫలం

సాక్షి, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకోసం ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు చేస్తున్న ఆందోళన ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. యాజమాన్యాలతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయి. దీంతో విద్యాసంస్థల బంద్‌ను విరమిస్తున్నట్టు ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల సమాఖ్య (ఫతి) ప్రకటించింది. నిరసన కార్యక్రమాలన్నీ రద్దు చేసుకుంటున్నట్టు సమాఖ్య వెల్లడించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ నెల 3వ తేదీ నుంచి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. రూ.1,500 కోట్ల బకాయిలను వెంటనే



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి. చిత్రంలో మంత్రి కోమటిరెడ్డి

విడుదల చేయాలని సమాఖ్య కోరగా, ఇప్పటికే రూ.600 కోట్లు విడుదల చేశామని, మరో రూ.600 కోట్లు నాలుగు రోజుల్లో

మిగతా 3వ పేజీలో ▶

## కాలేజీల బంద్ విరమణ

▶ మొదటి పేజీ తరువాయి

విడుదల చేస్తామని, తర్వాత రూ.300 కోట్లు దశలవారీగా ఇస్తామని ప్రభుత్వం వెల్లడించింది. కాగా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం వేసిన కమిటీ నివేదికను త్వరితగతిన వచ్చేలా చూస్తామని, అవసరమైన సంస్కరణలు చేపడతామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. సాంకేతిక విద్య కమిషనర్ దేవసేనపై తాము ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదని, ఈ అంశాన్ని మీడియా వక్రీకరించి రాసిందని (సాక్షి కాదు) ఫతి అధ్యక్షుడు నిమ్మటూరి రమేశ్‌బాబు ఉప ముఖ్యమంత్రికి వివరణ ఇచ్చారు. కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు సంబంధించి ప్రతినెలా ఎంతో కొంత తప్పనిసరిగా విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేసినట్టు ఫతి నేతలు తెలిపారు.

# బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా?

**కాలేజీలు బంద్ పెడితే ఫీజు రీయింబర్స్‌మెంట్ అడగరా?**

- వచ్చేసారి డొనేషన్లు ఎలా తీసుకుంటారో చూస్తా
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే సహించం
- విద్య సేవ మాత్రమే.. వ్యాపారం కాదు..
- అడ్డగోలుగా అనుమతులివ్వనందుకే బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు
- బకాయిలు రూ.3,600 కోట్లే.. రూ.10 వేల కోట్లని అబద్ధాలు
- ప్రైవేటు విద్యాసంస్థలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం



మీడియాతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థలు నిరవధిక బంద్ పాటించటంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగా లేదని, విడతలవారీగా బకాయిలు చెల్లిస్తామని చెప్పినా వినకుండా కళాశాలలను బంద్ చేసి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా? అని మండిపడ్డారు. రాజకీయ పార్టీల అండ చూసుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే.. మౌనంగా ఉండే ప్రసక్తే లేదని సీఎం శుక్రవారం మీడియా సమావేశంలో హెచ్చరించారు. 'విద్య సేవ మాత్రమే... వ్యాపారం కాదు. మీరు విద్యను వ్యాపారంగా చేస్తే సహించేది లేదు. మీరు వ్యాపార తెలివితేటలు చూపిస్తే.. నేను చట్ట ప్రకారం ముందుకెళ్తా. భవనాలు, ల్యాబ్‌లు, ఫ్యాకల్టీ, విద్యార్థులు ఉన్నారో లేదో చూడడానికి విజిలెన్స్ అధికారులు వస్తారంటే.. ఎందుకంత ఉలిక్కి పడుతున్నారు? కళాశాలలు బంద్ చేస్తున్నారు.. మూడు నెలలు కాలేజీలు బంద్ పెట్టిన తరువాత ప్రభుత్వం మీ ఫీజులు రీయింబర్స్ చేస్తే.. విద్యార్థులు అకడమిక్ ఇయర్ నష్టపోతే బాధ్యులు ఎవరు? ఒక్కో విద్యార్థి దగ్గర ఎంత మొత్తం డొనేషన్ల రూపంలో వసూలు చేస్తున్నారో తెలుసుకోలేనంత నిద్రావస్థలో మేము లేము. వచ్చేసారి డొనేషన్లు ఎలా వసూలు చేస్తారో నేనూ చూస్తా. కొద్దిగా అయినా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని భావిస్తే.. మీరు బ్లాక్‌మెయిల్ చర్యలకు దిగితే ప్రభుత్వం ఊరుకుంటుందా? మహబూబ్‌నగర్‌లో జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ ఉంటే.. ఆఫ్ క్యాంపస్‌గా హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తానంటే ఎలా అనుమతి ఇస్తాం? ఆరోరా రమేశ్ ఏకంగా 12 కాలేజీలకు అనుమతులు అడిగారు. వారు అడిగినవన్నీ ఇస్తే మంచివాళ్లా? లేదంటే ప్రభుత్వాన్ని బెదిరిస్తారా? బ్లాక్ మెయిల్ చేస్తారా? ఏం తమాషాగా ఉందా? మీరు కాలేజీలు బంద్ పెట్టిన తరువాత మీతో చర్చించడానికి ఇంకా ఏముంది?'అని సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు.

## ఆదాయం లేకనే సమస్య..

ప్రభుత్వానికి సమకూరుతున్న ఆదాయానికి, చేయాల్సి వస్తున్న ఖర్చుకు భారీగా తేడా ఉండటం వల్లనే సమస్యలు వస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ప్రభుత్వానికి వచ్చే ఆదాయం నెలకు రూ.18,500 కోట్లే.. అందులో వేతనాలు, పెన్షన్లకు రూ.6,500 కోట్లు, కేసీఆర్ చేసిన అప్పులకు అసలు, వడ్డీ కింద రూ.6,500 కోట్లు పోగా మిగిలేది రూ.5,500 కోట్లు. ఇందులోనే అభివృద్ధి కార్యక్రమాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, కల్యాణలక్ష్మి, పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణం, విద్యుత్ సబ్సిడీలు, కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు.. అన్నీ చేయాలి. ఒకసారి ఒక దానికి చెల్లిస్తే.. మరో దానిని వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోగికి కేన్సర్ నాలుగో దశలో ఉన్నట్టుగా మారింది. ఇందులో దాచుకోవడానికి ఏమీ లేదు. జీతాలు ఆపాలా? పెన్షన్లు ఆపాలా? రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఆపాలా? ఏది ఆపాలి? ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ మాదిగలకు ఖజానా అప్పగిస్తా.. వచ్చే నాలుగు నెలలు వారు ఎవరికి చెబితే వారికి నిధులు ఇస్తాం.. ఏమి చేయాలో చెప్పండి. ఆదాయం పెరగడం లేదు.. జీఎస్టీ సంస్కరణలతో ఆదాయం మరింత తగ్గనుంది'అని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వాయిదాల్లో చెల్లిస్తామంటే.. కుదరదు మొత్తం ఇప్పుడే చెల్లించాలని పట్టుబడితే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.10 వేల కోట్లు ఉన్నాయని ప్రతిపక్ష నేతలు నోటికి వచ్చినట్లు వాగుతున్నారని మండిపడ్డారు. బకాయిలు రూ.3,600 కోట్లు మాత్రమేనని తెలిపారు.

శుక్రవారం | హైదరాబాద్
07.11.2025
www.v6velugu.com
ప్రభాత వెలుగు

# 15లోగా రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

- బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ డిమాండ్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం ఈ నెల 15లోగా చెల్లించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో రెండు వేలకుపైగా ఉన్న ఇంజినీరింగ్, ఫార్మసీ మేనేజ్మెంట్, లా తదితర వృత్తి విద్యా కాలేజీలతోపాటు డిగ్రీ, పీజీ కాలేజీల్లో 20 లక్షల మందిదాకా చదువుతున్నారని గుర్తుచేశారు. వాటిలో చదువుతున్న 90 శాతం మంది విద్యార్థులు పేద, బలహీన వర్గాలకు చెందినవాళ్లేనని తెలిపారు. వాళ్లంతా ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుతున్న వాళ్లేనని పేర్కొన్నారు. ప్రభుత్వం నాలుగేండ్ల నుంచి ఫీజు రీయింబర్స్ చేయకపోవడంతో కాలేజీ మేనేజ్‌మెంట్లు బంద్ పాటిస్తున్నాయని, దాంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

# శ్రీదేవసేనపై 'ఫతీ' వ్యాఖ్యలు కరెక్ట్ కాదు

- ఖండించిన తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం

**హైదరాబాద్, వెలుగు:** తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సంఘాల సమాఖ్య (ఫతీ) ఇటీవల విద్యా శాఖ ఇన్‌చార్జి కార్యదర్శి ఎ. శ్రీదేవసేన (ఐఏఎస్)పై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. శ్రీదేవసేనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని, ఆమె గౌరవాన్ని తగ్గించే విధంగా 'ఫతీ' చేసిన వ్యాఖ్యలను ఐఏఎస్ ల సంఘం తప్పు పట్టింది. ఈ నిరాధార వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం అధ్యక్షుడు, సీఎస్ రామకృష్ణారావు, సెక్రటరీ జయేశ్ రంజన్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

బండ్లగూడలో

# ప్రైవేటు కాలేజీల సిబ్బంది స్వాంతన సభ!

**హైదరాబాద్, వెలుగు:** ప్రైవేటు కాలేజీల్లో పనిచేస్తున్న సిబ్బందికి కృతజ్ఞతగా ఈ నెల 8న ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య (ఫతీ) తలపెట్టిన స్వాంతన సభను బండ్లగూడలోని అరోరా ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించనున్నట్లు సమాఖ్య నేతలు తెలిపారు. మొదట ఎల్బీ స్టేడియంలో నిర్వహించాలని భావించినా, పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో వేదిక మార్చారు. సికింద్రాబాద్, ఉప్పల్, సరూర్‌నగర్ స్టేడియంలో ఏదైనా కేటాయించాలని ఫతీ ప్రతినిధులు కోరారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో గురువారం సాయంత్రం హైకోర్టును ఆశ్రయించినట్లు వెల్లడించారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరగనున్నదని, కోర్టు తీర్పునకు అనుగుణంగా సభ నిర్వహణపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే, బండ్లగూడలో సభ పెట్టాలని నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. ఈ నెల 11న పది లక్షల మంది విద్యార్థులతో నిర్వహించాలని తలపెట్టిన లాంగ్ మార్చ్ ర్యాలీని 15కు వాయిదా వేస్తున్నట్లు ఫతీ కోర్ కమిటీ ప్రతినిధులు ప్రకటించారు. ఈ కార్యక్రమాలు ప్రైవేటు విద్యా సంస్థల సిబ్బంది సంక్షేమం, డిమాండ్లు, విద్యా వ్యవస్థలో మార్పులకు దోహదపడతాయని ఫతీ నేతలు స్పష్టం చేశారు.

శుక్రవారం । 7 । నవంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

### ఫీజు బకాయిలు చెల్లించకుంటే...

# రాష్ట్రం అగ్ని గుండమే



గన్‌పార్కు ఎదుట నిరసన తెలియజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

నాంపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ కమిటీల పేరుతో కాలయాపన చేస్తోందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో గన్‌పార్కు ఎదుట చేతిలో పుస్తకాలు పట్టుకుని చదుకుంటూ విద్యార్థులు వినూత్న రీతిలో నిరసన దీక్ష చేపట్టారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విద్యార్థుల దీక్షకు మద్దతు ప్రకటించారు. నల్ల కండువాలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రూ. 10 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించకుండా 14 లక్షల 75 వేల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడ వద్దని హితవుపలికారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులు, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలు చెల్లించకుంటే రాష్ట్రాన్ని అగ్ని గుండంగా మారుస్తామని, తదుపరి జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ పాల్గొన్నారు.

### ఉన్నత విద్యామండలి ఎదుట ఉద్రిక్తత

నాంపల్లి: ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలంటూ ధర్మ స్టూడెంట్స్ యూనియన్-డీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఎదుట చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, ప్రైవేట్ కాలేజీల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న రూ. 10 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యామండలి కార్యాలయంలోనికి చొరబడేందుకు యత్నించిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కాసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నా. అనంతరం ఆందోళనకారులు లక్డీకాపూల్-మెహిదీపట్నం ప్రధాన రహదారి పైకి చేరుకున్నారు. అక్కడ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. డీఎస్‌యూ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. ధర్మ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు కార్తీక్ మహారాజ్ మాట్లాడుతూ... శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నా పోలీసులు తమను అరెస్టు చేయడాన్ని తప్పుబట్టారు. హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ప్రసాద్, నాయకులు రాజు, ఉదయ్, సందీప్, శివాన్, మొగిలిపాక, నితిన్, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన కారులను అరెస్టు చేస్తున్న పోలీసులు

శుక్రవారం । 7 । నవంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# తెలంగాణ వర్సిటీలో అక్రమ నియామకాలు రద్దు

## 2012లో జారీ చేసిన అధ్యాపక నోటిఫికేషన్‌పై హైకోర్టు తీర్పు

- తక్షణమే కొత్త నోటిఫికేషన్ జారీ చేసుకోవచ్చని వర్సిటీకి సూచన

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: తెలంగాణ విశ్వవిద్యాలయంలో 2014లో అక్రమంగా జరిగిన అధ్యాపకుల నియామకాలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. కాంట్రాక్టు అధ్యాపకుల అసోసియేషన్ (అకడమిక్ కన్సల్టెంట్ల అసోసియేషన్) 2013 ఫిబ్రవరి 22న దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఇటీవల తీర్పు వెలువరించింది. తక్షణమే కొత్త నోటిఫికేషన్ జారీ చేసుకోవచ్చని వర్సిటీకి స్పష్టం చేసింది. 2012లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో చేర్చకూడని పోస్టులు చేర్చడం, చేర్చాల్సిన పోస్టులు వదిలేయడంతో సంబంధిత సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోవడాన్ని సవాల్ చేస్తూ కాంట్రాక్టు అధ్యాపకుల అసోసియేషన్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి తీర్పునిచ్చారు. నోటిఫికేషన్ ప్రకారం 53 మంది అధ్యాపకులను నియమించగా వారిలో ప్రస్తుతం 45 మంది పనిచేస్తున్నారు.

**ఈసీ ఆమోదం లేకుండానే..**

2006లో స్థాపించిన వర్సిటీలో జీవో 420 ప్రకారం ఆర్ట్స్, సైన్స్ గ్రూపులను వేరుగా తీసుకొని ప్రతి గ్రూప్‌లోని సబ్జెక్టులను అక్షర క్రమంలో పెట్టి అన్ని పోస్టులకూ ఒకే రన్నింగ్ రోస్టర్ వర్తింపజేయాల్సి ఉంది. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు వేర్వేరు రోస్టర్ నిర్వహించడం అసాధ్యం కావడంతో ఈ విధానం అమలు చేస్తున్నారు. అయితే వర్సిటీలో పోస్టులు భర్తీ చేయాలంటే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) ఆమోదం తీసుకోవాలి. ఈ క్రమంలో 20వ పాలకమండలి 2012 ఏప్రిల్ 27న ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులు నిలిపివేసి వాటి స్థానంలో రెండేళ్ల కాలపరిమితితో కూడిన ఎంఏ ఎకనామిక్స్, ఎమ్మెస్సీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ కోర్సులు ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఇంటిగ్రేటెడ్ కోర్సులకు వర్సిటీ రెగ్యులర్ స్టాఫ్‌ను తీసుకోలేదు. ఎక్కువగా తాత్కాలిక కన్సల్టెంట్లతో క్లాసులు నిర్వహించింది. దీంతో ఈ మార్పుల తర్వాత పోస్టుల లెక్కలు, రోస్టర్ పాయింట్లు



మళ్లీ పరిగణనలోకి తీసుకొని పాలకమండలిలో పెట్టాలి. కానీ దీన్ని వర్సిటీ పాటించలేదు. అలాగే రెండేళ్ల కోర్సులకు ప్యాటర్న్ 1:2:4 (ప్రొఫెసర్:అసోసియేట్:అసిస్టెంట్), ఇంటిగ్రేటెడ్ కోర్సులకు 1:3:7 విధానం పాటించాలి. అయితే అప్లైడ్ ఎకనామిక్స్, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ ఇంటిగ్రేటెడ్ కోర్సులు నిలిపివేసిన తర్వాత వాటికి 1:3:7 ప్యాటర్న్ వర్తించదు. కానీ నోటిఫికేషన్‌లో వాటిని ఐదేళ్ల కోర్సుల్లాగే వర్సిటీ చూపించింది. అక్షర క్రమంలో అప్లైడ్ ఎకనామిక్స్ 'అ'తో మొదలవుతుందని గ్రూప్ టాప్‌లో పెట్టారు. ఈ కారణంగా ఇతర సబ్జెక్టుల రోస్టర్ మొత్తం మారిపోయింది.

**కోర్సు నిలిపివేసినా పోస్టులు చూపి..**

ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీని కూడా నిలిపివేసినప్పటికీ 1:3:7 ప్యాటర్న్ ప్రకారం వర్సిటీ ఎక్కువ పోస్టులు చూపించింది. దీంతో ఫిజిక్స్ లాంటి తరువాతి సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయి. అదేవిధంగా బోటనీ డిపార్ట్‌మెంట్‌లో ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ 2012 మే 6న మరణించినా ఆ ఖాళీని నోటిఫికేషన్‌లో చేర్చలేదు. దీంతో ఇది కూడా రోస్టర్‌ను మార్చేసింది. 2012 ఏప్రిల్ 27న పాలకమండలి రెండు ఇంటిగ్రేటెడ్ కోర్సులను నిలిపేస్తూ నిర్ణయం తీసుకున్నప్పటికీ నోటిఫికేషన్ మాత్రం 2012 మే 25న వచ్చింది. దీనిప్రకారం నోటిఫికేషన్ వచ్చిన తేదీన ఆ రెండు కోర్సులు అమల్లో లేవు. దీంతో మనుగడలో లేని కోర్సులకు పోస్టులను చూపించి తప్పుదోవ పట్టించడంతో ఇది రోస్టర్ పాయింట్లను నేరుగా ప్రభావితం చేసింది. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. 2012 నోటిఫికేషన్ చెల్లదని స్పష్టం చేసింది. ఆ నోటిపికేషన్ మేరకు చేసిన నియామకాలను రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.

ఈనాడు
శుక్రవారం నవంబరు 7, 2025

# అధ్యాపకుల సాంత్వన సభకు అనుమతి నిరాకరణ

- హైకోర్టును ఆశ్రయించిన కళాశాలల సమాఖ్య
- విద్యార్థుల మహార్యాలీ 11 నుంచి 15కి వాయిదా
- బీఫార్మసీ పరీక్షలను బహిష్కరించిన యాజమాన్యాలు

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో తెలంగాణ అధ్యాపకుల సాంత్వన సభ పేరిట ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఈనెల 8వ తేదీన నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారు. సభకు అనుమతించాలని సమాఖ్య ప్రతినిధులు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా.. అందుకు నిరాకరిస్తూ గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయం సమాచారమిచ్చిందని తెలిపారు. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో సభలను అనుమతించడం లేదని పేర్కొనగా.. సికింద్రాబాద్, ఉప్పల్, సరూర్‌నగర్ స్టేడియంలో ఏదో ఒకటి ఇవ్వాలని సమాఖ్య ఈసీ సభ్యులు పోలీసులను కోరారు. అక్కడ నిర్వహించేందుకూ అనుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో సమాఖ్య నేతలు గురువారం హైకోర్టును ఆశ్రయించారు. ధర్మాసనం శుక్రవారం ఇచ్చే తీర్పు అనంతరం బహిరంగ సభ ఎక్కడ నిర్వహించాలన్నది నిర్ణయిస్తామన్నారు. వీల్లేని పరిస్థితుల్లో సభను బండ్లగూడలోని అరోరా ఇంజినీరింగ్ క్యాంపస్‌కు మార్చే ఆలోచనలో ఉన్నారు. మరోవైపు ఈనెల 11న విద్యార్థులతో హైదరాబాద్‌లో నిర్వహించాలనుకున్న మహార్యాలీని 15వ తేదీకి వాయిదా వేశారు.

## పరీక్షలకు సహకరించని యాజమాన్యాలు

రాష్ట్రవ్యాప్తంగా గురువారం కళాశాలల బంద్ కొనసాగింది. దాంతో జేఎన్‌టీయూహెచ్ పరిధిలో బీఫార్మసీ ప్రథమ సంవత్సరంలోని మొదటి, రెండో సెమిస్టర్ పరీక్షలు ఏడెనిమిది కళాశాలల్లో మాత్రమే జరిగాయి. అందులోనూ కొన్ని వర్సిటీ కళాశాలలున్నాయి. మిగిలిన కళాశాలలు పరీక్షలను బహిష్కరించాయి. ఉదయం రెండో సెమిస్టర్‌కు 7848 మందికి 916 మంది(11.67 శాతం)..; మధ్యాహ్నం తొలి సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలకు 2066 మందికి 154 మంది(7.45 శాతం) హాజరయ్యారు. నాలుగో రోజు బంద్ విజయవంతమైందని, దాదాపు 2 వేల కళాశాలలు పనిచేయలేదని సమాఖ్య నేతలు తెలిపారు.

# శ్రీదేవసేనపై వ్యాఖ్యలను ఖండించిన ఐఏఎస్‌ల సంఘం

ఈనాడు, హైదరాబాద్: విద్యాశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి శ్రీదేవసేనపై ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య నేతలు చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం ఖండించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీదేవసేన తమ కళాశాలల గురించి ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తున్నారని, తమను బెదిరిస్తున్నారని, సీఎంను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఆమె వ్యవహారశైలి కారణంగా రాష్ట్రంలో విద్యావ్యవస్థ తిరోగమనంలో వెళుతోందని సమాఖ్య నేతలు ఆరోపించిన నేపథ్యంలో వారు స్పందించారు. శ్రీదేవసేనపై అసమంజసమైన, ఆధారం లేని వ్యాఖ్యలను చేసిన సమాఖ్య.. వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# ఫీజు బకాయిలపై భట్టి, సుదర్శన్‌రెడ్డితో చర్చ

- తొలుత ఇంటర్, డిగ్రీ కళాశాలలకు చెల్లించే యోచన!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో గత 4 రోజులుగా కళాశాలలు బంద్ పాటిస్తున్న నేపథ్యంలో విద్య, ఆర్థిక, సంక్షేమశాఖల అధికారులు గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డితో వేర్వేరుగా సమావేశమై చర్చించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్లో 50 శాతం చెల్లించే వరకు బంద్‌ను విరమించేది లేదని ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ తదితరులు గురువారం ఉదయం ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్‌రెడ్డితో సమావేశమై చర్చించారు. తక్కువ ఫీజులతో పాటు వృత్తి విద్యా కళాశాలల తరహాలో డొనేషన్లు, బీ కేటగిరీ సీట్లు ఉండవు. కాబట్టి తొలుత ఇంటర్, డిగ్రీ కళాశాలలకు బకాయిలు చెల్లించాలన్న చర్చ సాగినట్లు సమాచారం. గ్రామీణ జిల్లాల్లోని కళాశాలలకు కొంత ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలిసింది. సాయంత్రం వారంతా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా కలిసి సమస్యపై చర్చించారు.

THE NEW INDIAN EXPRESS
TELANGANA
HYDERABAD
FRIDAY 07.11.2025

## TGCHE chief says int'l academic alliance a must

Hyderabad: TGCHE Chairman Prof V Balakista Reddy stressed the importance of international academic collaboration in today's globalised education landscape. He was speaking at the inaugural function of the Association of Australian Education Representatives in India (AEERI).

Telangana Today
Friday
November 7, 2025
HYDERABAD

# Australian Education Fair sees good response

## Officials conducted seminar on study opportunities, post-study work rights, and career pathways in Australia

CITY BUREAU
Hyderabad

The Association of Australian Education Representatives in India organised the Australian Education Fair 2025 here on Thursday.

The fair brought together representatives from several leading Australian universities and institutions, including Monash University, University of Technology Sydney, Queensland University of Technology, La Trobe University, Bond University, Western Sydney University, Deakin University, and Griffith University. The event witnessed participation of students, parents, and educators. Austrade officials conducted a seminar on study opportunities, post-study work rights, and career pathways in Australia. In addition, representatives from Credila Financial Services provided guidance on education loan options, while AAERI member agents offered counselling support to students for admissions and scholarships.

Launching the event, TGCHE Chairman Prof V Balakista Reddy highlighted the importance of international academic collaboration and student mobility in today's globalised education landscape.

Prof Reddy noted that the Council encourages Telangana's youth to explore global learning opportunities while maintaining strong academic and cultural roots. He stated that international exposure and collaboration play a crucial role in preparing students for innovation-driven, knowledge-based global economies.

# Three drug peddlers arrested

CITY BUREAU
Hyderabad

The Rajendranagar police on Thursday arrested three persons and seized MDMA drug and ganja from them.

The arrested are Sangadi Santosh (26), a resident of Kakinada in AP, Gandhi Sandeep (23), a resident of Bengaluru and Kandepalli Shiva Kumar (23), a resident of Rajahmundry in AP

According to Yogesh Gautham, DCP, Santosh and Shiva Kumar were purchasing drugs from a source through Instagram and got the MDMA and ganja from Bengaluru to the city through private buses. The source whose identity the police did not reveal sent the drugs to the city through Sandeep. "On Wednesday night, when Santosh and Shiva collected the ganja from Sandeep at Aramgarh cross roads, the Rajendranagar police caught them," said DCP Rajendranagar, Yogesh Gautham. The police seized 18 grams of MDMA and 130 grams of ganja. A case is registered.

మన తెలంగాణ
శుక్రవారం 7, నవంబర్ 2025

# ఆ నియామకాలు చెల్లవు

## కోర్టు తీర్పుతో ఉద్యోగాలు కోల్పోనున్న 45 మంది తెలంగాణ వర్సిటీ ప్రొఫెసర్లు

**మన తెలంగాణ** / హైదరాబాద్ : తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు తమ ఉద్యోగాలను కోల్పోయినట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకోవచ్చంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012 లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం, అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

ఆంధ్రప్రభ

శుక్రవారం 7- 11-2025



# తెలంగాణ వర్సిటీ నియామకాలు చెల్లవ్



**2012లో 91 పోస్టులకు నోటిఫికేషన్**

**45 పోస్టుల భర్తీలో రోస్టర్ పాయింట్లు పాటించలేదని అభియోగం.. విచారణ**

**12 ఏళ్ల తర్వాత తీర్పు**

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో: తెలంగాణ యూనివర్సిటీ 2012లో చేపట్టిన నియామకాలు చెల్లవంటూ గురువారం హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నియామక 5వ పేజీలో...

# తెలంగాణ వర్సిటీ నియామకాలు చెల్లవ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియలో రోస్టర్ పాయింట్ల విధానాన్ని అనుసరించ లేదంటూ అప్పట్లో వెల్లువెత్తిన ఆరోపణల నేపథ్యంలో నాటి ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించిం ది. ఈ నియామకాల్లో అప్పటి ఉన్నత విద్యాశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్సలర్ అక్బర్ అలీఖాన్, రిజిస్ట్రార్ అశోక్ తది తరుల ప్రమేయంపై విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి సీవీ రాములు విచారణ జరిపారు. అంతలోనే కొంత మంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై సుదీర్ఘ విచారణ అనంతరం తెలంగాణ యూని వర్సిటీ 2012 నియామకాలపై హైకోర్టు తుది తీర్పు వెలువరించింది. యూనివర్సిటీలో 2012 నియామకా లు చెల్లవంటూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై హైకోర్టు విచారణ జరిపి ఈ మేరకు తీర్పును వెల్లడించింది. తాజా తీర్పు కారణంగా 45 మందికి పైగా ప్రొఫెసర్లు ఉద్యోగాలను కోల్పోనున్నారు. తెలంగాణ యూనివర్సిటీ కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే.. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఆ సమయంలో విడుదలైన నోటిఫికేషన్‌లో చేర్చా ల్సిన పోస్టులు చేర్చకపోవడం, చేర్చకూడని పోస్టులు చేర్చడంతో పిటిషనర్లు తెలంగాణ హైకోర్టును ఆశ్రయిం చారు. దాఖలపై పిటిషన్లపై హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. ఎట్టకేలకు ఈరోజు హైకోర్టు తుది తీర్పును వెలువరించింది.

ఇక సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మారి పోయాయని హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకువె ళ్లారు. హైకోర్టు తీర్పుతో ఉద్యోగాలను కోల్పోనున్న ప్రొఫెసర్లు సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశాలు కూ డా ఉన్నాయని ఉన్నత విద్యాశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

వార్త, హైదరాబాద్, గురువారం 6, నవంబరు 2025

# ఎల్ఎల్ఎం అడ్మిషన్ల 2వ దశ సీట్ల కేటాయింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్5:** ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి రెండో విడత సీట్ల కేటాయింపును టీజీసెట్స్ అడ్మిషన్స్ 2025 కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగార రెడ్డి విడుదల చేశారు. రెండో విడతలో 1823 మంది అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోగా, 277 మందికి సీట్లు కేటాయించారు. రెండో విడతలో కన్వీనర్ కోటా కింద 282 సీట్లు అందుబాటులో ఉన్నాయి. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 7 లోగా తమకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టింగ్ చేసుకోవాలని కన్వీనర్ సూచించారు. ఎల్ఎల్ఎం తరగతులు అక్టోబర్ 23 నుండి ప్రారంభమయ్యాయి.

ప్రభాత
వెలుగు
బుధవారం | హైదరాబాద్
05.11.2025
www.v6velugu.com

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ప్రత్యేక కమిటీ

- చైర్మన్‌గా వెల్ఫేర్ స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సభ్యులుగా కంచ ఐలయ్య, కోదండరాం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల సేకరణ, చెల్లింపుల కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కమిటీని నియమించింది. కమిటీ చైర్మన్‌గా వెల్ఫేర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్‌ను నియమించగా, వైస్ చైర్మన్‌గా ఫైనాన్స్ సెక్రటరీ, మెంబర్ కన్వీనర్‌గా సోషల్ వెల్ఫేర్ కమిషనర్‌ను అపాయింట్ చేసింది. ఈ మేరకు సీఎస్ రామకృష్ణారావు మంగళవా రం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీలో విద్యా శాఖ సెక్రటరీతో పాటు అన్ని సంక్షేమ శాఖ సెక్రటరీల సభ్యులుగా ఉన్నారు. వీరితో పాటు ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరామ్, ప్రైవేటు మేనేజ్‌మెంట్ల సంఘం తరపున ముగ్గురు సభ్యులు ఉంటారు. అయితే, ఇటీవల ప్రజా భవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ప్రైవేటు మేనేజ్‌మెంట్ల సంఘం (ఫతి)తో జరిగిన చర్చల సమయంలో దీనిపై చర్చ జరిగింది. దీనికి తగ్గట్టుగా ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్‌ను ట్రస్ట్ బ్యాంక్ స్కీమ్ కింద అధ్యయనం చేసి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. రీయింబర్స్‌మెంట్‌లో రేషనలైజేషన్ తీసుకురావడానికి పారదర్శకమైన ఫ్రేమ్ వర్క్ రూపొందించి, హయ్యర్ ఎడ్యుకేషన్ బలోపేతానికి సూచనలు చేయాల్సి ఉంటుంది. 3 నెలల్లో ఫైనల్ రిపోర్ట్‌ను ప్రభుత్వానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

హైదరాబాద్, బుధవారం 5 నవంబర్ 2025

నమస్తే తెలంగాణ



ఉన్నత విద్యామండలి వద్ద ధర్నాలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీసీ నేతలు

# ఆగని ఫీజు పోరు

రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ఉన్నత విద్యామండలి కార్యాలయం ముట్టడి

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన

## రీయింబర్స్‌మెంట్‌పై కమిటీ

నిధుల సమీకరణపై 16 మందితో ఏర్పాటు

మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం > 8

# ఉన్నత విద్యామండలి ముట్టడి

**ఫీజు బకాయిలు చెల్లించాలని బీసీ విద్యార్థి సంఘం డిమాండ్**

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం మంగళవారం ఉన్నత విద్యామండలి కార్యాలయాన్ని ముట్టడించింది. పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన విద్యార్థులు మాసబ్‌ట్యాంక్‌లోని మండలి కార్యాలయం గేటు ముందు బైఠాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఈ ముట్టడిలో పాల్గొని విద్యార్థులకు మద్దతుగా నిలిచారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆంక్షలు, కోతలు సరికాదని, మంత్రులు, ఎమ్మెల్యేలు, చైర్మన్ల జీతాల్లో కోతలు విధించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. తక్షణమే ఫీజు రీ యింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, నందగోపాల్, ఉదయ్, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రత్యేక కమిటీ

**16 మంది కమిటీతో అధ్యయనం • 'ఫతి' సూచనలు పరిశీలించాలి • రాష్ట్ర సర్కారు తాజా ఉత్తర్వులు**

హైదరాబాద్, నవంబర్4 (నమస్తే తెలంగాణ): ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి నిధుల సమీకరణ అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులను జారీచేశారు. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫతి) సూచనలపై సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకే ప్రభుత్వం ఈ ప్రత్యేక కమిటీని నియమించింది. సంక్షేమశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ చైర్మన్‌గా, ఆర్థిక శాఖ సెక్రటరీ వైస్ చైర్మన్‌గా, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా, విద్య, ఎస్సీ, బీసీ, గిరిజన, మైనార్టీ సంక్షేమం, ఉన్నత విద్య శాఖల అధికారులతోపాటు ప్రొఫెసర్ కంచె ఐలయ్య, ప్రొఫెసర్ కోదండరాం, ఫతి అసోసియేషన్ నుంచి ముగ్గురు ప్రతినిధులను కలిపి మొత్తంగా 13మంది సభ్యులతో కమిటీని నియమించింది. ఈ కమిటీ ట్రస్ట్ ద్వారా ఫీజురీయింబర్స్‌మెంట్ పథకం అమలు, పారదర్శకత, హేతుబద్ధీకరణ, తదితర అంశాలను అధ్యయనం చేయాలని ప్రభుత్వం సూచించింది. మూడు నెలల్లో నివేదికను సమర్పించాలని కమిటీకి మార్గదర్శకాలను విడుదల చేసింది.

### మళ్లీ కాలయాపనకే కమిటీ!

ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమిస్తూ కొత్త నాటకానికి తెరతీసిందని బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదీ కాలయాపన కోసమేనని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు మండిపడుతున్నాయి. రాష్ట్రంలో ఇంటర్ నుంచి పీజీ, వృత్తివిద్యా కోర్సులకు సంబంధించి దాదాపు 2,500కు పైగా ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నది. నిబంధనల మేరకు ప్రతి 3 నెలలకు ఒకసారి బకాయిలను చెల్లించాలి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి సంబంధించి బకాయిల చెల్లింపునే నిలిపేసింది. దీంతో అవి రూ.10 వేల కోట్లుకు పైగానే పేరుకుపోయాయి. ఆ నిధుల విడుదల కోసం కాలేజీ యాజమాన్యాలు గతంలో కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చారు. అదీగాక విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వకుండా పరోక్షంగా ప్రభుత్వంపై ఒత్తిడి చేశారు. విద్యార్థి సంఘాలు, బీసీ, ఎస్టీ, ఎస్సీ సంఘాలు సైతం నిధుల విడుదల కోసం పోరాటాలకు దిగాయి. ఎప్పటికప్పుడు వాయిదాలతో సర్కారు దాటవేస్తూ వస్తున్నది. నిధులను విడుదల చేస్తున్నట్టు ప్రభుత్వం రూ.1,207 కోట్లకు టోకెన్లు జారీచేసినా ఒక్క రూపాయి విదిల్చలేదు. ఇటీవల ఆ నిధులను దీపావళిలోపు విడుదల చేస్తామని హామీనిచ్చినా కేవలం రూ.300 కోట్లే విడుదల చేసింది. ఈ నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు మళ్లీ పోరుబాట పట్టాయి. అప్పటికీ సర్కారు పట్టించుకోవడం పక్కనపెట్టి ఎదురుదాడికి దిగింది. కాలేజీలపై విజిలెన్స్ సోదాలకు ఆదేశించింది. అయినా యాజమాన్యాలు వెరవకుండా సోమవారం నుంచి కాలేజీలను బంద్ పెట్టి రోడ్డెక్కాయి.

### ఫతి సూచనలు ఇవే..

రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు 10వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయి. ఆ నిధులు విడుదల చేయాలని దీర్ఘకాలంగా ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇదే విషయమై గతంలో డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో ఫతి ప్రతినిధులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పథకం అమలు కోసం ప్రత్యేకంగా రూ.లక్ష కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్పొరేట్ సంస్థల నుంచి సీఎస్సార్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతోపాటు, పథకం అమలు కోసం ప్రభుత్వం కొంత మొత్తం నిధులను ట్రస్ట్‌కు కేటాయించాలని కోరారు. ఆ ట్రస్ట్ ద్వారా పథకాన్ని అమలు చేయాలని, తద్వారా ప్రభుత్వానికి ఆర్థికభారం ఉండబోదని అసోసియేసన్ తెలిపింది.

వార్త, హైదరాబాద్, బుధవారం 5, నవంబరు 2025




# 'రీయింబర్స్' కమిటీ

## నిధుల సమీకరణకు కొత్త యత్నం

### చైర్మన్‌గా సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

### ఉన్నవిద్యా సంస్థల సమాఖ్య నుంచి కమిటీలో ముగ్గురు సభ్యులు

### మూడు నెలల్లో నివేదికకు ఆదేశం

**హైదరాబాద్, ప్రభాతవార్త, నవంబరు 4:** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంలో సంస్కరణలు, నిధుల సమీకరణ కోసం కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా కొనసాగుతూ వివిధ సంక్షేమ శాఖల కార్యదర్శులు, ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య(ఫాతి) ప్రతినిధులను ముగ్గురిని కమిటీ సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 3 నెలల్లో కమిటీ ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని సూచించింది. అక్టోబరు 28న ప్రజాభవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సంఘాల సమాఖ్య (ఫాతి)తో ఉప ముఖ్యమంత్రి జరిపిన చర్చల సందర్భంగా, ఉన్నత విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి, ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులను సమీకరించడానికి, ప్రత్యేక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి కొన్ని సూచనలు చేశారు. సూచనలను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఫాతి ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది, సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేసూనత ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ ఛైర్మన్‌గా ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి,సభ్యులుగా విద్యశాఖ, ఎస్‌సి డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శి, బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి, తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, ప్రొఫెసర్ కోదండరామ్‌తోపాటు ఫాతి నుంచి ముగ్గురు ప్రతినిధులు కమిటీ సభ్యులుగా ఉంటారు. కమిటీ ఛైర్మన్ ఎవరైనా ఒకరిని నామినేటెడ్ సభ్యుడిగా నియమించుకోవడం అవకాశం కల్పించగా.. ఎస్‌సి డెవలప్‌మెంట్ >>2

## 'రీయింబర్స్' కమిటీ

>> శాఖ కమిషనర్ కన్వీనర్‌గా కొనసాగుతారు. కమిటీ ట్రస్ట్ బ్యాంక్ ద్వారా స్వయం స్థిరమైన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అధ్యయనం చేయడం, ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లింపు విధానం హేతుబద్ధీకరణ కోసం నిర్మాణాత్మకమైన బలమైన ఇన్‌పుట్‌లు అందించడం, ఉన్నత విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి పరిశీలించి తగిన సూచనలు ఇవ్వాలని సూచించింది. కమిటీ తమ సూచనలు, ప్రతిపాదనలను పరిశీలించి 3నెలల్లో ప్రభుత్వానికి సమర్పించాలని సూచించింది. రాష్ట్రంలో రూ. 10వేల కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ఈ నెల 3వ తేది నుంచి కాలేజీలు నిరవధిక బంద్‌ను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. రెండు రోజులుగా బంద్‌ను కొనసాగిస్తున్నాయి. ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న కాలేజీల్లో పనిచేసే బోధన, బోధనేతర సిబ్బందితో హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో మీటింగ్‌ను ఏర్పాటు చేయాలని, 11న 10 లక్షల మంది విద్యార్థులతో ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్టు ఫాతి నాయకులు ప్రకటించారు.

నవతెలంగాణ

హైదరాబాద్
బుధవారం 5 నవంబర్ 2025

# తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై పథకం సజావుగా అమలు చేసేందుకు వీలుగా అధ్యయనానికి కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు సీఎస్ కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్ చైర్మెన్‌గా, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి వైస్ చైర్మెన్‌గా, ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా ఉన్నారు. సభ్యులుగా విద్య, ఎస్సీ అభివృద్ధి, బీసీ సంక్షేమం, ఎస్టీ సంక్షేమ శాఖల కార్యదర్శులు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్, ప్రొఫెసర్ కంచ ఐలయ్యతో పాటు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య నుంచి ముగ్గురు ప్రతినిధులు కమిటీలో ఉన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై కమిటీ ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. నిర్మాణాత్మకంగా, పారదర్శకంగా, సుస్థిరంగా హేతుబద్ధంగా ఉండే ఫీ రీయింబర్స్‌మెంట్ విధానానికి అవసరమైన సూచనలను కమిటీ చేయనున్నది. అక్టోబర్ 28న కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# 'ఫీజు రీయింబర్స్‌మెంట్' నిధులపై కమిటీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి నిధుల సమీకరణపై ప్రత్యామ్నాయ మార్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. ఈ మేరకు సీఎస్ రామకృష్ణారావు గత నెల 28న జీఓ-19 జారీ చేశారు. కమిటీ ఛైర్మన్‌గా సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారు. మూణ్నెల్ల లోపు ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

### కమిటీ ఏర్పాటు వెనుక నేపథ్యమిదీ...

రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్ల నుంచి ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, ఇతర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత విద్యా సంవత్సరంతో పాటు కలిపితే దాదాపు రూ.10 వేల కోట్లు విడుదల చేయాలి. బకాయిలు పేరుకుపోతుండటంతో గత సెప్టెంబరులో కళాశాలల బంద్‌కు సమాఖ్య పిలుపునిచ్చింది. ఈ క్రమంలో సెప్టెంబరు 14న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాఖ్య ప్రతినిధులతో చర్చలు జరిపారు. రూ.1200 కోట్ల బకాయిల చెల్లింపునకు ఆర్థిక శాఖ టోకెన్లు జారీ చేయడంతోపాటు ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని సమాఖ్య డిమాండ్ చేసింది. దసరాలోపు రూ.600 కోట్లు, మిగిలిన సగాన్ని దీపావళిలోగా చెల్లిస్తామని భట్టి ప్రకటించారు. అప్పుడు ప్రభుత్వంపై ఫీజు రీయింబర్స్‌మెంట్ భారం పడకుండా ప్రత్యేకంగా ట్రస్ట్ బ్యాంకు ఏర్పాటు చేయవచ్చని సమాఖ్య ప్రతినిధులు ప్రతిపాదించారు. దానిపై త్వరలో కమిటీని నియమిస్తామని భట్టి పేర్కొన్నారు.

### కళాశాలల బంద్ నేపథ్యంలోనే...

కళాశాలల నిరవధిక బంద్ సోమవారం నుంచి మొదలైంది. ఈక్రమంలోనే ప్రభుత్వం నెలన్నర తర్వాత కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులిచ్చినట్లు భావిస్తున్నారు. ట్రస్ట్ బ్యాంకు ద్వారా స్వయం ఆర్థికశక్తి సాధించడంపై అధ్యయనం చేయడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని హేతుబద్ధీకరించడం, ఉన్నత విద్యావ్యవస్థను మెరుగుపరిచేందుకు సూచనలు చేయడం కమిటీ లక్ష్యాలుగా ప్రభుత్వం పేర్కొంది. యాజమాన్య కోటా సీట్లు పెంచితే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారం తగ్గుతుందని, రీయింబర్స్‌మెంట్ చెల్లింపును పరిమిత సీట్లకు వర్తింపజేయాలని సమాఖ్య సూచించింది. ప్రస్తుతం కొన్ని కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్లు 1000-1400 వరకు ఉన్నాయి. వీటిని 400-500కు కుదించడం.. మిగిలిన సీట్లకు రీయింబర్స్‌మెంట్ వర్తించకుండా చూడటం తదితర ఆలోచనలున్నాయి.

### కమిటీ నిర్మాణం ఇలా...

ఛైర్మన్‌గా సంక్షేమశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వైస్ ఛైర్మన్‌గా ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి, కన్వీనర్‌గా ఎస్సీ అభివృద్ధిశాఖ కమిషనర్ వ్యవహరిస్తారు.

సభ్యులు: విద్యాశాఖ కార్యదర్శి, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్, కంచ ఐలయ్య, కోదండరాం, ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య నుంచి ముగ్గురు, అవసరమనుకుంటే ఇతర ప్రముఖులనూ ఛైర్మన్ నియమించవచ్చు.

# కళాశాలల బంద్.. పరీక్షలకు బ్రేక్

- 9 చోట్ల మాత్రమే నిర్వహణ
- రెండోరోజు మూతపడ్డ కళాశాలలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ రెండోరోజు మంగళవారం కొనసాగింది. కళాశాలలు మూతపడటంతో మంగళవారం నుంచి ప్రారంభం కావాల్సిన బీఫార్మసీ పరీక్షలు అధిక శాతం విద్యాసంస్థల్లో జరగలేదు. పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్య సమాఖ్య ప్రకటించినా.. జేఎన్‌టీయూహెచ్ మాత్రం బీఫార్మసీ మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలు తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం నుంచి యథాతథంగా జరుగుతాయని విద్యార్థులకు, కళాశాలలకు సమాచారం ఇచ్చింది. విద్యార్థులు కళాశాలలకు వెళ్లగా.. గేట్లకు తాళాలు వేసి ఉండటంతో వెనుదిరిగారు. జేఎన్‌టీయూహెచ్ పరిధిలో 61 బీఫార్మసీ కళాశాలలు ఉండగా.. 9 కాలేజీల్లోనే పరీక్షలు జరిగాయి. మొత్తం 6,205 మంది విద్యార్థులకు 742 మంది(11.96 శాతం) పరీక్షలు రాశారని తేలింది. బుధవారం గురునానక్ జయంతి, కార్తిక పౌర్ణమి నేపథ్యంలో అధికారిక సెలవు కావడంతో కళాశాలలు పని చేయవు. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం 1,800 కళాశాలలు బంద్ పాటించాయని సమాఖ్య ఒక ప్రకటనలో తెలిపింది.

★ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కళాశాలల సిబ్బందితో ఈనెల 8న సభ నిర్వహించాలని ప్రకటించిన సమాఖ్య నేతలు రమేశ్, కేఎస్ రవికుమార్, కొడాలి కృష్ణారావు, రాందాస్‌లు.. ఎల్బీ స్టేడియంలో జరపాలని నిర్ణయించారు. రూ.450 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వవర్గాల నుంచి కబురు వచ్చినా.. నిరవధిక బంద్ విరమించుకునేందుకు నేతలు అంగీకరించలేదని సమాచారం.

**సంఘాల ఆందోళన.. మద్దతు:** ◆ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం బీసీ విద్యార్థి సంఘం మంగళవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రజనీకాంత్, కార్యదర్శి టి.నాగరాజు పాల్గొన్నారు. ◆ తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ కాలేజెస్ ఉద్యోగుల సంఘం(టీఎస్‌టీసీఈఏ) ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు అమరవీరుల స్థూపం, అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపడతామని సంఘం రాష్ట్రాధ్యక్షుడు అయినేని సంతోష్‌కుమార్ తెలిపారు.

# కళాశాలలు మూసేసినా ప్రభుత్వం పట్టించుకోదా?

- సీఎంకు ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ

గోల్నాక, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని 6 వేల కళాశాలల్లో చదువుతున్న 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల రూ. 8 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో రెండు రోజులుగా కళాశాలలు మూసివేసినా ప్రభుత్వం పట్టించుకోదా అని ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఇప్పటికైనా స్పందించి ఫీజు బకాయిలను చెల్లించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 24 నెలలు కావొస్తున్నా.. ఫీజు బకాయిలను చెల్లించకుండా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు భవనాల అద్దెలు చెల్లించలేక, అధ్యాపకులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక నెలల తరబడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తామంటున్న ప్రభుత్వానికి పేద విద్యార్థుల ఫీజులను చెల్లించడానికి చేతులు రావడం లేదని పేర్కొన్నారు.

# ఫీజు బకాయిల చెల్లింపు ఎలా?

- కొంతైనా విడుదల చేయకుండా బంద్ విరమించుకోవాలని కోరలేం
- సీఎస్ రామకృష్ణారావు సమక్షంలో అధికారుల చర్చ!

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఉన్నత విద్యా కళాశాలల బంద్ కొనసాగుతున్న నేపథ్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఆర్థిక, విద్య, సంక్షేమ శాఖల అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మంగళవారం సాయంత్రం చర్చించారు. కళాశాలల సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించిన నేపథ్యంలోనే ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. బంద్ రెండో రోజుకు చేరడం.. పరీక్షల నిర్వహణకు కూడా యాజమాన్యాలు సహకరించకపోవడం.. ఈ నెల 8వ తేదీన కళాశాలల ఉద్యోగులతో బహిరంగ సభ నిర్వహించాలని సమాఖ్య నిర్ణయించిన నేపథ్యంలో ప్రభుత్వం బంద్ విరమింపజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు భావిస్తున్నారు. ఫీజు బకాయిలు చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రే స్వయంగా హామీ ఇచ్చినందున... తక్షణం కొంత మొత్తం నిధులను విడుదల చేయకుండా బంద్ విరమించుకోవాలని కోరలేమన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైనట్లు సమాచారం. కీలకమైన ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ కళాశాలల తరగతులు కొనసాగకపోతే విద్యార్థులు నష్టపోతారని... అది మంచిది కాదని అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. వీలున్నంత మేరకు నిధులను కాలేజీల ఖాతాల్లో జమ చేయాలని ఆర్థిక శాఖ అధికారులకు సీఎస్ సూచించినట్లు సమాచారం. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, విద్యాశాఖ కార్యదర్శి శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వివిధ సంక్షేమ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

మన తెలంగాణ
బుధవారం 5, నవంబర్ 202

# రీయింబర్స్‌మెంట్‌పై అధ్యయన కమిటీ

- ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్న కమిటీ
- చైర్మన్‌గా వ్యవహరించనున్న సంక్షేమశాఖ స్పెషల్ సిఎస్
- సభ్యులుగా కోదండరాం, కంచ ఐలయ్య
- 3నెలల్లో నివేదిక

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై అధ్యయనానికి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చే సింది. ఈ మేరకు మంగళవారం సిఎస్ కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. సంక్షేమశాఖ స్పెషల్ సిఎస్ చైర్మన్‌గా, ప్రొ ఫెసర్ కంచ ఐలయ్య, కోదండ రాం, ఆర్థి క, విద్య, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ సంక్షేమశాఖల కార్యదర్శులు, ఉన్నత విద్యా మండలి చైర్మన్‌తో పాటు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెంలగాణ హయ్యర్ ఎడ్యుకేషన్(ఫతి) నుంచి ముగ్గురు ప్రతినిధులను కమిటీలో సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై కమిటీ.. ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను కమిటీ పరిశీలించనుంది. 3 నెలల్లో కమిటీ నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. విద్యా సంస్థలు పేర్కొన్న సూచనలపై కూడా కమిటీ



అధ్యయనం చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ ప్రైవేట్ వృత్తి విద్య, డిగ్రీ కాలేజీలు చేపట్టిన బంద్ రెండో రోజు కొనసాగింది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసే వరకూ కొనసాగించనున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెంలగాణ హయ్యర్ తరువాయి12లో

# అధ్యయన కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

ఎడ్యుకేషన్(ఫతి) నాయకులు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల నిరసనలో భాగంగా ఈ నెల 8న ఎల్.బి.స్టేడియంలో మంది అధ్యాపకులు, కళాశాలల సిబ్బందితో సమావేశం నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు. అలాగే ఈ నెల 11న 10 లక్షల మంది విద్యార్థులతో హైదరాబాద్‌లో లాంగ్ మార్చ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో దాదాపు 2,500 ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయని ఈ బంద్‌లో పాల్గొన్నట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు. వీటిలో ఇంజనీరింగ్, ఫార్మసీ, లా, బి.ఎడ్, ఎంబిఎ, ఎంసిఎ, నర్సింగ్, ఇతర ప్రొఫెషనల్ కాలేజీలు ఉన్నాయని అన్నారు.

## ఫార్మసీ పరీక్షలకు తక్కువగా హాజరు నమోదు

బి. ఫార్మసీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. అయితే ఈ పరీక్షలకు 12 శాతం మాత్రమే హాజరు నమోదైంది. జెఎన్‌టియుహెచ్ పరిధిలో 9 కాలేజీలు పరీక్షలు నిర్వహించగా, 52 కాలేజీలు పరీక్షలను బహిష్కరించినట్లు ప్రైవేట్ యాజమాన్యాలు తెలిపాయి. కాగా, కొన్ని కాలేజీలు షెడ్యూల్ ప్రకారం విద్యార్థులను పరీక్ష రాయడానికి అనుమతించలేదని తెలిసింది.

## చర్చనీయాంశంగా కమిటీని ఏర్పాటు

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ ప్రైవేట్ కాలేజీలు బంద్ పాటిస్తుండగా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఒకపక్క ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. వాయిదాల రూపంలో బకాయిలు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం ప్రతిపాదిస్తుంది. తమకు హామీ ఇచ్చిన మేరకు నిధులు విడుదల చేస్తే తమ నిరసనను విరమిస్తామని యాజామన్యాలు ప్రభుత్వానికి తేల్చిచెప్పినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం పెరుగుతోంది.

హైదరాబాద్
బుధవారం 5-11-2025
ఆంధ్రప్రభ

# బోధనంపై కమిటీ

## అధ్యయనానికి ఆదేశం

**సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ చైర్మన్‌గా ప్రత్యేక కమిటీ ఏర్పాటు • మూడు నెలల్లో నివేదిక కోరిన రాష్ట్ర ప్రభుత్వం • ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు లేవనెత్తిన సమస్యలు కూడా పరిగణనలోకి**



సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ సవ్యసాచి ఘోష్



ప్రొ. కోదండరాం



ప్రొ. కంచె ఐలయ్య

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ఫీజు రీయింబర్స్‌మెంట్ వివాదం ముగించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాష్ట్రంలో బోధనా ఫీజు (రీయింబర్స్‌మెంట్) విధానంపై అధ్యయనానికి ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సంక్షేమ శాఖ స్పెషల్ సీఎస్ చైర్మన్‌గా, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, ఆర్థిక, విద్య, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల కార్యదర్శులు, ఉన్నత విద్యా మండలి చైర్మన్‌తోపాటు ఉన్నత విద్యాసంస్థల నుంచి ముగ్గురు ప్రతినిధులను ఈ కమిటీలో సభ్యులుగా నియమిస్తూ జీవో జారీ చేసింది. ఈ జీవో గత నెల 28న రూపొందించగా,కొంత ఆలస్యంగా మంగళ వారం నాడు వెలుగు లోకి వచ్చింది. ప్రత్యేక ట్రస్టు ద్వారా ఫీజ్ రీఎంబర్స్‌మెంట్‌కు ఉన్న సాధ్యాసాధ్యాలు, మంచి చెడులను ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. ఫీజు రీఎంబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సలహాలతో సిఫార్సులు చేయనుంది. 3 నెలల్లో ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. విద్యాసంస్థలు చేసిన సూచనలను కూడా పరిగణన లోకి తీసుకోవాలని, వాటిని కూడా అధ్యయనం చేయాలని ఉత్తర్వుల్లో వెల్లడించింది. గత నెల 28తో ఈ జీవో విడుదల చేసింది. గత కొన్నేళ్లుగా రీయంబర్స్‌మెంట్ నిధుల చెల్లింపుల్లో ➪ 6వ పేజీలో...

# బోధనంపై కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

తీవ్ర జాప్యం చోటు చేసుకొంటున్నది. ఈ నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగుతామంటూ పలు దఫాలుగా ప్రకటనలు చేస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం క్రమంగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తున్నాయి. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపడం, అందుకు ఆ కాలేజీల యాజమాన్యాలు అంగీకరించడం వంటివి జరిగుతూ వస్తున్నాయి. అలా పలు దఫాలుగా నగదు చెల్లిస్తున్నాయి. అయితే కొన్ని సమయాల్లో నగదు చెల్లింపులు తీవ్ర ఆలస్యమవుతోంది. దీంతో ప్రభుత్వ వ్యవహారశైలిపై యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో కాలేజీల యాజమాన్యం రంగంలోకి దిగి బంద్ అంటూ ప్రకటనలు చేస్తున్నాయి. ఈ తరహా ఘటనలు పునరావృతం కావడంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయివేటు కాలేజీ యాజమాన్యాల సమ్మె నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పరీక్షలను వాయిదా వేయాలని సమాఖ్య అన్ని యూనివర్సిటీలను కోరింది. దీనికి స్పందించిన అధికారులు పలు పరీక్షలను వాయిదా వేశారు. ముఖ్యంగా జేఎన్‌టీయూ పరిధిలోని ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ వార్షిక పరీక్షలు వాయిదా పడ్డాయి. అలాగే, బీఈడీ, డీఈడీ పరీక్షలు, పలు కాలేజీల్లో జరుగుతున్న ఇంజనీరింగ్ ఇంటర్నల్ పరీక్షలు కూడా వాయిదా వేస్తున్నట్లు యూనివర్సిటీలు ప్రకటించాయి.



## కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ.. విద్యార్థులపై లేదా?

- **తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి**
- **బీసీ విద్యార్థి సంఘం అధ్వర్యంలో ఉన్నత విద్యా మండలి ముట్టడి**

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** రాష్ట్ర ప్రభుత్వానికి కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ విద్యార్థులపై చూపించడం లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును అంగకారంలో నెట్టివేస్తోందని ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఉన్నత విద్యా మండలి ముట్టడిలో భాగంగా ఉన్నత విద్యామండలి ప్రధాన కార్యాలయం గేటు ఎదుట విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారు. విద్యార్థులకు మద్దతుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వందలాధి మంది విద్యార్థులు తరలిరావడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఆందోళన కారులకు పోలీసులకు మధ్య తోపులాట జరగడంతో ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ. 9 వేల కోట్లను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యచరణ చేపట్టాల్సి వస్తోందని హెచ్చరించారు. నంద గోపాల్ ఉదయ్, శివమ్మ, రాంబాబు, సాయి వెంకట్, నిఖిల్, రాహుల్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ మంగళవారం 4-11-2025

# నేటినుంచి అన్ని పరీక్షల బహిష్కరణ

## ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ప్రకటన

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయి ల్లో రూ.300 కోట్లు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం నుంచి ప్రతిపాదన వచ్చినప్పటికీ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య మాత్రం బకాయిపడ్డ మొత్తాలను చెల్లించేవరకు నిరవధిక సమ్మెను విరమించేది లేదని తెగేసి చెప్పాయి. బకాయిపడ్డ రూ.900 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తా మన్నా అంగీకరించేది లేదని, రూ.5వేల కోట్లలో 50శాతం రూ.2500కోట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖత తెలిపితే సమ్మె విరమించే అంశాన్ని ఆలోచిస్తామని సమాఖ్య ఛైర్మన్ నిమ్మటూరి రమేష్‌బాబు చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైన ఉన్నత విద్యా సంస్థల నిర వధిక బంద్ విజయవంతమైందని, జూనియర్ కళాశా లల యాజమాన్యాలు సంఘీ భావం తెలిపి బంద్‌లో పాల్గొన్నాయన్నారు. మంగళవారం నుండి అన్ని పరీక్షలను బహిష్కరిస్తున్నట్టు ఆయన తెలిపా రు. ప్రభుత్వం దిగివచ్చి తమ డిమాండ్లను పరిష్కరించేం తవరకు బంద్ కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు. ఈ నెల 8న సరూర్‌నగర్ స్టేడియంలో రాష్ట్రంలోని 2వేల విద్యా సంస్థల్లో పనిచేస్తు న్న బోధనా, బోధనేతర సిబ్బందితో హైదరాబాద్‌లో భారీ సమావేశం నిర్వహిస్తు న్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11న పది లక్షల మంది విద్యార్థులతో భారీ సభ నిర్వహించే ప్రణాళిక ఉందని కూడా ఆయన ప్రకటించారు. ఏ పరిణా మాలు జరిగినా అందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని చెప్పారు. కాగా.. ఎస్ఎఫ్ఐ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదా యాన్ని ముట్టడించే దుకు ప్రయత్నించింది.

## ● 30 వేల మందితో ఈనెల 8న సమావేశం

## ● ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాల సమాఖ్య హెచ్చరిక

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఉన్నత విద్యా కళాశాలలకు ప్రభుత్వం బకాయిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో 50 శాతం.. అంటే రూ.5వేల కోట్లు చెల్లించేవరకు కళాశాలల బంద్ కొనసాగుతుందని ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాల సమాఖ్య తేల్చి చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి కళాశాలల నిరవధిక బంద్ ప్రారంభమైనందున సమాఖ్య ఈసీ సమావేశం నిర్వహించారు. అనంతరం సమాఖ్య ఉపాధ్యక్షుడు అల్జాపూర్ శ్రీనివాస్, కోశాధికారి కొడాలి కృష్ణారావు తదితరులతో కలిసి ఛైర్మన్ ఎన్.రమేశ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం నుంచి పరీక్షలు కూడా బహిష్కరిస్తున్నామని తెలిపారు. కొన్ని కళాశాలలకు డబ్బులు ఇచ్చారని, అది ఎలా జరిగిందో తెలియడానికి విజిలెన్స్ విచారణ ప్రారంభించాలని రమేశ్ డిమాండ్ చేశారు. ఈనెల 8వ తేదీన 30 వేల మంది కళాశాలల సిబ్బందితో హైదరాబాద్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో సిబ్బందికి జీతాలు చెల్లించకపోతున్నామని, మంచి అధ్యాపకులు రాష్ట్రం వదిలి వెళ్లిపోతున్నారని, ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తోందని అల్జాపూర్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. మావేశంలో సునీల్ కుమార్, రాందాస్, జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలపై కలెక్టరేట్ల ముట్టడి నేడే



మాట్లాడుతున్న రామకృష్ణ

గోల్నాక, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 8 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టరేట్లను ముట్టడించనున్నట్లు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ తెలిపారు. సంక్షేమ భవన్, హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని వేలాది మంది విద్యార్థులతో ముట్టడించి దిగ్బంధం చేస్తామని చెప్పారు. సోమవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి కొనసాగుతుందన్నారు.

## ఎంటెక్ కోర్సుల్లో 14 సీట్ల భర్తీ

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఎంటెక్ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి నిర్వహించిన స్పాట్ ప్రవేశాల్లోనూ సగానికి పైగా సీట్లు మిగిలిపోవడం విశేషం. జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ పర్యవేక్షణలో స్పాట్ ప్రవేశాలు సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి జరిగాయి. జేఎన్‌టీయూ హెచ్ క్యాంపస్‌తో పాటు సుల్తాన్‌పూర్, జగిత్యాల కళాశాలల్లో మొత్తం ఖాళీ సీట్లు 35 ఉండగా.. రెండు రోజుల్లో కలిపి 14సీట్లు భర్తీ అయ్యాయి.

# ప్రైవేటు కాలేజీల బంద్ ప్రశాంతం

- రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల మూత
- మాది జీవన్మరణ సమస్య.. అన్నింటికీ సిద్ధమయ్యాం
- కనీసం రూ. 5వేల కోట్ల బకాయిలు విడుదల చేయాల్సిందే
- రెండేళ్లలో ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలే
- ప్రైవేటు కాలేజీల యాజమాన్య సంఘాల సమాఖ్య ఆరోపణ
- తొలిరోజు 98శాతం కళాశాలలు బంద్‌లో పాల్గొన్నాయని వెల్లడి

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు మూతపడ్డాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్‌తో సోమవారం నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ సహా అన్ని వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్ చేపట్టాయి. సెలవులు ఇస్తున్నామని ఆదివారమే విద్యార్థులకు, తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాయి. కొన్ని విద్యా సంస్థలు తమ హాస్టళ్లలో ఉన్న విద్యార్థులను ఇళ్లకు పంపేశాయి. ఫీజు బకాయిల విడుదల చేయాలంటూ కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో ప్రైవేటు కాలేజీల సంఘం ఆధ్వర్యంలో

మిగతా 3వ పేజీలో...

# ప్రైవేటు కాలేజీల బంద్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

ధర్నా చేశారు. కాగా, హైదరాబాద్‌లో బాచుపల్లి, గండిపేట ప్రాంతాల్లోని రెండు పేరున్న కళాశాలలు, మైసమ్మగూడలోని ఓ మాజీ మంత్రికి చెందిన విద్యా సంస్థలు సోమవారం బంద్‌కు దూరంగా ఉన్నాయి.




కరీంనగర్‌లో నిరసన తెలుపుతున్న ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు

### హామీ నిలబెట్టుకోనందునే బంద్: ఫాతీ

రాష్ట్రంలోని ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల్లో 98శాతం మేర తొలిరోజు బంద్‌లో పాల్గొన్నాయని ప్రైవేటు కాలేజీల యాజమాన్య సంఘాల సమాఖ్య (ఫాతీ) ప్రకటించింది. మంగళవారం నుంచి వందశాతం కాలేజీలు పాల్గొంటాయని తెలిపింది. ఫాతీ ప్రతినిధులు సోమవారం హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాతీ అధ్యక్షుడు నిమ్మగడ్డ రమేశ్‌బాబు మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోక పోవడంతో మరో మార్గం లేక సమ్మెకు దిగామని చెప్పారు. ఫీజు బకాయిలు అడిగితే ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడం బాధాకరమని పేర్కొన్నారు. "పెద్దన్నలా అండగా ఉండాల్సిన ప్రభుత్వం విజిలెన్స్ పేరుతో బెదిరించడం సరికాదు. ఏవైనా కాలేజీలు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను దుర్వినియోగం చేశాయని ప్రభుత్వం భావిస్తే.. దానికి కారణం కాలేజీల యాజమాన్యాలు కాదు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జారీచేసిన తహసీల్దార్లే కారణం. ప్రభుత్వం వారిని కూడా బాధ్యులను చేయాలి" అని రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. సిబ్బందికి జీతాలు కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో విద్యా సంస్థల యాజమాన్యాలు ఉన్నాయని.. అలాంటి పరిస్థితుల్లో నాణ్యమైన విద్య ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక రెండేళ్ల పాటు ఎలాంటి ఒత్తిడీ చేయకుండా ఓపిక పట్టామని చెప్పారు. కాలేజీల యాజమాన్యాలకు ఇది జీవన్మరణ సమస్య అని, అన్నింటికీ సిద్ధమయ్యే సమ్మెకు దిగామని పేర్కొన్నారు. గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన రూ.1,500 కోట్లు నిధుల విడుదల, ఫాతీ ప్రతినిధులతో కమిటీ, సీఎంతో సమావేశం ఏర్పాటు మూడు హామీల్లో ఒక్కటీ అమలు కాలేదన్నారు. మొత్తం రూ.10వేల కోట్ల బకాయిల్లో కనీసం సగం మేర రూ. 5వేల కోట్లు విడుదల చేశాకే ప్రభుత్వంతో చర్చలు ఉంటాయని, అప్పటివరకు సమ్మె కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 8న 30వేల మంది సిబ్బందితో హైదరాబాద్‌లో సమావేశం నిర్వహిస్తామని.. ఈ నెల 11న 10లక్షల మంది విద్యార్థులతో భారీ ఆందోళన చేపడతామని రమేశ్‌బాబు తెలిపారు. ఇక ఫాతీ ఉపాధ్యక్షుడు అలీజాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉన్నత ఆశయంతో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఏడాది విద్యారంగానికి కేటాయించిన రూ.23,700 కోట్ల బడ్జెట్‌ను ప్రభుత్వం ఎక్కడ ఖర్చు చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

### జేఎన్టీయూ స్పాట్ అడ్మిషన్లపై 'ఫీజు' ఎఫెక్ట్!

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ)లో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియపై ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభావం కనిపించింది. వర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఖాళీగా ఉన్న 112కుపైగా పీజీ సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. అభ్యర్థులు పెద్ద సంఖ్యలోనే వచ్చినా.. శనివారం ఏడు, సోమవారం మరో ఏడు సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. పీజీఈసెట్ నిబంధనల ప్రకారం.. ఎంటెక్ స్పాట్ అడ్మిషన్ల కోసం అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని, అలా లేని వారికి సీట్లు కేటాయించేందుకు వీలు కాలేదని అడ్మిషన్ల విభాగం డైరెక్టర్ తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రాలేదంటూ కాలేజీలు తమకు బీటెక్ సర్టిఫికెట్లను ఇవ్వలేదని అభ్యర్థులు వాపోయారు.

మంగళవారం | 4 | నవంబర్ | 2025
హైదరాబాద్ | www.sakshi.com

# తగ్గండి.. తగ్గేదేలే

## మూతపడిన ప్రైవేట్ కాలేజీలు

- చర్చలకు యాజమాన్యాల నిరాకరణ..పూర్తిగా బకాయిలు ఇస్తేనే సంప్రదింపులు
- ప్రస్తుతానికి రూ.300 కోట్లు ఇస్తామంటున్న ప్రభుత్వం
- ఇప్పుడు లొంగితే అంతర్గత అలజడి... తేల్చి చెప్పిన యాజమాన్యాలు



సాక్షి, హైదరాబాద్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు ఇచ్చిన పిలుపుతో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీలన్నీ మూతపడ్డాయి. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫతి) ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించింది. ఇంజనీరింగ్, డిగ్రీ, డిప్లొమా, పాలిటెక్నిక్‌తో కలిపి మొత్తం 14 రకాలకు చెందిన 2,500 ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థలున్నాయి. దోస్త్‌లేని డిగ్రీ కాలేజీలు, డీమ్డ్, ప్రైవేటు యూనివర్సిటీలు, కొన్ని కాలేజీలు కలిపి 400 వరకూ బంద్‌లో పాల్గొనలేదు. పలు జిల్లాల్లో కాలేజీల ఉద్యోగులు గేట్లకు తాళం వేసి, గేటు వద్ద నిరసన తెలిపారు. మరికొన్ని చోట్ల విద్యార్థులు కూడా నిరసనలో పాల్గొన్నారు.

**కాస్త తగ్గండి:** బంద్‌ను విఫలం చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం రంగంలోకి దిగింది. కాలేజీ యాజమాన్యాలకు ఫోన్లు చేసి, తనిఖీలకు

మిగతా 16వ పేజీలో ▶

# 'అగ్రి' కాలేజీలు వ్యవసాయ వర్సిటీకే

## నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకున్న ఎస్సీ, బీసీ గురుకుల సొసైటీలు

సాక్షి, హైదరాబాద్: గురుకుల విద్యాసంస్థల పరిధిలోని వ్యవసాయ డిగ్రీ కాలేజీలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం( పీజేటీఏయూ) పరమయ్యాయి. ఎస్సీ గురుకుల సొసైటీ పరిధిలోని ఒక డిగ్రీ కాలేజీతోపాటు బీసీ గురుకుల సొసైటీ పరిధిలోని రెండు డిగ్రీ కాలేజీలను వర్సిటీ ఆధ్వర్యంలో కొనసాగనున్నాయి. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్న యంత్రాంగం ... కాలేజీలను వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అప్పగించాలని నిర్ణయించింది. దీంతో ఇప్పటివరకు ఈ కాలేజీలను నిర్వహించిన ఎస్సీ, బీసీ గురుకుల సొసైటీలు నిర్వహణ బాధ్యత నుంచి తప్పుకున్నాయి. మూడేళ్లుగా నిర్వహిస్తున్న కాలేజీలను వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అప్పగించినప్పటికీ విద్యార్థులకు ఫీజులు చెల్లించాలని గురుకుల సొసైటీలు నిర్ణయించాయి. కోర్సు ఫీజులు ఇంకా ఖరారు కానప్పటికీ ప్రాథమికంగా రూ. 15 లక్షల వరకు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి ఈ కాలేజీల్లో గురుకుల సొసైటీ విద్యార్థులున్నప్పటికీ త్వరలో గురుకులాల కోటా తగ్గించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# తగ్గండి.. తగ్గేదేలే

▶ మొదటి పేజీ తరువాయి

వస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. దీనికి కాలేజీ యాజమాన్యాలు నిరాకరించాయి. మరోవైపు ప్రభుత్వ స్థాయిలో బుజ్జగింపులు జరిగాయి. ఉన్నతాధికారులు యాజమాన్యాల ప్రతినిధులతో మాట్లాడారు. వీలైనంత త్వరగా రూ.300 కోట్లు మంజూరు చేస్తామని బంద్‌ను విరమించాలని సీఎం కార్యాలయం యాజమాన్యాలకు ఫోన్లు చేసింది. ఇంకోవైపు బంద్ లేకుండా సంప్రదింపులు జరపాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి ముఖ్యమంత్రి కార్యాలయం సూచించింది. ఆయన చేసిన ప్రయత్నాలూ కూడా ఫలించలేదు. డబ్బులు ఇవ్వకుండా బంద్ విరమిస్తే ఫతిలో అభిప్రాయభేదాలొస్తాయని, అంతర్గతంగా వ్యతిరేకత పెరుగుతుందని ఫతి నేతలు మండలి చైర్మన్‌కు తెలిపారు. ఇదే విషయాన్ని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

**రాత్రి వరకూ ఫోన్లు**

బంద్ విరమిస్తే బకాయిలపై చర్చిస్తామని సోమవారం రాత్రి వరకూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫతి నాయకులకు ఫోన్లు వచ్చాయి. రూ.10 వేల కోట్లు ఇవ్వాల్సిన చోట రూ.900 కోట్లు ఇస్తామని ఆరు నెలలుగా ప్రభుత్వం ఊరిస్తోందని, గతంలో ఈ మాటలు విని ఆందోళనను విరమించుకున్నామని, ఈసారి అలా చేస్తే తమ దారి తాము చూసుకోవాల్సి వస్తుందని కొంతమంది ఫతి నేతలు హెచ్చరించారు. దారికి తెచ్చేందుకు ప్రభుత్వం, తాడోపేడో తేల్చుకోవాల్సిందేనని యాజమాన్యాలు ఉండటంతో కాలేజీల మూత వ్యవహారం ఎంత కాలం కొనసాగుతుందనే ఆందోళన అన్నివర్గాల నుంచి వ్యక్తమవుతోంది.

**ఆందోళన మరింత తీవ్రతరం : ఫతి అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రమేశ్‌బాబు**

ప్రభుత్వం హామీతో సరిపెట్టి డబ్బులు మాత్రం ఇవ్వలేదని ఫతి అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రమేశ్ అన్నారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఫతి నేతలు మాట్లాడారు. బకాయిల మొత్తంలో 50 శాతమైనా తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 8వ తేదీన 30 వేల మంది కాలేజీ సిబ్బందితో హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. 11వ తేదీన 10 లక్షల మంది విద్యార్థులతో రాజధానిలో సభ పెట్టబోతున్నట్టు చెప్పారు. రూ. 300 కోట్లు ఇస్తామని, బంద్ విరమించమంటూ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను ఏ కాలేజీ యాజమాన్యం అంగీకరించడం లేదన్నారు. సీబీఐటీ, వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి, మాతృశ్రీ కాలేజీలు బంద్‌లో పాల్గొనలేదని, వారితో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.



మీడియాతో మాట్లాడుతున్న 'ఫతి' నాయకులు

**బ్లాక్ మెయిల్‌కు భయపడేదే లేదు : అల్జాపూర్ శ్రీనివాస్ (ఫతి వైస్ ప్రెసిడెంట్)**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర రెడ్డి తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేయాలని చూస్తోందని ఫతి ఉపాధ్యక్షుడు అల్జాపూర్ శ్రీనివాస్ అన్నారు. నిరుద్యోగ యువత స్థాపించిన కాలేజీలు నిధులు లేక అలమటిస్తున్నాయని మొత్తుకుంటుంటే, ప్రభుత్వం విజిలెన్స్ దాడుల పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తోందని మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.సునీల్ రుమార్, కోశాధికారి కృష్ణారావు, కోఆర్డినేటర్ రాంజాన్, పీజీ కాలేజీల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సూర్యనారాయణరెడ్డి , ఫతి నాయకుడు లీలా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత
వెలుగు
మంగళవారం | హైదరాబాద్
04.11.2025
www.v6velugu.com

# ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?

- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి అన్వర్

**మేడిపల్లి, వెలుగు:** ఫీజు బకాయిలు ఇవ్వమని అడిగినందుకు విద్యాసంస్థల యాజమాన్యాలపై ప్రభుత్వం విజిలెన్స్ దాడులు చేయించడం తగదని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్ అన్నారు. ఫీజు బకాయిల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు నవంబర్ 3 నుండి నిరవధిక బంద్ చేస్తామని ప్రకటిస్తే, ప్రభుత్వం ఫీజు బకాయిల నిధులు దుర్వినియోగంపై విజిలెన్స్ దాడులకు దిగడం బ్లాక్‌మెయిల్ చేయడమేనన్నారు. ఫీజు బకాయిలు విడుదల చేశాక తనిఖీలు నిర్వహించాలని కోరారు. హరీశ్, అరవింద్, సందీప్, వికారం, సాయి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఉప్పల్ డిపో వద్ద నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**కూకట్‌పల్లి:** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జేఎన్‌టీయూలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. తరగతులను బహిష్కరించారు. అనంతరం వర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు అంబటి విశ్వజ్ఞతేజ, ఎరవెల్లి జగన్, భానుప్రకాశ్‌నాయక్ మాట్లాడుతూ.. రీయింబర్స్‌మెంట్ ఆలస్యం చేయడంతో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు.

# ప్రైవేటు కాలేజీలకు తాళాలు

- నేటి నుంచి జరిగే పరీక్షలన్నీ బహిష్కరణ
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం మేనేజ్‌మెంట్ల ఆందోళన

**హైదరాబాద్, వెలుగు:** ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కోసం ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ఆందోళన బాట పట్టాయి. సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ తదితర 14 రకాల కోర్సులకు సంబంధించిన కాలేజీలు మూతపడ్డాయి. ఆయా కాలేజీలకు తాళాలు వేసి నిరసన తెలిపాయి. రాష్ట్రంలో 2,300 దాకా కాలేజీలుంటే తొలిరోజు రెండు వేల దాకా కాలేజీలు సమ్మెలో పాల్గొన్నాయని మేనేజ్‌మెంట్ల సంఘం ప్రకటించింది. మంగళవారం నుంచి జరిగే పలు పరీక్షలనూ బహిష్కరిస్తున్నామని సంఘం తెలిపింది. సోమవారం హైదరాబాద్‌లో ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫతీ) ఈసీ సమావేశమైంది. భేటీ అనంతరం ఫతీ చైర్మన్ రమేష్ బాబు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు విషయంలో ప్రభుత్వం దిగివచ్చి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు కాలేజీల బంద్ కొనసాగుతుందన్నారు. “సుమారు రూ.10 వేల కోట్ల బకాయిలున్నాయి. 5 వేల కోట్లు చెల్లించే వరకు సమ్మె కంటిన్యూ చేస్తాం. బకాయిలు అడిగితే ప్రభుత్వం బెదిరిస్తున్నది. నాలుగేండ్లుగా కాలేజీలకు డబ్బులు ఇవ్వకుండా.. విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించడం కరెక్టేనా?” అని రమేష్ బాబు వ్యాఖ్యానించారు. ఫతీ వైస్ చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఫీజు రీయింబర్స్ మెంట్ స్కీమ్ ను ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. భేటీలో ఫతీ సెక్రటరీ జనరల్ సునీల్ కుమార్, ట్రెజరర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




## మినిస్టర్స్ క్వార్టర్స్ ను ముట్టడించిన ఎస్ఎఫ్ఐ

**తక్షణమే పెండింగ్ లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయాలను ముట్టడించారు. ఆందోళనకారులను ప్రధాన గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రజనీకాంత్, టి.నాగరాజు మాట్లాడుతూ బకాయిలను విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రస్తుతం మొత్తం రూ.10,500 కోట్లు బకాయిలు ఉన్నాయని తెలిపారు.**

www.ntnews.com
నమస్తే తెలంగాణ
హైదరాబాద్,
ఆదివారం 2 నవంబర్ 2025

# రేపటి నుంచి కాలేజీల నిరవధిక బంద్

కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరుకు సిద్ధమైన ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు

- దశలవారీగా ఉద్యమాలకు ఫతి పిలుపు
- 6న 2లక్షల మంది అధ్యాపకులతో సభ
- 10న విద్యార్థులతో చలో హైదరాబాద్
- సర్కారు స్పందించకుంటే మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తం
- విజిలెన్స్ దాడులకు భయపడబోం: ఫతి



హైదరాబాద్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పోరుబాట పట్టనున్నాయి. ఇప్పటికే సర్కారుపై జంగ్‌సైరన్ మోగించాయి. దీనిలో భాగంగా సోమవారం నుంచి కాలేజీల నిరవధిక బంద్‌ను తలపెట్టాయి. ఈ మేరకు హైదరాబాద్‌లో శనివారం మీడియా సమావేశంలో ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హైయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫతి) దశలవారీ ఉద్యమ కార్యాచరణను ప్రకటించింది. ఈ నెల 10న లేదా 11 తేదీల్లో

ఆంధ్రప్రభ

ఆదివారం 2-11-2025

# రేపటి నుంచి ప్రైవేటు కళాశాలలు బంద్

- ఫీజు బకాయిల కోసం ప్రభుత్వంపై పోరుకు సిద్ధమైన సమాఖ్య
- విజిలెన్స్ విచారణ అంటే బెదిరించడమేనని ప్రభుత్వానికి స్పష్టం
- ఎన్ని ఇబ్బందులు సృష్టించినా వెనక్కి తగ్గేది లేదన్న ఫతి చైర్మన్ రమేష్‌బాబు



**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** ఫీజు బకాయిల విడుదల కోసం ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సమాఖ్య (ఫతి) మరో మారు ప్రభుత్వంపై పోరుకు సిద్ధమైంది. బకాయిల విడుదల కోసం ప్రభుత్వానికి ఫతి విధించిన డెడ్‌లైన్ ముగిసింది. దీంతోనవంబర్ 3 నుండి తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేటు కాలే జీలు నిరవధికంగా బంద్ చేయాలని సమాఖ్య నిర్ణ యించింది. రూ.900 కోట్ల ఫీజు రీయం బర్స్‌మెంట్ బకా యిలను నవంబర్ 1వ తేదీలోపు చెల్లించాలని గతంలో ప్రభు త్వానికి ప్రయివేట్ కాలేజీ యాజ మాన్యాలు అల్టిమేటం జారీ చేశాయి. గడువు ముగిసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పం దన రాకపోవడంతో మళ్లీ సమ్మెకు సిద్ధమయ్యాయి. ఈ విష యమై తెలంగాణ ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల యాజ మాన్య సమాఖ్య చైర్మన్ రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రయి వేటు కళాశాలలకు రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ అడి గితే విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తారా...? అని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారంలోగా రూ. 9వందల కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోతే 3వ తేదీ నుండి నిరవధిక బంద్ నిర్వహిస్తామని ప్రకటిం చారు. బంద్ నేపథ్యంలో అన్ని పరీక్షలు వాయిదా వేయాలని యూనివర్సిటీలను కోరారు. నవంబర్ 6న లక్షయాభై వేల మంది కాలేజీ స్టాఫ్‌తో సమావేశం ఏర్పాటు చేస్తామని, నవం బర్ 10 లేదా 11 వ తేదీన పది లక్షల మంది విద్యార్థుల తో హైదరా బాద్‌లో నిరసన చేపడతామన్నారు. ఈ నిరసన అనం తరం ఎమ్మెల్యేలు,మంత్రులు,ఎంపీల ఇళ్ల ముట్టడి చేస్తామని ఆయన ప్రకటించారు. ఆ తర్వాత కలెక్టరేట్‌ల ముట్టడి నిర్వహిస్తామని చెప్పారు. కాగా.. ప్రైవేటు కళాశాలల పై విజి లెన్స్ విచారణ అంటే బ్లాక్ మెయిల్ చేయడమేనని ఫతి వైస్ ప్రెసిడెంట్ అల్లాపూర్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఫీ జు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపు బాధ్యత ఎమ్మెల్యేలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నిరసనలతో ప్రభుత్వాలు పడిపోయాయని గుర్తు చేశారు. కళాశాలల యాజమాన్యాలను బెదిరింపులతో భయపెట్టాలనే ఆలోచన ప్రభుత్వం మానుకోవాలన్నారు.

## బంద్‌కు ఏఐఎస్ఎఫ్ మద్దతు

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియం బర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుండి ప్రైవేట్ డిగ్రీ ,పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలు చేస్తున్న నిరవధిక బంద్‌కు ఏఐఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు తెలిపింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదలపై నిర్లక్ష్యం చేస్తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుందనిఆరోపించింది. ఈ విషయమై శనివారం ఏఐఎస్ఎఫ్ ఒక ప్రకటన విడుదల చేసింది.

ఈనాడు ఆదివారం నవంబరు 2, 2025

# మరింత చేరువగా జేఈఈ మెయిన్

- ఈసారి భారీగా పెరిగిన పరీక్ష నిర్వహణ ప్రాంతాలు
- ఏపీలో 8 చోట్ల.. తెలంగాణలో 3 ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటు
- దరఖాస్తు ప్రక్రియకు ఈ నెల 27 తుది గడువు
- వర్చువల్ కాలిక్యులేటర్ వినియోగించుకునేందుకు అనుమతి

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఎన్ఐటీల్లో బీటెక్/బీఆర్క్ సీట్ల భర్తీకి, జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత పొందేందుకు నిర్వహించనున్న జేఈఈ మెయిన్-2026 ఈసారి విద్యార్థులకు మరింత చేరువ కానుంది. పరీక్ష నిర్వహించే పట్టణాలు/నగరాల సంఖ్య భారీగా పెంచారు. ఏపీలో 8, తెలంగాణలో 3 పట్టణాలను అదనంగా చేర్చారు. దాదాపు 14 లక్షల మంది పరీక్షలు రాస్తుండగా...ఆ సంఖ్యను మరింత పెంచాలని భావిస్తున్న జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) ఈసారి మరిన్ని ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసిన సంస్థ... పూర్తి సమాచారంతో ఇన్ఫర్మేషన్ బులిటెన్‌ను వెబ్‌సైట్‌లో ఉంచింది. ఈసారి వర్చువల్ కాలిక్యులేటర్‌ను వినియోగించుకోవచ్చు. అది కంప్యూటర్‌పైనే ఉంటుంది. దానివల్ల విద్యార్థులకు సమయం ఆదా అవుతుందని జేఈఈ నిపుణుడు, శ్రీచైతన్య విద్యాసంస్థల ఐఐటీ జాతీయ సమన్వయకర్త ఉమాశంకర్ తెలిపారు. అంతే కాకుండా కంప్యూటర్‌పై కనిపించే ప్రశ్నపత్రం ఫాంట్ సైజు, ఆయా చిత్రాలను పెంచుకొని చదువుకునేందుకు.. ..చూసుకునేందుకు అవకాశం ఇస్తున్నారని చెప్పారు.

### మారని ఎన్‌టీఏ తీరు...

శుక్రవారం అర్ధరాత్రి నోటిఫికేషన్ జారీ చేసిన ఎన్‌టీఏ...అదే రోజు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు పేర్కొనడం గమనార్హం. అక్టోబరులోనే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు చెప్పుకొనేందుకు అర్ధరాత్రి నోటిఫికేషన్ ఇచ్చిందని భావిస్తున్నారు. నోటిఫికేషన్ జారీ నుంచి ఫలితాల వరకు అన్నీ అర్ధరాత్రిళ్లు ప్రకటిస్తూ విద్యార్థులను ఆందోళనకు గురిచేయడం ఎన్‌టీఏకు అలవాటైపోయిందన్న విమర్శలు వస్తున్నాయి.

### తొలి విడతకు షెడ్యూల్ ఇలా...

దరఖాస్తులు: నవంబరు 27 వరకు

పరీక్ష రాసే ప్రాంతంపై స్పష్టత: జనవరి మొదటి వారం నాటికి

హాల్‌టికెట్లు: తర్వాత ప్రకటిస్తారు

పరీక్షలు: జనవరి 21 - 30 మధ్య

ఫలితాల విడుదల: ఫిబ్రవరి 12 నాటికి

### చివరి విడతకు...

- జనవరి ఆఖరి వారంలో దరఖాస్తుల స్వీకరణ మొదలవుతుంది.
- ఏప్రిల్ 2 నుంచి 9వ తేదీ మధ్య పరీక్షలు జరుగుతాయి.
- తుది ఫలితాలు ఏప్రిల్ 20వ తేదీ నాటికి వెల్లడిస్తారు.

### పరీక్ష నిర్వహించే ప్రాంతాలు...

హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, కొత్తగూడెం.. ఇవన్నీ గత ఏడాది వరకు ఉన్నవి. ఈసారి ఆదిలాబాద్, పెద్దపల్లి, కోదాడ కొత్తగా చేరాయి. మొత్తం 14 ప్రాంతాలు.

### ఇవీ ముఖ్యాంశాలు...

- 2024, 2025తోపాటు వచ్చే మార్చిలో జరిగే ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు జేఈఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- రోజుకు రెండు షిఫ్టుల్లో పరీక్ష జరుగుతుంది. ఉదయం 9-12 వరకు, మధ్యాహ్నం 3-6 గంటల వరకు నిర్వహిస్తారు.
- పరీక్షలను తెలుగు, ఆంగ్లం సహా మొత్తం 13 భాషల్లో నిర్వహిస్తారు. ప్రశ్నపత్రం ఆంగ్లంతోపాటు అభ్యర్థులు కోరుకున్న ప్రాంతీయ భాషలో కూడా ఇస్తారు. పేపర్-1 300 మార్కులకు, పేపర్-2 400 మార్కులకు ఉంటుంది.

ఈనాడు ఆదివారం నవంబరు 2, 2025

## పీజీ వైద్య విద్య యాజమాన్య కోటాలో

# 85% సీట్లు స్థానికులకే

- ఎంక్యూ1లో ఇకపై 15 శాతమే అఖిల భారత కోటాకు
- జీవో తీసుకురానున్న రాష్ట్ర ప్రభుత్వం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో పీజీ వైద్యవిద్య యాజమాన్య కోటాలో స్థానిక విద్యార్థులకు అత్యధిక సీట్లు దక్కనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం శనివారం కీలక నిర్ణయం తీసుకొంది. ఈ నిర్ణయంతో వందల మంది తెలంగాణ విద్యార్థులకు మేలు జరగనుంది. ఇప్పటి వరకు ప్రయివేటు పీజీ వైద్య కళాశాలల్లో యాజమాన్య కోటా సీట్లన్నీ అఖిల భారత కోటా విద్యార్థులకే దక్కేవి.

...మిగతా 2లో

## పీజీ వైద్య విద్య యాజమాన్య కోటాలో 85% సీట్లు స్థానికులకే

(మొదటి పేజీ తరువాయి)

ఈ విధానంతో రాష్ట్ర విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, యాజమాన్య కోటాలో 85% సీట్లు మన విద్యార్థులకే కేటాయించేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి మంత్రి దామోదర్ రాజనర్సింహ తీసుకెళ్లారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించి వెంటనే స్థానిక విద్యార్థులకు లబ్ధి కలిగేలా జీవో జారీ చేయాలని వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినాను ఆదేశించారు. ఈ క్రమంలో జీవో జారీ చేసేందుకు రంగం సిద్ధమైంది. కాళోజీ వర్సిటీ నిర్వహించనున్న పీజీ కౌన్సెలింగ్‌లో ఇకపై మన వారికి యాజమాన్య కోటాలో అదనంగా లబ్ధి కలగనుంది. ఈ ఏడాది రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 318 మెడికల్ పీజీ, 70 డెంటల్ పీజీ సీట్లు దక్కనున్నాయి. ఇప్పటికే ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో స్థానిక విద్యార్థులకు అధిక ప్రాధాన్యం దక్కేలా జీవో 33ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పీజీ వైద్య కళాశాలల్లో 50% సీట్లను అఖిల భారత కోటాలో, మిగతా 50% సీట్లను కన్వీనర్ కోటాలో స్థానికులతో భర్తీ చేస్తున్నారు. మనరాష్ట్రంలో ఉన్న 19 ప్రయివేటు పీజీ వైద్య కళాశాలల్లో 1,511 వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలోని సగం సీట్లను కన్వీనర్ కోటా కింద స్థానికులకు కేటాయిస్తున్నారు. మిగతా సగం సీట్లను... ఎంక్యూ1, ఎంక్యూ2 (ఎన్ఆర్ఐ), ఎంక్యూ3 (ఇన్‌స్టిట్యూషనల్) కోటాల కింద భర్తీ చేస్తారు. ఇందులో ఎంక్యూ1కు 25% సీట్లు ఉండగా... ఎంక్యూ2, ఎంక్యూ3 రెండింటికీ కలిపి 25% సీట్లు ఉంటాయి. ఇప్పటివరకు ఎంక్యూ1 కింద భర్తీ చేస్తున్న మొత్తం సీట్లను ఆల్ ఇండియా కోటాకే కేటాయిస్తున్నారు. ఈ ఎంక్యూ1 లోని 85% సీట్లను లోకల్ విద్యార్థులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యార్థులకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై జూనియర్ వైద్యుల సంఘం సైతం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపింది.

ఆంధ్రజ్యోతి

# 85శాతం సీట్లు స్థానికులకే!

## పీజీ మేనేజ్‌మెంట్ కోటాలో రాష్ట్ర విద్యార్థులకు కేటాయింపు

- రేవంత్ సర్కారు కీలక నిర్ణయం.. నేడో, రేపో జీవో విడుదల
- పదేళ్లుగా రాష్ట్ర విద్యార్థులకు అన్యాయం.. దానికి సర్కారు చెక్
- ఇక నుంచి 318 పీజీ మెడికల్, 70 ఎండీఎస్ సీట్లు స్థానికులకే
- సీఎంకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర కృతజ్ఞతలు

హైదరాబాద్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పోస్టు గ్రాడ్యుయేట్ వైద్యవిద్య ప్రవేశాల్లో రాష్ట్ర విద్యార్థులకు మేలు చేకూరేలా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. పదేళ్లుగా వైద్య విద్యార్థులు పడుతున్న అసంతృప్తి, ఆవేదనకు ఫుల్‌స్టాప్‌పెట్టింది. రాష్ట్రంలోని ప్రైవేట్ వైద్య, దంత కళాశాలల్లోని మేనేజ్‌మెంట్ కోటా (ఎంక్యూ-1) సీట్లలో 85 % సీట్లను తెలంగాణ స్థానిక విద్యార్థులకే కేటాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ విజ్ఞప్తి మేరకు సీఎం ఈ కీలక ఫైల్ మీద శనివారం ఆమోదముద్ర వేశారు. ఇప్పటిదాకా ఈ సీట్లన్నీ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో ఉన్నాయి. దాంతో రాష్ట్ర విద్యార్థులకు నష్టం జరుగుతోంది. సర్కారు నిర్ణయంతో ఏటా 318 పీజీ మెడికల్, 70 పీజీ డెంటల్ సీట్లు తెలంగాణ విద్యార్థులకే దక్కుతాయి. ఇందుకు సంబంధించిన అధికారిక జీవోను వెంటనే జారీ చేయాలని సీఎం ఆదేశించారు. జీవో నేడో, రేపో విడుదలయ్యే అవకాశాలున్నాయి.

### పదేళ్లుగా మెడికోల గోస

రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచిపోయినా పీజీ మెడికల్ మేనేజ్‌మెంట్ కోటాలో పాత విధానమే కొనసాగుతోంది. రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీల్లో 100 పీజీ సీట్లుంటే.. వాటిలో 50 సీట్లు కన్వీనర్ కోటాకు వెళ్తాయి. మిగిలిన వాటిలో 25 సీట్లు మేనేజ్‌మెంట్ కోటా (ఎంక్యూ-1), మరో 15 సీట్లు ఎన్ఆర్ఐ, ఇంకో 10 సీట్లు ఐపీఎస్ (ఇన్‌స్టిట్యూషనల్ ప్రయారటీ సీట్లు) కోటా సీట్లుంటాయి. ఇప్పటిదాకా మేనేజ్‌మెంట్ కోటా సీట్లను వంద శాతం ఓపెన్ కేటగిరీలో భర్తీ చేయడంతో దేశవ్యాప్తంగా మంచి ర్యాంకులు సాధించిన ఇతర రాష్ట్రాల విద్యార్థులు సులువుగా దక్కించుకుంటున్నారు. తెలంగాణ విద్యార్థులు ఆ సీట్లకు పోటీపడినా జాతీయ స్థాయిలో పోటీ ఉండటంతో వాటిని కొట్టలేకపోతున్నారు. మేనేజ్‌మెంట్ కోటాలో దాదాపు 60 శాతం సీట్లను ఏటా ఇతర రాష్ట్రాల విద్యార్థులే దక్కించుకుంటున్నారు. పలు రాష్ట్రాలు ఎంక్యూ-1 సీట్లలో 85 శాతం సీట్లు స్థానికులకే దక్కేలా లోకల్ రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నాయి. తెలంగాణలో మాత్రం ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు. దీనిపై జూనియర్ డాక్టర్లు (జూడాలు) ఎప్పటి నుంచో సర్కారుపై ఒత్తిడి తెస్తున్నారు. ఇదే విషయంలోనూఏపీతో సహా చాలా రాష్ట్రాలు ఎప్పుడో 85 శాతం లోకల్ రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నాయి.

### సీఎం దృష్టికి తీసుకెళ్లిన వైద్య మంత్రి

తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (టీజూడా) సహా పలు వైద్య సంఘాలు ఈ అన్యాయంపై దశాబ్ద కాలంగా అడ్మిషన్ల సమయంలో ఆందోళనలు చేస్తున్నాయి. ఈ సమస్య తీవ్రతను, విద్యార్థుల ఆవేదనను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన విజ్ఞప్తిపై సీఎం స్పందించారు.రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకు మేలు చేసేలా సంబంధిత ఫైల్‌పై సంతకం చేశారు. ఈ పరిణామంపై జూడా అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర సీఎం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. సర్కారు నిర్ణయంపై రాష్ట్ర టీపీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ హర్షం వ్యక్తం చేశారు. సర్కారుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### చరిత్రాత్మక నిర్ణయం



ఇది వేలాది మంది తెలంగాణ మెడికోల కల నెరవేర్చిన చరిత్రాత్మక నిర్ణయం. పరిమిత సీట్లు, అఖిల భారత స్థాయిలో పోటీ వల్ల మన విద్యార్థులు ఏళ్లుగా నష్టపోతున్నారు. ఈ సంస్కరణతో మన బిడ్డలకు మరిన్ని పీజీ సీట్లు అందుబాటులోకి వస్తాయి. విద్యార్థుల పక్షాన నిలిచి, తెలంగాణకు అనుకూలమైన నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు. ఇది రాష్ట్ర ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

*-మంత్రి దామోదర రాజనరసింహ*

---

## రూ.900 కోట్లు ఇవ్వకుంటే రేపటి నుంచి కాలేజీలన్నీ బంద్

- బకాయిల విడుదలకు నేటి వరకే డెడ్‌లైన్.. లేకుంటే సమ్మె
- యూనివర్సిటీలు పరీక్షలన్నీ వాయిదా వేయాలి
- 6న లక్షన్నర మందితో హైదరాబాద్‌లో సమావేశం
- ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల సంఘాల సమాఖ్య

న్యాయపరంగా రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం ఉన్నత విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని ప్రైవేటు కాలేజీ యాజమాన్యాల సంఘాల సమాఖ్య (ఫాతీ) తీవ్రంగా విమర్శించింది. రూ.7,500 కోట్ల బకాయిలు ఇవ్వకుండా గత కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రైవేటు కాలేజీలు నడవకుండా చేస్తున్నట్టు ఫాతీ అధ్యక్షుడు, అరోరా విద్యాసంస్థల చైర్మన్ నిమ్మగడ్డ రమేష్ బాబు ఆరోపించారు. గతంలో మంత్రులు ఇచ్చిన హామీ మేరకు ఆదివారంలోగా రూ.900 కోట్లు విడుదల చేయకుంటే సోమవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. సమ్మె ప్రారంభమైతే వివిధ యూనివర్సిటీల పరీక్షలు జరగవని, పరీక్షలు వాయిదా వేసుకోవాలని వర్సిటీలను కోరుతున్నామన్నారు. శనివారం హైదరాబాద్‌లో ఫాతీ అత్యవసర కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. సమ్మెలో భాగంగా ఈ నెల 6న లక్షన్నర మంది కాలేజీల సిబ్బందితో హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేస్తామని, 10న 10 లక్షల మంది విద్యార్థులతో ఆందోళన నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రుల నివాసాల ముట్టడి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. బకాయిలు ఇప్పించే బాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలని కోరారు. ఫాతీ వైస్ చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రైవేటు కాలేజీలపై విజిలెన్స్ విచారణ అంటే బ్లాక్ మెయిల్ చేయడమేనంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలల యాజమాన్యాలను భయపెట్టాలనే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని సూచించారు.

ఆదివారం । 2 । నవంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# జనవరి 21 నుంచి జేఈఈ మెయిన్

- మొదటి సెషన్ ఎంట్రన్స్ షెడ్యూల్ విడుదల చేసిన ఎన్టీఏ
- ఈ నెల 27 వరకు దరఖాస్తుల సమర్పణకు అవకాశం
- ఫిబ్రవరి 12న ఫలితాల విడుదలకు ప్రాథమిక తేదీ ఖరారు



సాక్షి, హైదరాబాద్: కేంద్రీయ విద్యాసంస్థల్లోని యూజీ కోర్సుల్లో 2026–27 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ జేఈఈ (మెయిన్–2026 షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) శనివారం విడుదల చేసింది. మొదటి సెషన్ పరీక్షలు వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 30 మధ్య నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్, బీఆర్క్, బీప్లానింగ్ కోర్సుల్లో అడ్మిషన్లకు జేఈఈ మెయిన్‌లో సాధించే పర్సంటైల్ కీలకం. విద్యార్థుల సౌకర్యార్థం జేఈఈ మెయిన్‌ను ఏటా రెండు సేషన్లలో నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలకు హాజరు కావాలనుకున్న విద్యార్థులు ఈ నెల 27న రాత్రి 9 గంటలకల్లా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అదేరోజు రాత్రి 11:50 గంటల్లోగా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాలని పేర్కొంది. ఏయే నగరాల్లో పరీక్ష కేంద్రాలు కేటాయించేదీ జనవరి మొదటి వారంలో ప్రకటిస్తామని ఎన్టీఏ తెలిపింది. అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ వివరాలను వెబ్‌సైట్ ద్వారా తెలియజేయనుంది. మొదటి సెషన్ జేఈఈ మెయిన్ ఫలితాలను ఫిబ్రవరి 12న విడుదల చేస్తామని ఎన్టీఏ ప్రాథమిక తేదీని ఖరారు చేసింది.

**13 భాషల్లో పరీక్ష...:** జేఈఈ మెయిన్ పరీక్షలను 13 భాషల్లో నిర్వహించనున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. ఆంగ్లంతోపాటు హిందీ, తెలుగు, అస్సామీ, బెంగాలీ, గుజరాతి, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, ఉర్దూ భాషల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. మొదటి సెషన్‌లో పరీక్షలు రాసిన విద్యార్థులు రెండో సెషన్ పరీక్షలు కూడా రాసే అవకాశం ఉంటుంది. తొలి సెషన్ దరఖాస్తు ఆధారంగా ఫీజు చెల్లించి రెండో సెషన్ పరీక్షలు కూడా రాయొచ్చు. రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్‌లో జరగనున్నాయి. జేఈఈ మెయిన్ సిలబస్‌ను ఎన్టీఏ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.

# రేపటి నుంచి ప్రైవేటు కాలేజీలు బంద్

- ఆదివారంలోగా ఫీజు బకాయిలు ఇవ్వకుంటే బంద్ తప్పదు
- తెలంగాణ ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య హెచ్చరిక

సాక్షి, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం ఎటూ తేల్చకపోవటంతో తెలంగాణ ప్రైటు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య (ఎఫ్ ఏటీహెచ్ఏ) ఆందోళనకు సిద్ధమైంది. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రైవేటు కళాశాలలను నిరవధికంగా బంద్ చేయాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఫతి చైర్మన్ ఎం రమేశ్‌బాబు శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించేవరకు కళాశాలలను తెరిచే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ నెల 6న ప్రైవేటు కాలేజీల్లో పనిచేస్తున్న లక్షన్నర మంది సిబ్బందితో హైదరాబాద్‌లో సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ విచారణకు ఆదేశించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తామన్న రూ.900 కోట్లు ఆదివారం సాయంత్రంలోగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిధులు విడుదల చేయకుంటే సోమవారం నుంచి బంద్ కొనసాగుతుందని స్పష్టంచేశారు. పరీక్షలు వాయిదా వేయాలని యూనివర్సిటీలు కోరుతున్నామని చెప్పారు. ఈ నెల 10 లేదా 11న పది ల[illegible]ల మంది విద్యార్థులతో హైదరా[illegible]లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రకటించారు. ఆ తర్వాత [illegible]స్తంగా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లను, కలెక్టరేట్లను ముట్టడిస్తా[illegible]పారు. రూ.1,200 కోట్ల బకాయిలను విడుదల చేయాలని కోరితే ప్రభ[illegible]వెవిన పెట్టిందని ఆరోపించారు. ఇప్పటివరకు కేవలం రూ.300 కోట్లు [illegible] ఇచ్చారని తెలిపారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు కలిగే అసౌకర్యానికి [illegible] చెప్పారు. ఈ సమావేశంలో ఫతి సెక్రటరీ జనరల్ కెఎస్.రవికుమార్, వైస్ చైర్మన్ అల్లాపూర్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మేనేజ్‌మెంట్ సీట్లలోనూ 85 శాతం స్థానికులకే.

- పీజీ మెడికల్ సీట్ల భర్తీపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- నేడోరేపో ఉత్తర్వులు జారీ!



సాక్షి, హైదరాబాద్ : పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యవిద్య మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేనేజ్‌మెంట్ సీట్లను అఖిల భారతస్థాయిలో భర్తీ చేసుకునే అవకాశం ఉండగా.. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు 85 శాతం సీట్లను రిజర్వ్ చేయాలని నిర్ణయించింది. అఖిలభారత స్థాయిలో కేవలం 15 శాతం సీట్లను మాత్రమే వైద్య కళాశాలల యాజమాన్యాలు భర్తీ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు నేడో రేపో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. రాష్ట్రంలో మొత్తం 31 పీజీ వైద్య కళాశాలల్లో 2025–26 విద్యా సంవత్సరానికి 2,983 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 19 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో 1,511 సీట్లలో కన్వీనర్ కోటా కింద 7,70 సీట్లు భర్తీ చేయగా.. మిగిలిన 741 సీట్లను యాజమాన్యాలు అఖిలభారత కోటా కింద భర్తీ చేస్తున్నాయి. మేనేజ్‌మెంట్ కోటా సీట్లను కూడా 85 శాతం తెలంగాణ విద్యార్థులతోనే భర్తీ చేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా చేసిన విజ్ఞప్తి మేరక సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అ దుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేయాల వైద్యారోగ్య శాఖ కార్యదర్శిని సీఎం ఆదేశించారు తద్వారా పీజీ సీట్లలో తెలంగాణ విద్యార్థులకు 31 సీట్లతోపాటు 70 పీజీ డెంటల్ సీట్లు కూడా అదన గా అందుబాటులోకి రానున్నాయి. 56 పీజీ వైద్య సీట్లు ఆలిండియా కోటా కింద రిజర్వ్ కానున్నాయి రాష్ట్ర విద్యార్థులకు లబ్ధి చేకూర్చే నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగుతుం దని, తద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు.